శ్రీరస్తు.

శ్రీసద్గురుమూర్తయేనమః

# శ్రీశంకరానంద భగవద్గీతాభాష్యము.

ద్వితీయసంపుటము.

శ్రీ సనాతన ధర్మమండలివారిచే

ఆంధ్రీకరణము.

ఇప్పగుంట వేంకమాంబగారిచే

ప్రకటితము.

ముముక్షుజనాదరణీయము.


కార్యస్థానము:

శ్రీసనాతన ధర్మమండలి.

గాంధీపేట, గుంటూరు.

కాకినాడ.

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది.



కాపీరైటు రిజిష్టర్డు.]



1932. [వెల రు 1-0-0.

శ్రీరస్తు.

# శ్రీమద్భగవద్గీతా శంకరానంద భాష్యము.

—। ప్రధానపోషకులు ।—

| | | |
|---|---|---|
| మహారాజశ్రీ | బచ్చు వేంకటరత్నంగారు, కాకినాడ | 25-0-0 |
| శ్రీమతి | బచ్చు మహాలక్ష్మమ్మగారు, కాకినాడ. | 25-0-0 |
| ,, | యలమర్తి సీతారత్నంగారు, కాకినాడ. | 25-0-0 |
| ,, | యల్లంరాజు అన్నపూర్ణమ్మగారు, గుంటూరు | 25-0-0 |

—। పోషకులు ।—

| | | |
|---|---|---|
| బ్రహ్మశ్రీ | మండలీక లక్ష్మీనృశింహ్వంగారు, కాకినాడ. | 10-0-0 |
| శ్రీమతి | నాళం మంగరాజుగారు, కాకినాడ. | 20-0-0 |

—। చందాదార్లు ।—

| | | |
|---|---|---|
| శ్రీమతి | బంగారు లక్ష్మీకాంతమ్మగారు, కాకినాడ. | 8-0-0 |
| ,, | అన్నంరాజు ముత్తమ్మగారు, గుంటూరు. | 8-0-0 |
| ,, | అక్కెనప్రగడ రుక్మిణమ్మగారు, గుంటూరు. | 8-0-0 |
| ,, | నల్లపాటి రాధమ్మగారు, గుంటూరు. | 8-0-0 |

శ్రీగురవేనమః

# శ్రీశంకరానందీయగీతాభాష్యము.

## తృతీయాధ్యాయము.

గడచిన ద్వితీయాధ్యాయమందు, నత్వేవాహంజాతునాసం. నే నొకప్పుడుండనివాఁడను గానని ప్రారంభించి, నజాయతే మ్రియతే వా విపశ్చిత్। విద్వాంసుడు పుట్టునవాఁడు, మృతినొందువాఁడు గాఁడనువరకు స్పష్టముగా నాత్మతత్వమును నిశ్చయించి తదుపరి, వేదావినాశినంనిత్యం, ఆత్మతత్వము నశించనిది, నిత్యమయినదిగా నెవఁడెఱుంగునో యనునది మొదలుగాగల వాక్యములచే బ్రహ్మవేత్త సర్వకర్మసన్యాసముఁ జేయఁదగినది గాన, ప్రజహాతి, వదలుచున్నాఁడని ప్రారంభించి సశాంతిమాప్నోతి, అను శాన్తిని పొందుచున్నాఁడను గ్రంథమువఱకు నావిద్వాంసునకే బ్రహ్మనిష్ఠయు తత్ఫలమగు మోక్షమును ప్రతిపాదించి తరువాత, నకామకామీ, అని కోరికలుగలవారికి మోక్షము లేదని చెప్పఁబడినది. ఇందువలన సర్వకర్మసన్యాసమున బ్రహ్మనిష్ఠాపరులైన ముముక్షువులగువారలకు మోక్షమొకటియే సంపాదించఁదగినదని తెలియఁబడుచున్నందున నందరికిని కర్మసన్యాసమునందు ప్రవృత్తికలుగునేమో నన ననధికారికట్టి సన్యాసము బనికిరాదు. విరక్తః ప్రవ్రజేద్ధర్మాన్ సరక్తస్తుగృహేవశేత్। సరాగోనరకంయాతి ప్రవ్రజన్హి ద్విజాధమః॥ బుద్ధిమంతుఁడయినవాఁడు విరక్తుఁడైనచో సర్వకర్మసన్యాసముఁ జేయఁదగినది. విరక్తుఁడు గాఁడేని గృహస్థాశ్రమమందుండఁదగినది. అనురాగముతోఁ గూడినవాఁడై సన్యసించినద్విజాధముఁడు నరకమునొందును. యదామనసిసంజాతం వైతృష్ణ్యం సర్వవస్తు

షు। తదా సన్న్యాసమిచ్ఛేత పతితస్స్యాద్విపర్యయే॥ సమస్తవస్తువులయందు ను వైరాగ్యమెప్పుడుదయించునో యపుడే సన్న్యాసము నపేక్షించదగినది. విరాగిగాక నే సన్న్యసించినచో పతితుడగును గాని పావనుఁడుగాఁడు. ప్రవృత్తిలక్షణం కర్మ జ్ఞానం సన్న్యాసలక్షణం। తస్మాద్జ్ఞానం పురస్కృత్య సన్న్యసేదిహబుద్ధిమాన్॥ ప్రయత్నపూర్వకముగ వ్యవహారముఁజేయుట కర్మమగును. జ్ఞాననిష్ఠయం దర్హత గలిగియుండుట సన్న్యాసలక్షణము. గాన ముందు జ్ఞానమునార్జించి బుద్ధిమంతుడగువాడు సన్న్యసించవలయు. యదాతువిదితం తత్త్వం పరంబ్రహ్మసనాతనం। తదైకదండం సంగృహ్య సోపవీతాం శిఖాంత్యజేత్॥ సనాతనమగు పరబ్రహ్మతత్త్వమెప్పుడు దెలియబడునో యప్పుడేకదండమును గ్రహించి జుట్టు జందెముల నొదలవలయు. అహమేవపరంబ్రహ్మ వాసుదేవాఖ్యమవ్యయం। ఇతిబోధోదృఢోయస్యతదాభవతి భైక్ష్యభుక్॥ వాసుదేవుడను పేరుగలిగిన నాశనములేని పరబ్రహ్మము నేననుజ్ఞానమెప్పుడు గలుఁగునో యపుడు భిక్షాన్నము భుజించువాఁడగును. ప్రాణేగతేయథాదేహః సుఖందుఃఖం నవిందతి। తథాచేత్ప్రాణయుక్తోపి సకైవల్యాశ్రమేవశేత్॥ ప్రాణము వెడలిపోయిన దేహమెట్లు సుఖదుఃఖములఁ గురెఱుఁగదో యటులనే సుఖదుఃఖములయందాసక్తి నిశ్శేషముగా వదలినపురుషుఁడె సన్న్యాసాశ్రమమందుండదగినవాఁడనదగినది. అనధీత్యాఖిలాన్ వేదాన్ అనిష్ట్వావాఖిలాన్ సురాన్। అనుత్పాద్యసుతాన్ విప్రో నసన్న్యాసితుమర్హతి॥ వేదాధ్యయనముఁ జేయక దేవతలను గూర్చి యజ్ఞములనుసేయక పుత్రులఁ గాంచక నే విప్రుడు సన్న్యాసార్హుఁడుగాఁడు. అకుర్వన్ విహితంకర్మ నిందితంచసమాచరన్। ప్రచరన్నింద్రియార్థేషు నరఃపతనమృచ్ఛతి॥ చేయఁదగిన కర్మలను చేయక చేయదగని నిషిద్ధకర్మలఁ జేయుచు నింద్రియార్థములందు స్వేచ్ఛాసంచారముగలవాఁడైన నరుఁడు పతితుడగును. జ్ఞాత్వానైష్క

ర్జ్ఞమాచరేత్। సశిఖం వపనం కృత్వా బహిస్సూత్రంత్యజేద్బుధః ॥
తెలిసికొని కర్మలేనివాడుగావలయును. పండితుండు జుట్టుతో సహా వప
నముం జేయించుకొని యజ్ఞోపవీతమును వెలుపలదీసివేయవలయును-
తేహస్మ పుత్రైషణాయాశ్చ విత్తైషణాయాశ్చ లోకైషణాయాశ్చ వ్యు
త్థాయాథభిక్షాచర్యం చరంతి॥ ఆవిద్వాంసులు పుత్రులయందు ధనము
నందు లోకములందు కోరికనొదలుకొని సతరులకే భిక్షాటనముం జే
యుచున్నారు. పరం బ్రహ్మ పరిజ్ఞాయ ప్రవ్రజేద్బ్రాహ్మణోత్త
మః। అన్యథా కర్మ కుర్వీత నప్రమాద్యేత కర్హిచిత్॥ బ్రాహ్మణోత్త
ముండు పరబ్రహ్మస్వరూపమును తెలిసికొనియే సన్యసించవలెను.
అటులగాదేని కర్మయే చేయుచుండవలెను. గాని ఒకప్పుడును కర్మవిష
యమై ప్రమాదమునొందగూడదు. స్వేస్వేధికారేయానిష్ఠా స
గుణః పరికీర్తితః। విపరీతస్తుదోషస్స్యాదుభయోరేషనిశ్చయః॥ తనయ
ధికారమునకుం దగినట్లు సగుణనిష్ఠగలవాడై యుండుట మంచిదని చె
ప్పుచున్నదో యానిష్ఠకు విపరీతముగనడచిన దోషము సంభవించును.
సన్యాస కర్మనిష్ఠలరెంటికిదియే నిశ్చయించబడినమార్గము. ఈ మొదలు
గాగల శ్రుతిస్మృత్యాది వాక్యములచే నుత్తమాధికారులకే సన్యాస
మందధికారము గాని ఇతరులకుకూడదు అటులుగాక నధికారి సన్య
సించినచో పతితుడగునని జ్ఞానకర్మనిష్ఠులకు అధికారతారతమ్యమున
భేదముగలదని కర్మజ్ఞానములవిభాగములజూపుటకును జ్ఞానమందధి
కారులకు కర్మనిష్ఠ, చిత్తశుద్ధిద్వారా మోక్షసాధనమగునదిగాన నవ
శ్యమదియే యాచరించదగినదని చెప్పుటకుంగాను తృతీయాధ్యాయ
మారంభించంబడుచున్నది. గడచినద్వితీయాధ్యాయమందు—కర్మణ్యే
వాధికారస్తే, నీకుకర్మచేయుటయందే యధికారమని చెప్పి యనంత
రము, దూరేణహ్యవరం కర్మ బుద్ధియోగాద్ధనంజయ, బుద్ధౌ శరణమన్వి
చ్ఛ॥ యను శ్లోకముచే జ్ఞానయోగముకన్న కర్మయోగము మోక్షము

నకు దూరమైనది కనుక అర్జునా! జ్ఞానమును శరణుబొందుమని, జ్ఞానయోగమునకన్న కర్మయోగము తక్కువదగునుగాన జ్ఞానయోగమునే యాశ్రయించుమని జ్ఞానయోగమునే విధించుటవలన అర్జునుడేమియుందోచక వ్యాకులచిత్తుడై, దూరేణహ్యవరం కర్మ, యనువచనార్థమును మనస్సునందుంచుకొని కర్మయోగమునకన్న జ్ఞానయోగమే మోక్షమునకు ముఖ్యసాధనమని తలచినవాడై శ్రీకృష్ణునితో నిట్లు జెప్పుచున్నాడు—జ్యాయసీతి.

అర్జునఉవాచ-అర్జునుడుపలికెను.

శ్లో॥ జ్యాయసీచే త్కర్మణస్తే మతా బుద్ధి ర్జనార్దన
తత్కింకర్మణి ఘోరే మాం నియోజయసి కేశవ॥ 1

టీక॥ హేజనార్దన- ఓయికృష్ణ, బుద్ధిః- జ్ఞానము, కర్మణః- కర్మకంటె, జ్యాయసీ - గొప్పదిగా, తే - నీకు, మతాచేత్ - ఇష్టమయినయెడల, తత్ - అప్పుడు, హేకేశవా - ఓయిశ్రీకృష్ణా, మామ్- నన్ను, ఘోరే - హింసారూపమైన, కర్మణి - యుద్ధకర్మయందు, కిమ్- ఏమని, నియోజయసి - ప్రేరేపించుచున్నావు.

భా॥ జనార్దనుడనగా జనం - పుట్టుకను, తత్కారణమగు నజ్ఞానమును స్వసాక్షాత్కారమున, అర్దయతి- నశింపజేయువాడగుట వలన, జనార్దనుడనిజెప్పబడును. ఓజనార్దనా! కర్మయోగమునకన్న జ్ఞానయోగమే శ్రేష్ఠమయినదని నీకిష్టమయినయెడల నీకీకర్మాచరణమందే యధికారమని జ్ఞాననిష్ఠకన్న చాలాతక్కువదగు కర్మనిష్ఠయం దేలనన్ను నియోగించుచున్నావు? తస్మాద్యుధ్యస్వ భారత—అందువలన అర్జునా! నీవుయుద్ధమును జేయుమని కేవలహింసారూపమగు యుద్ధమందు ప్రేరేపించుచున్నావు. నీవు సాక్షాద్భగవంతుడవు నీవాక్యమించుకంతేని జవదాటగూడదుగదా. నేనన్ననో నీభక్తుడను, నీదయాపాత్రుడనగునన్ను అత్యన్తయోగ్యమగు జ్ఞాననిష్ఠనుండి దొలగించి

అయోగ్యము, అతిఘోరమగు నీయుద్ధకర్మయం దేమునిమిత్తమయి ప్రవేశపెట్టుచున్నావని యభిప్రాయార్థము.

శ్లో॥ వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్. 2

టీక॥ వ్యామిశ్రేణ - మిశ్రితమైన, వాక్యేన - వాక్యముచేత మే - నాయొక్క, బుద్ధిం - బుద్ధిని, మోహయసీవ - మోహపెట్టుచున్నవాఁడువలెనున్నావు. అహమ్ - నేను, యేన - దేనిచేత, శ్రేయః- శ్రేయస్సును, ఆప్నుయామ్ - పొందుదునో, తత్ - ఆ, ఏకం - ఒకదానిని, - నిశ్చిత్య- నిశ్చయించి, వద - చెప్పుము.

భా॥ కర్మణ్యేవాధికారస్తే (నీకుకర్మయందేయధికారము) బుద్ధౌశరణమన్విచ్ఛ- జ్ఞానమును గూర్చి శరణుబొందుమనెడి మిశ్రవాక్యములచేత, మిశ్రితమనఁగ పాలు నీళ్లుఁ గలిపినట్లే జ్ఞానకర్మలఁ గలిపి యనుష్ఠానముచేయుమనెడి యర్థమును బోధించు వాక్కులతో నా బుద్ధిని మోహపెట్టుచునట్లు నన్నికర్మలయందు నియోగించుచున్నావు. నిజముగా విచారించిన యెడల యుద్ధముఁ జేయఁదగినదా! లేక చేయఁదగనిదా! యనుసంశయముఁ గల్గెడనయ్యె. దయామయుఁడవగు నిన్ను శరణుబొందిననాయొక్క భ్రమను పోగొట్టుటకై దయతోఁ బ్రయత్నించుచున్నవాఁడవు గాని మోహపెట్టుటకు యత్నించుచున్న వాఁడవుఁ గావు. అయినను వివేకము లేక మందబుద్ధి నగునాకు నీవాక్యము మిశ్రితవాక్యమువలె దోఁచుచున్నది. ఇట్లు దోఁచుట నా బుద్ధిదోషమే నని యభిప్రాయము. అయితే ఇప్పుడేమిచేయఁదగినదను శంకయందు చెప్పుచున్నాఁడు—తదేకమితి- క్రియాకారకఫలములయొక్క భేదములవలన అత్యంతభిన్నములైనట్టి పరస్పరవిరుద్ధములగు జ్ఞానకర్మల నొకరనుష్ఠించుట సంభవించదు గనుక నాజ్ఞానకర్మలలో నా కధికార మెద్దియో నేనే యాచరణయోగ్యతగలవాఁడనో మీ కే

చక్కగా విచారించి యిది యెవరికి దగినదని నిశ్చయించి జ్ఞానకర్మలలో నేయనుష్ఠానమువలన వెంటనే గాని, క్రమముగ గాని నేను మశ్రేయస్సునొందగలనో నద్దాని నిరూపించి జెప్పుము.

అవ॥ ఓ యర్జునా! నీవు చెప్పినమాట సత్యము. నీబుద్ధిదోషమున నౌ నీవు నే జెప్పిన విషయము బోధపడినది కాదు. నీయొక్క విద్యాబుద్ధిశక్తులను చక్కగా విచారించగ నీవు కర్మయందే యధికారము గాని సన్యాసమం దధికారము లేదని తెలిసినది. అందువలన; కర్మణ్యేవాధికారస్తే (నీవు కర్మయందే యధికారము) అని చెప్పఁబడినది. అయితే, బుద్ధౌశరణమన్విచ్ఛ - బుద్ధిని శరణుబొందుమని యేలఁ జెప్పబడినదనిన, చిత్తశుద్ధిద్వారా జ్ఞానము సిద్ధించుటకు గోరిన నీవు కర్మయే జేయదగినది గాని ఫలాపేక్షచే కర్మజేయఁగూడదని సూచనఁ జేయుటకుగాను, బుద్ధౌశరణమన్విచ్ఛ కృపణాఃఫలహేతవః - (బుద్ధిశరణుబొందుము కర్మఫలాపేక్షగలవారు నికృష్టులు) అని జెప్పఁబడినది కర్మనువదలి జ్ఞానమునాయిశ్రయించుమనిగాని, లేక జ్ఞానకర్మలరెంటినాచరించుమనిగాని చెప్పుటయందు నాకభిప్రాయము లేదు. ఏలనన, కర్మకాండయందు బృహస్పతిసవనమనియు రాజసూయయాగమనియుఁ గలవు. ఆరెంటిలో మొదటిది బ్రాహ్మణులచే చేయఁదగినది. రెండవది రాజులచే (క్షత్రియులచే) చేయదగినది మొదటిదగు బృహస్పతియాగము జేయుటకు క్షత్రియున కధికారము లేదు. రెండవదియగు రాజసూయముజేయ బ్రాహ్మణున కధికారము లేదు గాన నాయాగముల రెంటినొకరాచరించబడు టెట్లెప్పటికి సంభవమగునో యటులె జ్ఞానకర్మనిష్ఠలు రెండు నొకనిచే ననుష్ఠేయములుగావు. ఈవిషయము ద్వితీయాధ్యాయములో, ఏషాతేఽభిహితాసాంఖ్యేబుద్ధిర్యోగే త్విమాం శృణు- ఇది బ్రహ్మవిషయమయినబుద్ధి కర్మయోగవిషయమగు బుద్ధిని జెప్పెద వినుమని సూచనఁ జేయబడినది. ఆవిషయమే నీవు బాగు

గ దెలియుటకుగా నీరీతినిఁ జక్కఁగాఁ జెప్పుచున్నాను. వినుమనిభగవంతుఁడు దనయభిప్రాయమునుఁ జెప్పుచున్నాఁడు. లోకఇతి॥

శ్రీభగవానువాచ - శ్రీకృష్ణుఁడు చెప్పుచున్నాఁడు.

శ్లో॥ లోకేఽస్మిన్ ద్వివిధానిష్ఠా పురాప్రోక్తామయాఽనఘ
జ్ఞానయోగేన సాఙ్ఖ్యానాం కర్మయోగేనయోగినామ్ ॥ 3

అస్మిన్ - ఈ, లోకే - లోకమందు, పురా - పూర్వమందు, ద్వివిధా - రెండువిధములైన, నిష్ఠా - నిష్ఠలు, జ్ఞానయోగేన - జ్ఞానయోగముతో, సాఙ్ఖ్యానాం - జ్ఞానులైన యతులకును - యోగినాం - కర్మయోగులయిన గృహస్థులకు, కర్మయోగేన - కర్మయోగముతోను, మయా - నాచేత, ప్రోక్తా - చెప్పఁబడినది.

భా॥ ఈలోకమందు స్వధర్మపరులైన ముముక్షువులగు బ్రాహ్మణులకుగాను విదప్వరూపుఁడను సర్వజ్ఞుఁడను ధర్మోపదేశకుడనగు నాచేత శాస్త్రీయమై యనుష్ఠించఁదగిన ధర్మమునకు సాంకర్యము లేకుండ రెండువిధములయిన కర్మజ్ఞాననిష్ఠలు వ్యవస్థాపూర్వకముగ చెప్పఁబడినవి. ఎట్లన జెప్పుచున్నాఁడు. జ్ఞానయోగేనేతి - సాఙ్ఖ్యమనఁగ సమస్తవేదాంతవాక్యములచే జక్కఁగ బోధించఁబడు పరబ్రహ్మస్వరూపము. ఆపరబ్రహ్మస్వరూపమును స్వస్వరూపమునుగా దెలిసికొనినబ్రహ్మవేత్తలు సాంఖ్యులనఁబడుదురు. అట్టి బ్రహ్మవేత్తలగు యతులకు జ్ఞానయోగముతో అనగా బ్రహ్మవేత్త బ్రహ్మతో నేకీభూతుడుగ నీయోగముచేఁ జేయఁబడును గనుక యోగమనఁబడును. ఆజ్ఞానమనుయోగముతో నీప్రపంచమంతయు నేనను బ్రహ్మస్వరూప మేననుబ్రహ్మకారబుద్ధివృత్తితో, నిష్ఠ - ఏకాకారముగ నిశ్చలభావముగలిగియుండుట విధించఁబడినది. శ్రు॥ తమేవైకంజానథఆత్మానం- అన్యావాచోవిముంచథ- ఆయాత్మస్వరూపము నొకదానినే దెలిసికొనుఁ

డు. ఇతరవాక్యములను వదలుఁడు. ఓమిత్యేవధ్యాయథఆత్మానం- ఆత్మను ప్రణవస్వరూపముగ ధ్యానించుము. వేదాన్తవిజ్ఞానవినిశ్చితార్థాః- వేదాన్తజ్ఞానముచేత నిశ్చితమైన బ్రహ్మపదార్థముగలవారు (సర్వంఖల్విదంబ్రహ్మ) ఇదియంతయు బ్రహ్మస్వరూపమే. తమేవధీరోవిజ్ఞాయ ప్రజ్ఞాంకుర్వీతబ్రాహ్మణః- నానుధ్యాయాద్బహూన్ శబ్దాన్ వాచోవిగ్లాపనంహితత్॥ వీరుడైన బ్రాహ్మణుడు ఆబ్రహ్మతత్వమును తెలిసికొని బ్రహ్మనిష్ఠను పొందవలయు. అనేకములగు నితరమాటలు పలుకకూడదు. అట్లితరవాక్యములు పలుకకుండుటచే వాగింద్రియమును శుష్కింపజేయుటయగును. ఇత్యాదిశ్రుతివాక్యములచే సాంఖ్యులకు ప్రవృత్తిమార్గము నిషేధింపఁబడి బ్రహ్మనిష్ఠయే జేయదగినదిగాఁ జెప్పఁబడినదని యభిప్రాయము. కర్మయోగులైన గృహస్థులకు కర్మయోగముతో నుండుటయే జెప్పఁబడినది. ఇచ్చట యోగమనగ నీకర్మచేత అభ్యుదయఫలముఁ గూర్చబడును గనుక కర్మయే యోగమనఁబడును. అహరహస్సంధ్యాముపాసీత- ప్రతిరోజును సంధ్యావందన మాచరించవలయును. ఉదితేసూర్యేప్రాతర్జుహోతి- సూర్యోదయముకాగానే ప్రాతఃకాలమందు హోమముఁ జేయుచున్నాఁడు. వసంతేబ్రాహ్మణోఅగ్నినాదధీత- బ్రాహ్మణుడు వసంతకాలమందు అగ్న్యాధానముచేయఁదగినది. కుర్వన్నేవేహకర్మాణి జిజీవిషేచ్ఛతగ్ంసమాః- కర్మలను జేయుచునే నూరుసంవత్సరములు బ్రదుకగోరదగినది. తస్మాత్స్వాధ్యాయో ధ్యేతవ్యః,- అందువలన వేదాధ్యయనముఁ జేయదగినది. ఋతంచస్వాధ్యాయ ప్రవచనేచ, సత్యంచస్వాధ్యాయ ప్రవచనేచ, అగ్నిహోత్రంచ స్వాధ్యాయప్రవచనేచ- యథార్థముగ నిశ్చితమైన వేదాధ్యయనము దాని ప్రవచనములను ఆచరించుచు ఋతమును సత్యమును బలుకుచుండవలెను. స్వాధ్యాయప్రవచనములతో త్రేతాగ్నుల సంపాదించవల

యును. అగ్నిహోత్రిహోమముఁ జేయవలెను. సత్యంవద- సత్యమును జెప్పుము. ధర్మంచర- ధర్మమే యాచరించుము. తానిత్వయోపాస్యాని- పెద్దలాచరించిన వన్నియు నీచేఁ జేయఁదగినవి. ఇవి శృతులు. సన్యాసమం దధికారములేని గృహస్థులకు శ్రౌతస్మార్తాది కర్మానుష్ఠానము చేయదగినదిగా విధించుచున్నది. ఇవ్విధముగ రెండునిష్ఠలు వేరువేరుగా సన్యాసులకు గృహస్థులకు సాంకర్యము లేక విభాగముగనే జెప్పఁబడినవని యర్థము.

అవ॥ ఇవ్విధమున సాంఖ్యులకును యోగులకును మోక్షసాధనములు జెప్పబడినయెడల జ్ఞానకర్మల రెంటికి ఒకదానికి వేరొకదాని యపేక్షలేకుండనే రెంటికిని నాతూన్మోక్షసాధకత్వము జెప్పవలసివచ్చినదనిన, అట్లుకాదు. శృ॥ నకర్మణానప్రిజయా- కర్మచేగాని సంథానముచేగాని మోక్షము లభించదు. ఈ మొదలగు అర్థముగల శృతులచేత కర్మకు మోక్షసాధనత్వము నిరాకరించబడుటవలన, జ్ఞానాదేవతుకైవల్యం- జ్ఞానమొకదానివలననే మోక్షము లభించును. అనెడి వాక్యములచే జ్ఞానమునకు మోక్షసాధనత్వము నిశ్చయించఁబడుటవలన కర్మకు మోక్షసాధనత్వముఁ జెప్పగూడదు. వాస్తవమున జ్ఞానమొకటే మోక్షమునిచ్చునది. అయినను, సత్వశుద్ధౌధ్రువాస్మృతిః- అనువాక్య మంతఃకరణశుద్ధివలనఁగాని జ్ఞానము గలుగదని చెప్పుచున్నది. సత్వశుద్ధెట్లు లభించుననిన, బ్రాహ్మణావివిదిషంతి యజ్ఞేనదానేన- బ్రాహ్మణులు యజ్ఞదానములచేత బ్రహ్మస్వరూపమును దెలియఁగోరుచున్నారు. అను శృతివాక్యమువలన యజ్ఞదానాది సత్కర్మానుష్ఠానములవలనగాని లభించనేరదని తెలియుచున్నది. అందువలన ఆత్మజ్ఞానములేనిముముక్షువుకు చిత్తశుద్ధికొఱకై కర్మమవశ్య మాచరించఁదగినది. లేనియెడల మోక్షము సిద్ధించదని జెప్పుచున్నాఁడు. నకర్మణామితి॥

శ్లో॥ నకర్మణామనారమ్భాన్నైష్కర్మ్యంపురుషోఽశ్నుతే।
నచ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి॥ 4

టీ॥ పురుషః - పురుషుఁడు, కర్మణామ్ - కర్మలయొక్క, అనారంభాత్ - చేయకపోవుటవలన, నైష్కర్మ్యం - నైష్కర్మ్యసిద్ధిని, నాశ్నుతే - పొందుటలేదు. సన్న్యసనాదేవ - సన్న్యసించినంతమాత్రమున, సిద్ధిం - మోక్షసిద్ధిని, నసమధిగచ్ఛతి - పొందుటలేదు.

భా॥ నిత్యములగు శ్రౌతాదికర్మల నాచరించకుండినమాత్రమున పురుషుఁడు—నిష్కళం నిష్క్రియమను బ్రహ్మము నిరవయవము నిష్క్రియమను శృత్యర్థప్రకారము నిష్క్రియమగు బ్రహ్మస్వరూపముగా నుండులే స్వరూపముగాగల మోక్షసిద్ధి నొందలేఁడు. ఉపాయములుండిన నుపేయము లభించును. ఉపాయమే లేనిచో ఉపేయమెట్లులభించును. లభించదు గనుక ఉపేయమగు జ్ఞానప్రాప్తికి ఉపాయమగు కర్మానుష్ఠానము లేక జ్ఞానముగాని జ్ఞానఫలమగు మోక్షముగాని సిద్ధించదు. గాన ముముక్షువు నిత్యనైమిత్తికకర్మ లీశ్వరార్పణపూర్వకముగఁ జేయదగినది. కర్మానుష్ఠానమున జ్ఞానప్రాప్తియు, జ్ఞానమువలన మోక్షమును సిద్ధించుననియర్థము. ఓయి! నకర్మణానప్రజయా-అను శృతిచేత కర్మ మోక్షసాధనగాదని జెప్పఁబడుటవలనను సన్న్యాసయోగాత్ - అని సన్న్యాసయోగము వలన యతులకు మోక్షము లభించునని చెప్పఁబడుటవలనను కర్మలనన్నిటిని వదలి నేను సుఖముగనుందును. ఈమహాకష్టమగు కర్మ నేజేయలేననియు,కర్మలన్నిటిలో నీయుద్ధకర్మ హింసారూపమయినది గాన బొత్తుగ నాకు గిట్టదనియు నర్జునుని ఆశయమను నాశంకతో జెప్పుచున్నాఁడు. నచేతి-కష్టమైనదనిగాని, యలసటచేగాని, లేక తాత్కాలికమగు స్వల్పవైరాగ్యమునగాని ముముక్షువగు బ్రాహ్మణుడు నిత్యనైమిత్తికములగు శ్రౌతస్మార్తకర్మలను వదలి శిఖాయజ్ఞోపవీతత్యాగముఁజేసినమాత్రమున

విదేహముక్తిరూపమగు నైష్కర్మ్యసిద్ధి నొందలేడు. శ్రు॥ జ్ఞానాదేవతు కైవల్యమ్- జ్ఞానమువల్లనే ముక్తిగలుగును గాని వేరువిధమున లేదని చెప్పుచున్నది. ఓయి! సన్యసించి కర్మలవదలినను దహరోపాసన, వైశ్వానరవిద్యోపాసన, గాని లేక శివపూజగాని, భగవన్నామసంకీర్తన గాని చేయుచుండిన జాలదా యనిన నట్లుగాదు. దహరోపాసన సత్యకామాదిగుణవిశిష్టసగుణోపాసన మగుటవలన సగుణబ్రహ్మలోకప్రాప్తియేగాని శుద్ధనిర్గుణబ్రహ్మస్వరూపనిష్ఠ కుదురదు. అటులే వైశ్వానరోపాసన శ్రు॥ ససర్వేషుభూతేషు అన్నమత్తి- వాడన్నిభూతములందు నన్నమును భక్షించును. అను శ్రుత్యర్థమును బట్టి నాయుపాసకుడు సర్వభూతములద్వారా యన్నమునే గ్రహించుట ఫలమగుటవలన ముక్తిఫలము లభించదు. శివపూజజేయుటచేతను, శ్రు॥ దేవోభూత్వా దేవానివ్యేది-దేవుడై దేవతలను బొందును. ఈవాక్యమును బట్టి దేవలోకప్రాప్తియే లభించునుగాని మోక్షము తత్ఫలము ప్రాప్తించదు. భగవన్నామకీర్తనమువలనను॥ నాస్తిపాతక మహాకలికాలే నామకీర్తనపరేషు- కలియుగమందు నామకీర్తనఁ జేయువారికే లాంటిపాతకముండ దిది యాశ్చర్యకరమయినదను వాక్యార్థమునుబట్టి పాపక్షయకరముమాత్రమే నని యర్థమును దెలుపుచున్నది. యద్దృశ్యం తదసతి-ఏదింద్రియగోచరమో యదసత్యమను న్యాయమునుబట్టి దహరవైశ్వానరోపాసనాదులచేఁ గలిగిన ఫలము దృశ్యమగుటవలన అసత్యములైన వేగాని సద్రూపము గానేరదు. గాని నాయుపాసకుల కా సద్రూపబ్రహ్మస్వరూపావత్తి దొరకదు. శ్రు॥ తం తదా యదోపాసతే తదైవభవతి-ఆబ్రహ్మము నేరీతిగ నుపాసనజేయునో ఆయాస్వరూపమునే జెందును. శ్రు॥ అసన్నేవసభవతి, అసద్బ్రహ్మేవ వేదచేత్- బ్రహ్మము లేనిదని తెలిసికొనినవాఁడు లేనివాడు గావలసివచ్చును. ఈశృతులును, స్మృతులు॥ యే యథా మాం ప్రపద్యన్తే- ఎవ రేరీతిగ

నన్ను సేవింతురో, అనుస్మృతులయు వాక్యములబట్టియు పైఁజెప్పిన యుపాసకులకు సద్రూపబ్రహ్మభానము లభించదు. మఱియు, శ్రు॥ అసుర్యానామతేలోకాః- వారు అసురలోకములను పొందుదురు. నచేదిహవేదీన్మహతీ వినష్టః- ఈలోకమందు తత్వముఁదెలిసికొననియెడల గొప్పనష్టముగలదు. ఈశ్రుతు లాత్మతత్వజ్ఞానములేనివారి కసురలోకప్రాప్తిగలుఁగునని చెప్పుచున్నవి. ఇది ముముక్షువున కర్థహేతువైనది. శ్రు॥ అముర్ముఖాన్ యతీన్ సాలావృకేభ్యః ప్రాయచ్ఛేత్- విషయోన్ముఖులై వేదాన్తవిముఖులైన యతులను ఇంద్రుడు వేటకుక్కలకిచ్చెనను శ్రుతి వేదాన్తజన్యజ్ఞానములేక విషయేచ్ఛగల సన్యాసులను పరలోకమందు దేవేంద్రుడు దండించునని చెప్పుచున్నది. ప్రత్యక్తత్వవివేకాయ సన్యాససర్వకర్మణాం।శ్రుత్యావిధీయతే తస్మాత్తత్త్యాగీపతితోభవేత్॥ ఆత్మతత్వవిజ్ఞానమునకే కర్మసన్యాసము జెప్పబడియున్నది. అట్టి ఆత్మతత్వవివేకమును వదలినయతి పతితుఁడగును. అనువాక్యము యతి స్వరూపతత్వవివేకములేనియెడల పతితుడగునని చెప్పుచున్నది. మఱియు సన్యాసముఁగూడ నొక కర్మయే యగుటవలన సన్యాసమాత్రమున మోక్షప్రాప్తి కాజాలదు. అందువలన యతి ప్రయత్నపూర్వకముగ వేదాన్తశ్రవణముచే నాత్మజ్ఞాన మార్జించఁదగినదని భగవంతునిచే సూచింపఁబడుచున్నది. నచసన్న్యసనాదేవేతి, సన్యాసయోగాద్యతయ,అనుచోట సన్యాసమువలనమోక్షసిద్ధిచెప్పఁబడినది. సన్యాసమనఁగ బ్రహ్మవేత్తలైన యతులచే బ్రహ్మయందారోపించఁబడిన నామరూపస్వరూపమయిన ప్రపంచమును వదలుటయను నర్థము గాని, కర్మవదలుట యను నర్థమగాదు. అట్లే యతయః అనుపదమువలన, కర్మ సన్యాసముఁ దెలియఁబడుటవలన పునరుక్తిదోషము లభించును. అందువలన నతని సన్యాసమువలన వేదాన్తశ్రవణజన్యజ్ఞానమే ఫలము గాని ఉపాసనాదులు ఫలము గాదనిసిద్ధించినది.

అ॥ సర్వకర్మలను వదలి నేను సుఖముగ నుంటున్నానని, నుండెదనని చెప్పినమాటయు సరిగాదు. జన్మాంతరసంస్కారవిశేష మువలన ప్రయత్నము దప్పదు. గనుక నైకర్మ్యము లేకుండుట అసంభవము. నిర్వ్యాపారముగా నుండుటకు దగిన ధైర్యము లేకపోవుటవలన తూష్ణీంభావ మొక బ్రహ్మనిష్ఠునకుఁ దప్ప, నితరులకెప్పటికి ఘటించ దని యభిప్రాయముతో జెప్పుచున్నాడు. నహీతి॥

శ్లో॥ నహికశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ ॥
కార్యతేహ్యవశఃకర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః॥ 5

టీ॥ జాతు- ఒకానొకప్పుడును, కశ్చిత్ -ఏయొకడయినను, క్షణమపి-క్షణకాలమును, అకర్మకృత్ - కర్మచేయనివాడై, నతిష్ఠతి- యుండుటలేదు, సర్వః-సమస్తప్రాణివర్గము, ప్రకృతిజైః-మూలప్రకృతివలన నేర్పడిన, గుణైః-సత్త్వాదిగుణములు (కామాదులచేత,) అవశః-స్వతంత్రములేనివాడై, కర్మ- వ్యాపారమును, కార్యతే- చేయఁబడుచున్నది

భా॥ ఈలోకమందొకానొకప్పుడును ప్రాణవంతు డరక్షణమాత్రమైనను, కర్మచేయ కూరకుండుటలేదు. అనగా నొక్కసుషుప్తికాలమందు తప్ప తదితరములగు జాగ్రత్స్వప్నాదులందు మనోవాక్కాయముల చేతను, జ్ఞానకర్మేంద్రియముల చేతను కర్మచేయుచునే యున్నాడు. ఎప్పుడు నూరకుండుట లేదని యర్థము. హి- యనుశబ్దము ఇది లోకప్రసిద్ధమని తెలుపుచున్నది. ఎందువలన కర్మజేయకుండ లేడనినఁ జెప్పుచున్నాడు. కార్యతఇతి॥ ఏకారణమున ప్రాణివర్గమంతయు సత్త్వరజస్తమోగుణస్వరూపమైన మూలప్రకృతివలన బుట్టినందున ప్రకృతిజములైన ద్రవ్యవాసనలు, గుణవాసనలు, కర్మవాసనలు, రాగద్వేషాదులు మున్నగువాటిచే నంతరంగమునఁ బ్రేరేపించఁబడిన వాఁడై అస్వతంత్రుడగుచు బాహ్యాభ్యంతరముల నానావిధవ్యాపారరూపములగుకర్మలను చేయించఁబడుచున్నాఁడో అనగ వాసనారూప

మగు ప్రకృతికి వశ్యుడైననే యొకండును, నిర్వ్యాపారుడై యుండజాలడు. ఒకబ్రహ్మవిద్వరుండుమాత్రము నిర్వికల్పసమాధిరూపమగు అగ్నిహోత్రముచే ప్రకృతిగుణములను, తత్కార్యములను నశింపంజేసినవాడై వాయువుచే మేరుపర్వతము చలించనట్లు స్వయముగానే గుణములచేతను జలింపంజేయంబడడు. నిష్క్రియబ్రహ్మరూపమున ప్రకృతిజన్యకర్మలచే చలించడు. ఉదాసీనవదాసీనో గుణైర్యోనవిచాల్యతె- ఎవండు ఉదాసీనునివలె గూర్చుండి ప్రకృతిగుణములచేం జలింపంబడడో అనువాక్యరీతి బ్రహ్మవిద్వర్యుడొకడే వ్యాపారములేకనుండసమర్థుండు. ఇతరుండెవండు నిర్వ్యాపారుండు గాలేడని యర్థము.

అ॥ ఓయి! కర్మలనన్నింటిని సన్యసించి కరపాదాదీంద్రియములనరికట్టి వెలుపలజూచువారికి కొయ్యస్థాణువునుంబలె నిశ్చలముగ గూర్చుండుటకు సమర్థుడు గాగలడని శంకించజనదు. ఏఅజ్ఞుడు బంధమోక్షములరీతినిం దనయధికారమునుం దెలిసికొనలేక క్లేశమధికముగ గలిగిన ఫలరహితమగు కర్మలతో బని యేమనెడి దురహంకారమున మోక్షసాధనమయిన వైదికకర్మానుష్ఠానముం జేయక సన్యసించి యూరకుండునో వాడు దంభాచారముగలవాండనిం జెప్పుచున్నాడు. కర్మేంద్రియాణీతి.

శ్లో॥ కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసాస్మరన్ ।
ఇంద్రియార్థాన్విమూఢాత్మా మిథ్యాచార స్సఉచ్యతే॥ 6

టీ॥ యః - ఎవండు, విమూఢాత్మా - మూఢచిత్తుడై, కర్మేంద్రియాణి - కర్మేంద్రియములను, నియమ్య - నియమించి, ఇంద్రియార్థాన్ - ఇంద్రియవిషయములను, మనసా - మనస్సుచే, స్మరన్ - స్మరించుచు, ఆస్తే - ఉంచున్నాడో, సః - వాండు, మిథ్యాచారః - దంభాచారుడని, ఉచ్యతే - చెప్పంబడుచున్నాండు.

భా॥ కార్యాకార్యవివేకజ్ఞానములేనివాడగుచు నెవఁడు దనకుఁ జేయఁదగినవియు,ముక్తిసాధనములయినవియు నగు వైదికకర్మల స్యన సించి వెలుపలివగు కర్మేంద్రియముల నిరోధించి కండ్లుమూసికొని లోపల శబ్దాదివిషయములను విచారించుచు నేను బ్రహ్మవేత్తను, కర్మ సన్యాసమువలన కృతార్థుడనైతినని దలచుచుండునో వాడు మిథ్యాచారుఁడు. అనగా కపటచరిత్రుడని, ఆత్మవంచకుఁడని సత్పురుషులచే జెప్పబడునని యర్థము. ఇట్లుచెప్పటవలన శ్రవణముకొఱకుగాని లేక నితరకారణములచే గాని సన్యసించి వేదాన్తశ్రవణాదులుచేయ క సన్యాసవేషముతో జీవనముఁజేయుచు సన్యాసముచేతనే కృతార్థుడనైతినని యేయతి దలచునో యాయతిఁగూడ మిథ్యాచారుఁడు. డాంబికుఁడని సూచనఁజేయఁబడుచున్నది.

అవ॥ ఆత్మజ్ఞుఁడుగానిముముక్షువునకు కర్మసన్యాసమునకన్న కర్మయోగమే శ్రేష్ఠమయినదనిఁ జెప్పుచున్నాడు. యస్త్వితి॥

శ్లో॥ యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతేర్జున
కర్మేంద్రియైః కర్మయోగ మసక్త స్స విశిష్యతే॥ 7

టీ॥ హేఅర్జున- ఓయిఅర్జున, యస్తు- ఎవడయితే, ఇంద్రియాణి - ఇంద్రియములను, మనసా - మనస్సుచేత, నియమ్య - నియమించి, కర్మేంద్రియైః- కర్మేంద్రియములచేత, కర్మయోగః- కర్మానుష్ఠానమును, ఆరభతే - ఆచరించునో, సః - వాఁడు, అసక్తః - ఏసంబంధమునులేనివాడై, విశిష్యతే - శ్రేష్ఠుడగుచున్నాఁడు.

భా॥ యస్తుయనుటచే 'తు' శబ్దము వెనుకశ్లోకమందుఁ జెప్పఁబడిన సన్యాసమునకన్న నితడు శ్రేష్ఠుడని దెల్పుటకుగానుఁ జెప్పఁబడినది. ఆత్మజ్ఞానము లేక ముముక్షువైన నేర్పరియైన నెవడు కర్మ సన్యాసముఁ జేయకనే చక్షురాదీంద్రియములను రాగద్వేషాదిదోషములకు విషయముగాకుండ నియమించి తాను వాటియందు నసక్తుఁడు

గాక ఫలాభిసంధిలేనివాఁడై ఈశ్వరార్పణముగ కర్మేంద్రియములైన వాగింద్రియాదులచేత శ్రౌతస్మార్తకర్మానుష్ఠానము శ్రద్ధాపూర్వకముగఁ జిత్తశుద్ధికొఱకు నాచరించునో వాఁడుత్తముఁడగును. మోక్షసాధనమగు సత్కర్మానుష్ఠానము గలవాఁడగుటవలన కర్మయోగియే ముముక్షువు దాంభికుడయిన కర్మసన్యాసికన్న నెంతయో శ్రేష్ఠతముఁడగునని యర్థము.

అ॥ మోక్షేచ్ఛగలవాఁడు తచ్ఛుద్ధికొఱకును, దంభాచారనివృత్తికొఱకును, ముఖ్యముగ కర్మఁజేయదగినదని సూచనఁజేయుటకుఁ జెప్పుచున్నాఁడు- నియతమితి॥

శ్లో॥ నియతం కురు కర్మ త్వం కర్మజ్యాయో హ్యకర్మణః
శరీరయాత్రాపి చ తే నప్రసిద్ధ్యేదకర్మణః॥ 8

టీ॥ హి - ఏకారణమువలన, కర్మణః - కర్మచేయకుండుట కన్న, కర్మ - విధ్యుక్తకర్మానుష్ఠానము, జ్యాయః - శ్రేష్ఠమయినదో, అందువలన, త్వం - నీవు, నియతమ్ - విధ్యుక్తమైన, కర్మ - కర్మానుష్ఠానమును, కురు - చేయుము. అకర్మణః - కర్మచేయకుండునట్టి, తే - నీకు, శరీరయాత్రాపి - శరీరరక్షణయు, నప్రసిద్ధ్యేత్ - సిద్ధించకపోవును.

భా॥ ఏకారణమువలన మూఢతచే యాచరించఁబడు కర్మసంబంధరాహిత్యరూపమగు సన్యాసమునకన్న వివేకముచే మోక్షసాధనమైన కర్మాచరణమే శ్రేష్ఠమగు శ్రేయోదాయకమయినదో, యాకారణమున నిత్యనైమిత్తికకర్మాచరణముఁజేయఁ దగినది. అయితే, శాస్త్రప్రచారముఁ జేయగ- సన్యాస ఏవాత్యరేచయత్, సన్యాసమే అధికమైనదను వాక్యార్థముచుఁబట్టి సన్యాసమే యుత్కృష్టమయినదని తెలియుచున్నది. అయినను, యోగ్యప్రయుక్తం సాధనం కార్యసాధకం- యోగ్యునిచే నాచరించఁబడినసాధనము

కార్యమును సాధించును. అను న్యాయమును బట్టి, నేను కర్మచేయన నెడి యభిప్రాయముఁగల మూఢునిచేఁ జేయఁబడు కర్మసన్న్యాసము నకన్న, పరమేశ్వరారాధనచే నే దరించగల ననెడి, యారూఢమగు ఈశ్వరార్పణబుద్ధితో నిరపేక్షుఁడై, దేహాది సర్వాభిమానములు లేనివాడయి, కేవలమోక్షాపేక్షతో జేయబడుకర్మయే గొప్పదని కర్మకౌపచారిక శ్రేష్ఠతఁ జెప్పఁబడుచున్నది. కాని, సన్న్యాసమును దూషించుటగాదు. విద్వత్సన్న్యాసముకన్నను వివిదిషాసన్న్యాసముకన్నను వేరైన సన్న్యాసము స్వస్థమైనదేహముఁ గలవానిచేఁ జేయరాదని చెప్పఁబడుచున్నది. అట్లుగాక కేవలమూఢతచే తీవ్రమగు వేదాన్తశ్రవణేచ్ఛ లేకనే సన్యసించినచో వానికి పాపము పుట్టుట యొకటి, నరకమునొందుట రెండవదిగా, యనర్థకములు మూడవది, దుష్టజన్మలెత్తుట నాల్గవ యనర్థము మోక్షము లేకుండుట. ఈయనర్థపరంపరల కాలవాలమగు ననధికారసన్న్యాసమునకన్న స్వకీయములగు కర్మలనే చక్కఁగా నాచరించుచున్న పాదిత్యము లేకుండుట, ఈశ్వరానుగ్రహము, చిత్తశుద్ధి, తద్వారా జ్ఞానప్రాప్తి, నిశ్చలజ్ఞానమున మోక్షసామ్రాజ్యము క్రమముగా లభించును. అందువలన కర్మయే గొప్పఫలముతో గూడినది గనుక నీవు నియతమయిన నిత్యనైమిత్తిక కర్మానుష్ఠానమును ఈశ్వరార్పణబుద్ధితో చిత్తశుద్ధికొఱకు చేయుమనియర్థము. కేవలాముష్మికఫలమునుగోరియే కర్మచేయుటావశ్యకమని కాదు. ఈలోకమందు శరీరసౌకర్య నానారోగనివారణార్థమును గూడా గలుగునని చెప్పుచున్నాఁడు. శరీరేతి॥ నిశ్చలముగ నటునిటు గదల కూరకుండుటగదా కర్మసన్న్యాసము. ఆసర్వకర్మపరిత్యాగమువలన నీకు శరీరయాత్రగూడ సుఖముగ సిద్ధించదు. గుహలోగాని గుంటలోగాని పెద్దపాషాణమువలె కదలక గూరుచున్నను శరీరపోషణార్థ మేదేని పోషణానుకూలములగు వ్యాపారములు జరుగక శరీరయాత్రగడువదు గదా? అందుకొఱకయిన నాకర్మ

కార్యమును సాధించును. అనున్యాయమును బట్టి, నేను కర్మచేయననెడి యభిప్రాయముఁగల మూఢునిచేఁ జేయఁబడు కర్మసన్యాసము నకన్న, పరమేశ్వరారాధనచే నే దరించగల ననెడి, యారూఢమగు ఈశ్వరార్పణబుద్ధితో నిరపేక్షుఁడై, దేహాది సర్వాభిమానములు లేనివాడయి, కేవలమోక్షాపేక్షతో జేయబడుకర్మయే గొప్పదని కర్మకౌపచారిక శ్రేష్ఠతఁ జెప్పఁబడుచున్నది. కాని, సన్యాసమును దూషించుటగాదు. విద్వత్సన్యాసముకన్నను వివిదిషాసన్యాసముకన్నను వేరైనసన్యాసము స్వస్థమైనదేహముఁ గలవానిచేఁ జేయరాదనిచెప్పఁబడుచున్నది. అట్లుగాక కేవలమూఢతచే తీవ్రమగు వేదాన్తశ్రవణేచ్ఛ లేకనే సన్యసించినచో వానికి పాపము పుట్టుటొకటి, నరకమునొందుట రెండవదిగా, యనర్థకములు మూడవది, దుష్టజన్మలెత్తుట నాల్గవ యనర్థము మోక్షము లేకుండుట. ఈయనర్థపరంపరల కాలవాలమగు ననధికారసన్యాసమునకన్న స్వకీయములగు కర్మలనే చక్కఁగా నాచరించుచున్న పాదిత్యము లేకుండుట, ఈశ్వరానుగ్రహము, చిత్తశుద్ధి, తద్వారా జ్ఞానప్రాప్తి, నిశ్చలజ్ఞానమున మోక్షసామ్రాజ్యము క్రమముగా లభించును. అందువలన కర్మయే గొప్పఫలముతో గూడినది గనుక నీవు నియతమయిన నిత్యనైమిత్తిక కర్మానుష్ఠానమును ఈశ్వరార్పణబుద్ధితో చిత్తశుద్ధికొఱకు చేయుమనియర్థము. కేవలాముష్మికఫలమునుగోరియే కర్మచేయుటావశ్యకమని కాదు. ఈలోకమందు శరీరసౌకర్య నానారోగనివారణార్థమును గూడా గలుగునని చెప్పుచున్నాఁడు. శరీరేతి॥ నిశ్చలముగ నటునిటుగదల కూరకుండుటగదాకర్మసన్యాసము. ఆసర్వకర్మపరిత్యాగమువలన నీకు శరీరయాత్రగూడ సుఖముగసిద్ధించదు. గుహాలోగాని గుంటలోగాని పెద్దపాషాణమువలె కదలక గూరుచున్నను శరీరపోషణార్థ మేదేని పోషణానుకూలములగు వ్యాపారములు జరుగక శరీరయాత్రగడువదు గదా? అందుకొఱకయిన నాకర్మ

శ్లో॥ యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయంకర్మబన్ధనః ।
తదర్థం కర్మకౌన్తేయ ముక్తసఙ్గస్సమాచర ॥ (9)

టీ॥ అయం - ఈ, లోకః - బ్రాహ్మణాదిజనము. (లోకులు) యజ్ఞార్థాత్ - ఈశ్వరార్పణమైన, కర్మణః - కర్మకన్న, అన్యత్ర - ఇతరకోరికలతోజేయు కర్మవలన, కర్మబంధనః - కర్మబంధముగలద గును. హేకౌన్తేయ - ఓయిఅర్జునా, తదర్థం - ఆఈశ్వరార్పణముగ, ముక్తసంగః - ఫలముకోరనివాడవై, కర్మ - శ్రౌతస్మార్తకర్మను, స మాచర - చక్కగా నాచరించుము.

భా॥ యజ్ఞోవైవిష్ణుః - యజ్ఞమనగ విష్ణువు, అనువాక్యమువల న ఈశ్వరతుష్టికై జేయఁబడు కర్మయంతయు యజ్ఞార్థమని జెప్పఁ బడును. అందువలన ఈశ్వరప్రీతిసాధనమగు కర్మకంటె ఇతరమగుకా మ్యకర్మయందియధికారియగు జనము కర్మయను బంధము జననమర ణాదులకు నియామకమగును. శాస్త్రవిహితమయినకర్మ చేయ కూర కున్నను కామ్యకర్మయు నిషిద్ధకర్మయుఁ జేసినను జనుఁడు బద్ధుడగును. శ్రు॥ తత్కర్మయన్నబంధాయ ॥ ఏకర్మ బంధకముగాదో అది మంచిక ర్మయగును. ఈస్మృతిప్రకారము ఈశ్వరప్రీతిగాఁజేసిన కర్మ బంధ కము గానేరదు గనుక ఆనిష్కామకర్మఁ జేయుజనుఁడు బద్ధుడుగానే రడు, గాన నీవు ఫలాభిసంధిలేనివాఁడవై ఈశ్వరప్రీతిగ సత్కర్మాను ష్ఠానము ముఖ్యముగాఁ జేయఁదగినది. అందువలన నీశ్వరప్రసాదము గలుగు నందువలన పరిశుద్ధాంతరంగుడవై జ్ఞానము(ముక్తుడవుగాగలవ ని) యర్థము ॥

అవ॥ ఈరీతిగా మోక్షసిద్ధికొఱకును, దాంభికాచార నివృత్తి కొఱకును, శరీరపోషణార్థమును గూడ కర్మాచరణ ముఖ్యముగఁ జే యఁ దగినదని చెప్పి, ధర్మజ్ఞసమయః ప్రమాణః - ధర్మజ్ఞులచేఁ జె

లో నగ్రిగణ్యుడైన బ్రిహ్మదేవునిచేఁ జెప్పఁబడుటవలన పరమప్రమా ణమైన నీధర్మము ఇంద్రాదిదేవతాప్రిసాదముకొఱకుఁ గూడఁ జేయఁ దగినదని జెప్పుచున్నాఁడు. సహయజ్ఞేతి.

శ్లో॥ సహయజ్ఞైః ప్రిజా స్సృష్ట్వాపురోవాచ ప్రిజాపతిః।

అనేనప్రిసవిష్యధ్వమేషవోఽస్త్విష్టకామధుక్॥ 10

టీ॥పురా- సృష్ట్యాదియందు, ప్రిజాపతిః-బ్రిహ్మదేవుడు, సహ యజ్ఞైః - శ్రౌతస్మార్తకర్మలతోఁగూడ, ప్రజాః - ప్రిజలను, సృష్ట్వా- సృజించి, ఏషః - ఈయజ్ఞము, వః - మీకు, ఇష్టకామధుక్ - కోరి నకోరికలిచ్చునట్టిది, అనేన - ఈయజ్ఞముచేత, ప్రసవిష్వధ్వమ్- దేవ తలకుఁ బ్రేమగలుఁగునట్లుఁ జేయుడు.

భా॥ పూర్వము సృష్ట్యాదియందు బ్రిహ్మదేవుడు వేదోక్తము లయిన కర్మలతోఁగూడ బ్రాహ్మణాది వర్ణములను సృజించి ఆప్రిజల నుగురించి ఇట్లుచెప్పెను. ఓ ప్రిజలారా! మీరిశ్రౌతస్మార్తకర్మ రూపమగు యజ్ఞముచేత ఇంద్రాదిదేవతలకుఁ బ్రీతినిగలించుడు. దేవ తలను గూర్చి చేయబడినయజ్ఞము మీకిష్టఫలములనిచ్చేని. నిష్కా ములకు జ్ఞానప్రితిబంధకములయిన పాపముల బోకడచుటకును సకా ములకు స్వర్గాదిభోగముల ప్రాప్తింపఁజేయుటకునని యభిప్రాయము.

అవ॥ ఈయజ్ఞము మాకిష్టఫలమిచ్చుట కెట్లుసమర్థమగునను శంకయందుఁ జెప్పుచున్నాఁడు. దేవానితి.

శ్లో॥ దేవాన్భావయతానేన తేదేవా భావయన్తు వః।

పరస్పరంభావయన్తః శ్రేయఃపరమవాప్స్యథ॥ 11

టీ॥ అనేన-ఈయజ్ఞముచేత, దేవాన్- దేవతలను, భావయత- పూజింపుడు, తే - ఆ, దేవాః - దేవతలు, వః - మిమ్ములను, భావయన్తు - పూజింతురుగాక, పరస్పరం - ఇట్లొకరినొకరు, భావ

యన్తః - పూజించుచున్నవారలై, పరమ్ - శ్రేష్ఠమయిన, శ్రేయః-శ్రేయస్సును (మేలును), అవాప్స్యథ - పొందగలరు.

భా॥ శ్రౌతస్మార్తకర్మానుష్ఠానరూపమగు నీ యజ్ఞముచేత మీరింద్రాదిదేవతలఁ బూజింపుఁడు. పురోడాశాది ద్రవ్యదానములచే దేవతలను సంతోషించునట్లు జేయుఁడని యర్థము. ఈయజ్ఞముచే సంతుష్టులయిన ఇంద్రాదిదేవతలు మీకోరినపదార్థములనిచ్చి మిమ్ము ను సంతోషపెట్టెదరుగాక నిర్లోకరినొకరు తుష్టులఁజేయుచు మీరు దేవతానుగ్రహమున ప్రతిబంధనిశ్శేషశూన్యమున బ్రహ్మజ్ఞానసంప న్నులై నిరతిశయానందరూపమగు విదేహకైవల్యమనుమహాశ్రేయస్సు నొందుఁడు. ఇచట, పరస్పరం భావయన్తః శ్రేయః పరమవాప్స్యథ॥ అని ఇంద్రాదిదేవతలకును మనుజులకునుఉభయులకు నుత్కృష్టశ్రేయః ప్రాప్తి విధించినట్లున్నది. గాని చక్కగా విచారించినచో ధర్మోపదే శార్హులు ప్రజలగుటవలన ధర్మానుష్ఠానమున లభించు పరమశ్రేయః ప్రాప్తి ప్రజలకై విధించుచున్నదిగాని అనుగ్రహకర్తలగు దేవతల నుగూర్చి విధింపఁబడుట లేదు. దేవతలు స్వయముగ బ్రహ్మజ్ఞాన సంపన్నులయి జీవన్ముక్త్యవస్థయందున్నవారగుటవలన వారలగూర్చి ధర్మోపదేశవిధి ఉపయోగించదు. అందువలన పరస్పరపదము సంభావించుటయందు సంబంధించునుగాని, పరమశ్రేయఃప్రాప్తియం దు సంబంధించదు. ఇంద్రాదులు పరమశ్రేయఃప్రాప్తి గలవారగుట వలన వారినిగురించి విధించఁ బనిలేదని తెలియదగినది.

అవ॥ యజ్ఞములచేత పూజించబడిన దేవతలు ముముక్షువులకు కేవలాముష్మికఫలమునే గాక నీ లోకసంబంధమగు సంపత్సుఖము నుగూడ నిత్తురు. గాన; దేవతాప్రీతికొఱకు అవశ్యము కర్మానుష్ఠా నముఁ జేయదగినది. ఆకర్మానుష్ఠానమును జేయనిచో ప్రత్యవాయ ము గలవాఁడగునని సూచించుటకై చెప్పుచున్నాఁడు. ఇష్టానితి॥

శ్లో॥ ఇష్టాన్భోగాన్హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః
తైర్దత్తానప్రదాయైభ్యో యోభుఙ్క్తే స్తేనఏవసః॥ 12

టీ॥ యజ్ఞభావితాః - యజ్ఞములచే బూజించఁబడిన, దేవాః - దేవతులు, వః - మీకు, ఇష్టాన్ - ఇష్టములైన, భోగాన్ - భోగములను, దాస్యన్తే - ఇచ్చుచున్నారు, యః - ఎవఁడు, తైః - ఆ దేవతలచే, దత్తాన్ - ఇవ్వఁబడిన భోగములను, తేభ్యః - ఆదేవతలకొఱకు, నప్రదాయ - సమర్పించక, భుంక్తే - అనుభవించుచున్నాడో, సః - వాఁడు, స్తేనఏవ - చోరుఁడేయగును.

భా॥ శ్రౌతస్మార్తకర్మలచేత పూజించఁబడిన దేవతలు మీకు యిష్టములైన పశుపుత్ర ధనధాన్యాదులను యివ్వగలరు. ఇట్లు దేవతలచే నివ్వఁబడినపదార్థములను చరుపురోడాశాదిరూపమున నీదేవతలకివ్వక అనగ యజ్ఞములచే దేవతలయొక్కయు, బ్రహ్మచర్యముచే ఋషులయొక్కయు, సంతానముచే, పితృదేవతలయొక్కయు ఋణముఁదీర్చక నెవఁడు దన శరీరపోషణమునకై యనుభవించునో, వాడు దేవద్రవ్యాపహారియగు చోరుఁడగునని పెద్దలచే నెంచఁబడును. ఇంతియే గాక, దేవబ్రాహ్మణసొమ్ము నపహరించినదొంగ పరలోకమందే గతినిఁబొందునో యాగతినిగూడబొందును.

అ॥ పంచమహాయజ్ఞములు ప్రతిదినముఁ జేయఁదగినవని దృఢజ్ఞానము గలుగుటకు గాను పంచమహాయజ్ఞములుజేసి యాశేషాన్నమును ప్రతిరోజు లోకములో నెవరుభుజించుదురో వారు సర్వపాపరహితులగుదురు. అట్లుగాక, నెవరు, దేవతాతిథిసత్కారముఁజేయక తమకొఱకే వంటజేసికొని తామే భుజింతురో వారు, పాపములను భుజించినవారలగుదురని పంచమహాయజ్ఞముల నాచరించినందున వచ్చెడిఫలమును, చేయకుండిన ప్రాప్తించు పాపమును జెప్పుచున్నాఁడు. యజ్ఞశిష్టాసినఇతి॥

శ్లో॥ యజ్ఞశిష్టాశినస్సన్తో ముచ్యన్తే సర్వకిల్బిషైః।
తేత్వఘంభుఞ్జతేపాపా యే పచన్త్యాత్మకారణాత్॥ 13

టీ॥ యజ్ఞశిష్టాశినస్సన్తః-యజ్ఞః-యజ్ఞము చేయగా, శిష్ట-మిగిలిన పదార్థమును, అశినస్సంతః - భక్షించినవారలగుచు, సర్వకిల్బిషైః సర్వపాపముల చేతను, ముచ్యంతే - వదిలిపెట్టఁబడుచున్నారు. యే - ఎవరు, ఆత్మకారణాత్ - స్వోదరపూరణార్థము, పచన్తి - పాకము చేయుచున్నారో, తే - ఆ, (వారు) పాపాః- పాపులు, అఘం- పాపమును, భుఞ్జతె - అనుభవించుచున్నారు.

భా॥ బ్రాహ్మణులు బ్రహ్మయజ్ఞ దేవయజ్ఞ పితృయజ్ఞ మనుష్యయజ్ఞ భూతయజ్ఞములను, దేవయజ్ఞః పితృయజ్ఞః- అనుశ్రుత్యుక్తరీత్యా నాచరించినవారలగుచు నాపంచమహాయజ్ఞములకు నుపయోగించగా మిగిలియున్న యన్నమునుభుజించిన యెడల పాపవిముక్తులగుదురు. స్మృ॥ ఖండినీ పేషిణీచుల్లీ ఉదకుంభీచ మార్జనీ, పంచసూనాగృహస్తస్య పఞ్చయజ్ఞాత్ప్రణశ్యతి॥ కూరకాయలు మొదలగునవి కోయుటవలనను, బియ్యము మొదలగునవి విసరుట నూరుటాదుల వలనను, పొయిలో నిప్పువేయుటవలనను, పాత్రిలలో నీళ్ళు పోయుటవలనను, గృహస్థలాదుల పరిశుద్ధికొఱకు చిమ్మి అలుకుటవలనను కొన్ని సూక్ష్మజంతువులు మృతినొందును. అందువలన యజమానికి పాపము ప్రతిదినము ప్రాప్తించును. మరియు మనము నడచుటలో ననేకజీవులు జచ్చుచుండు నిటులనే మనముఁజేయకదప్పని పనులలో ననేకములగు జీవులకు బాధగలుఁగకమానదు. వీటివలనఁగూడ పాపము సంభవించును. అందులకై ప్రతిదినము పంచమహాయజ్ఞము లాచరించినచో నీజెప్పఁబడిన పాపములన్నియు పరిహారమగును. పాపపరిహారమువలననే చిత్తశుద్ధమై జ్ఞానసంపన్నతచే ముక్తుడగునని యభిప్రాయము. అట్లుగాక పాపస్వరూపులగువారు దేవ

తాని వేదనకొఱకు వైశ్వదేవముకొఱకు అతిథి అభ్యాగతులకొఱకు గాని వినియోగించవలయుననుద్దేశ్యములేక స్వోదరపూరణార్థమే నని ఉద్దేశించి అజ్ఞానియగు నీచునివలె నెవడు పాకముఁజేయునో వారు ఆయన్నము పాపభూయిష్ఠమగుటవలన పాపమునే భుజించినవారగుచున్నారు గాని అన్నమును దిన్నవారలు కారు. ఆపాపోద్దేశమున పక్వమయిన యన్నము తినువారి కాయన్నమన్నముగా గనఁబడినను ఆయన్నము శాస్త్రదృష్టిచేతను, దేవతాదృష్టిచేతను, విజ్ఞానదృష్టిచేతను, పాపస్వరూపమేగాని అన్నముగానేరదు. వ్యర్థమన్నంప్రాప్యంతే అప్రచేతాః కేవలాద కేవలాఘోభవతి॥ ఈమొదలగు వాక్యములుగూడ కేవలముదరపూరణకుఁజేయు అన్నము వ్యర్థమనియు ఆయన్నసంపాదకుఁడు మహాపాపియనియుఁ జెప్పుచున్నవి. కావున, ముముక్షువులగు బ్రాహ్మణులు యజ్ఞమునకై యుద్దేశించి పాకముఁ జేయఁదగినది. అట్లుజేసిన, ఏకక్రియాద్వ్యర్థకరీ బభూవ (ఒకపని రెండుకార్యములుఁజేయును) అనున్యాయానుసారముగ ముముక్షువగు శ్రోత్రియునిచేఁ జేయఁబడుకర్మ చిత్తశుద్ధిద్వారా తనకు మోక్షసాధనమును ప్రపంచమునకు దేవతానుగ్రహరూపమగు వర్షాదులచే సర్వసస్యఫలాదులచే సుభిక్షాదుల సాధనమును యగునని కర్మచేయఁదగినది.

అ॥ ముచ్యతే సర్వకిల్బిషైః (సమస్తపాపములచే వదలిపెట్టఁబడును) నైష్కర్మ్యంపురుషోశ్నుతే॥ (పురుషుఁడు నిష్కర్మసిద్ధినొందును) అనువాక్యములచే కర్మ మోక్షసాధనమని జెప్పఁబడినది. ఇకముందు జగత్తుండుటకుఁగూడ కర్మయే సాధనమని జెప్పఁబడుచున్నది. అన్నాదితి॥

శ్లో॥ అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్నసమ్భవః।
యజ్ఞాద్భవతిపర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః॥ 14

శ్లో॥ కర్మ బ్రహ్మోద్భవం విద్ధి బ్రహ్మాక్షర సముద్భవం
తస్మాత్సర్వగతం బ్రహ్మ నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితం॥ 15

టీ॥ భూతాని- ప్రాణులు, అన్నాత్ - అన్నమునుండి, భవంతి- అగుచున్నవి. పర్జన్యాత్ - మేఘునివలన, అన్నసమ్భవః - అన్నము పుట్టును. పర్జన్యః - మేఘుఁడు, యజ్ఞాత్- యజ్ఞము వలన, భవతి - అగుచున్నాఁడు. యజ్ఞః - యజ్ఞము, కర్మసమ్భవః - కర్మవలనఁ బుట్టును. కర్మ - కర్మయు, బ్రహ్మోద్భవం - వేదమువలనఁబుట్టినదిగా, విద్ధి - తెలిసికొనుము. బ్రహ్మ - వేదము, అక్షరసముద్భవమ్ - పరమాత్మవలనఁ బుట్టినది. తస్మాత్ - అందువలన, సర్వగతమ్ - సర్వవస్తుప్రకాశమైన, బ్రహ్మ - వేదము, నిత్యమ్ - ఎల్లపుడు, యజ్ఞే - కర్మయందే, ప్రతిష్ఠితమ్ - ఏర్పాటుగలదై యున్నది.

భా॥ స్మృ॥ అగ్నౌప్రాస్తాహుతి స్సమ్యగాదిత్యముపతిష్ఠతే॥ ఆదిత్యాజ్జాయతే వృష్టిః వృష్టేరన్నం తతఃప్రజాః (అగ్నియందుంచబడిన ఆహుతిద్రవ్యము సూర్యుని పొందును. ఆసూర్యునివలన వర్షములభించును. వర్షమువలన అన్నము, అన్నమువలన ప్రజలును గలుఁగుదురు) ఈస్మృతియందుఁ జెప్పఁబడినప్రకారముగా శాస్త్రవిధిననుసరించి, శ్రోత్రియుఁడగు బ్రాహ్మణునిచే ననుష్ఠించఁబడిన యజ్ఞమువలన వర్షమేర్పడును. వర్షమువలన వ్రీహి, యవ గోధూమాది ధాన్యరూపమగు అన్నమేర్పడును. అన్నమును భుజించుటవలనఁ గలిగిన స్త్రీపురుషులయొక్క రక్తశుక్లములవలన ప్రాణులు బుట్టుచున్నవి. అన్నముచేతనే జీవించుచున్నవి. ఈరీతిగా వర్షమును గురిపించి, అన్నమును గలుఁగఁజేయుమూలమున జగజ్జీవనకారణమగు యజ్ఞము ఋత్విక్ యజమానులచే నివర్తింపఁబడిన వేదసంబంధమయిన కర్మవలనఁ బుట్టుచున్న అదృష్టము యజ్ఞమనఁబడును. ఈయజ్ఞకారణమగు కర్మ ఋగాది వేదములవలన బుట్టినదిగా దెలియుము. ఆ వేదరూపమగు (బ్రహ్మ)పరమాత్మవలనఁబుట్టినది. అనగా ఋగ్వేదము యజుస్సామాథ

ర్వణవేదములు పరమాత్మయొక్క- నిట్టూర్పులని- అస్యమహతో భూత
స్య నిశ్వసిత మేతదృగ్వేదోయజుర్వేదః॥ యను శృతి జెప్పుచుండుట
వలన అక్షరమై జగత్కారణమైన పరమాత్మయొక్క- నిశ్వాసరూప
ముగా తమంతతామే ఆవిర్భవించినవి వేదములు. గనుకనే వేదములు
నిత్యములు, అపౌరుషేయములునగుచున్న వనియభిప్రాయము. ఇట్లు
ప్రపంచోత్పత్తియు స్థితియును యజ్ఞమూలకములగుచున్నవి.అందువల
న సర్వపదార్థప్రకాశకమగుటచేత సర్వలోకవాసులకు సర్వవిధముల
యిన ధర్మములు వారివారి యధికారానుగుణమగు నియమములతో
సంస్థాపించుటచే సర్వగతము సర్వవ్యాపకమయిన వేదము బ్రాహ్మ
ణాదివర్ణములచేఁ జేయఁబడు ఔపాసనమొదలు అశ్వమేధాంతమగు
సర్వవిధకర్మలఁ దెలుపుటయందే ముఖ్యాభిప్రాయము గలదగుటవల
న ఆకర్మలందే నిత్యసంబంధముగలదై యుండును. మనముచేయఁదగి
న వర్ణాశ్రమధర్మములన్నిటిని వేదమే విధించుచున్న దనియర్థము॥

శ్లో॥ ఏవంప్రవర్తితంచక్రం నానువర్తయతీహయః
అఘాయురింద్రియారామో మోఘంపార్థసజీవతి॥ 16

టీ॥ ఏవమ్ - ఈప్రకారము, ప్రవర్తితమ్ - నడిపింపఁజేయఁబడిన, చక్రమ్ - జగచ్చక్రమును, యః - ఎవఁడు, ఇహ - ఈలోకమందు, నానువర్తయతి - అనుసరించిచేయఁడో, హేపార్థ - ఓయి అర్జునా!, సః - వాఁడు, ఇంద్రియారామః - స్వేచ్ఛగా ఇంద్రియలోలతగలవాడై, అఘాయుః - పాపజీవనముఁగలవాఁడగుచు, మోఘం - వ్యర్థముగ, జీవతి - బ్రతుకుచున్నాఁడు॥

భా॥ ఈశ్వరుఁడు యజ్ఞములక్రమమును శృతిముఖమున లోకమునకువిధించినవాడై యజ్ఞములద్వారా వర్షమును అన్నమును గలుఁగునని నిర్ణయించుకొని భూతముల సృష్టిస్థిత్యాదులేర్పరచవలయుననెడి కోరికతో తాను స్వయముగా నీకర్మానుష్ఠానపద్ధతిని నడిపింపజేసెను. ఈశ్వరునిచే నేర్పరచఁబడిన యీపద్ధతిని కర్మానుష్ఠానమంద

ధికారియగువాడెవడీలోకమందనుష్ఠించడో యాతడు ఈశ్వరాజ్ఞను ల్లంఘించి ఇంద్రియార్థములందు విశేషముగ రమించుచున్నవాడగుచు విషయభోగలంపటగలవాడగును. అట్టి ఈశ్వరాజ్ఞానుబద్ధుడుగాక, ఇష్టానుసారము ప్రవర్తించినవాడు బ్రతికియున్నంతకాలమును పాప సంపాదనయెఫలముగాగలవాడై బూరుగచెట్టు నాశ్రయించిన పక్షివలె సర్వజంతుసందోహములో నత్యంతపవిత్రతగాంచిన నరజన్మయొక్కయాధిక్యత వ్యర్థముచేసుకొనినవాడే యగును. ఇంతియేగాక ఈశ్వరాజ్ఞనుల్లంఘించిన దోషమునుగూడ ప్రాప్తించి అనేకకల్పాంతములవరకు మహాక్రూరమగు నరకబాధలగూడ ననుభవించదగినవాడే యగునని యభిప్రాయము. ఇందువలన వివేకముగలముముక్షువు తాను తరించుటకును లోకహితమునకునుఁ గూడ వేదోక్తకర్మానుష్ఠానము ముఖ్యముగా చేయదగినదనిసిద్ధించినది.

అ॥ఇంతవరకు భగవంతుడగుశ్రీకృష్ణపరమాత్మ, జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినాం- అని జ్ఞానులైన సాంఖ్యులకు జ్ఞాననిష్ఠయు సాంఖ్యులుగాని గృహస్థులకు కర్మయోగనిష్ఠయు నుత్తరాయణదక్షిణాయనములవలె నొకదానితో నొకటిగలియకుండ విస్పష్టముగనిరూపించి, తదేకంవదనిశ్చిత్య యేనశ్రేయోహ మాప్నుయాం-అని నాకేది శ్రేయస్సాధనమగునో దానినొకదాని నిశ్చయించి చెప్పుమని యడిగిన కర్మాధికారియగు నర్జునునకు హితోపదేశార్థము, నకర్మణామనారంభాత్ - యను వాక్యముతో కర్మయోగముపక్రమించి, నియతంకురుకర్మత్వ-మను వాక్యమువరకు కర్మయోగనిరూపణముఁజేసి అటనుండి,యజ్ఞార్థాత్ -అనువాక్యము మొదలు,మోఘం పార్థసజీవతి- యనువరకు ఆత్మజ్ఞుడుగాని ముముక్షువు చిత్తపారిశుద్ధికొఱకు అవశ్యంకర్మానుష్ఠానముఁ జేయఁదగినదే సనియు కర్మానుష్ఠానమున దైవానుగ్రహము ఈశ్వరప్రసాదము సిద్ధించునని దెల్పుటకుగా

ను కర్మ చేయవలయుననియు ననేకరీతుల నిర్ణయించి ఇప్పుడు సాంఖ్యులగుయతులకు (ఇంద్రియనిగ్రహముగలవారికి) జ్ఞానయోగనిష్ఠకన్న వేఱైనదేనియు కొంచెమైనను చేయదగిన కర్మలేదని సూచించుటకు జెప్పుచున్నాఁడు. యఇతి॥

శ్లో॥ యస్త్వాత్మరతిరేవస్యా దాత్మతృప్తశ్చమానవః
ఆత్మన్యేవచసన్తుష్ట స్తస్యకార్యంన విద్యతే॥ 17

టీ॥ యః - ఏ, మానవస్తు - మానవుఁడైతే, ఆత్మరతిరేవ - ఆత్మయందేక్రీడగలవాఁడై, ఆత్మతృప్తశ్చ - స్వాత్మస్వరూపముచేతనే తృప్తుడగుచు, ఆత్మన్యేవ - ఆత్మయందే, సంతుష్టః - సంతోషముగలవాడు, స్యాత్ - అగునో, తస్య - వానికి, కార్యం - చేయదగినది, నవిద్యతే - లేదు.

భా॥ బాహ్యాభ్యంతరములందంతటను, బ్రహ్మస్వరూపమును (మాపయతీతి)గ్రహింపఁజేయునదిగనుక(మాన)మనగా ప్రత్యగాత్మదర్శనము. ఆప్రత్యగ్దర్శనమునే నిరంతరము వాతీతి భజించువాడు మానవుఁడు (బ్రహ్మజ్ఞానియని అర్థము) అట్టిబ్రహ్మజ్ఞుఁడైన ఏయతి అహంబ్రహ్మాస్మి- (నేనుబ్రహ్మనైతినను) శృతిజెప్పినట్లు స్వస్వరూపముగా ప్రత్యక్షముజేసికోబడిన నిత్యానందైకపరిపూర్ణాద్వితీయ పరబ్రహ్మయందే అంతఃకరణముయొక్క రమణము (విహారము) గలవాఁడగునో, శృ॥ ఆత్మరతిరాత్మక్రీడ ఆత్మమిథున ఆత్మానందః- అను శృతినిబట్టి ఎవడుబ్రహ్మవేత్తయై యెల్లపుడనాత్మయగు దారాపత్యాది విషయక్రీడలమాని అనవరత మాత్మయందే విహరించునో యని అర్థము. మఱియు ఆత్మతృప్తుడు ఆనందపరిపూర్ణుడగు తనయాత్మచేతనే ఆత్మస్వరూపలాభముకంటె వేరొండులాభమే లేదని చెప్పినరీతి తాను పొందదగిన వేరొండుపదార్థమెందును లేదు గనుక స్వరూపప్రాప్తివలన నెల్లప్పుడు జాలుననెడి తృప్తిగలవాడై యుండునో చిదానందైకర

సుడగుపరమాత్మయందే చక్షుస్సునకు రూపము వలెనే అంతఃకరణ వ్యాప్తిగలవాడై కాముకుడెట్లు ఇష్టపదార్థప్రాప్తి వలన సంతుష్టచిత్తుడగునో అట్లు స్వాత్మానందానుభవమందు సంతుష్టుడగు ఆత్మారాముడై కృతకృత్యుడగు మహాత్ముడగువాడు ఆత్మకాముడగుటవలన పొందదగినదేమియు లేకుండుటచే చేయదగిన కర్మలేవియు లేవు. ఓయీ! విద్వాంసునకును అధికారముగలవాడగుట వలన వైదికకర్మ చేయఁదగినదే. కర్మవిధియు విద్వాంసులయందును అవిద్వాంసులయందును గూడ సామాన్యముగగలదు. అందు విద్వాంసుడన్ననో కర్మ శాస్త్రార్థమును విధినియమాదులును చక్కఁగా దెలిసినవాడగుటచేత కర్మానుష్ఠానమందు ముఖ్యాధికారియని చెప్పఁదగియున్నది. గనుకనే, విద్వాన్ యజతే- యను శాస్త్రము విద్వాంసునకే కర్మను విధించుచున్నది. ఈవిధిబలమునగూడ విద్వాంసుడు ముఖ్యముగ కర్మ చేయఁదగినదనినది సరికాదు. జీవబ్రహ్మైక్యత్వజ్ఞానాగ్నిచే ద్వైతభ్రాంతినశింపఁజేసి సర్వపదార్థమును బ్రహ్మస్వరూపముగా జూచుచుండెడి విద్వాంసునకు కర్మవలని యుపయోగమేమిగలదు. లోకమందజ్ఞానులు శరీరసత్యత్వమున తదక్షణవిలాసాదుల కైహికసుఖోపయోగమునకుగాని లేక స్వర్గమోక్ష ఆత్మశుద్ధి మున్నగు యాముష్మికమునకు గాని స్వార్థపరత్వమునఁజేయుదురు. అట్లు విద్వాంసులు స్వార్థాపేక్షచే జేయదగినది కాదు. (చేయరనుట) విద్వాంసునికి శరీరమే ప్రారబ్ధాధీనమని దెలియుటచే దానినుద్దేశించి తత్పోషణార్థము కర్మనాచరించడు. శ్రు॥ ఏవం వైతమాత్మానంవిదిత్వా (ఆపరమాత్మతత్వమును దెలిసికొని) యని జెప్పెడిశ్రుతి ననుసరించి బ్రహ్మవేత్తయైనవానికి నిశ్శేష మిథ్యాత్వజ్ఞాననాశనము వలన దారాపుత్రాదీషణలుఁవదలి పరిగ్రహాపేక్షలేనితరి కర్మజేయుటయు సంభవించదు. సర్వదృశ్యము పరబ్రహ్మస్వరూపమేనని జూచుచుండు వివేకికి యితరవిషయములందు రతిలేకుండుటచే

విలాసార్థముగ నొకకర్మ జేయజొప్పడదు. ఐహికప్రయోజనముకొఱకు విద్వాంసుడే కర్మము నాచరించడని నిశ్చితమైనది. మరియు, పర్యాప్తకామస్య కృతాత్మనస్తు ఇహైవసర్వే ప్రలీయంతి కామాః॥ కామరహితుడై కృతార్థుడైన విద్వాంసునకును సమస్తకామములిచటనే లయించుచున్నవి.) అని సర్వకామనివృత్తి విద్వాంసునియందు దెలియఁబడుటవలన స్వర్గమందును (ఆముష్మికమందును) ఆశ గలుగదు గనుక స్వర్గార్థిత్వముననుకర్మను జేయడు. శ్రు॥ నకర్మణానప్రజయా, (కర్మమువలనగాని సంతానమువలనగాని మోక్షము లభించదు) అనుశ్రుత్యర్థమునుఁబట్టి కర్మ మోక్షసాధనముగాదుగాన జీవన్ముక్తుడగు విద్వాంసుడు మోక్షముకొఱకు కర్మచేయబనిలేదు. మరియు, ఆత్మశుద్ధియనగా శరీర చిత్త అంతరాత్మల శుద్ధియని అర్థమగును. అయితే, కళేబరం మూత్రపురీషభాజనం- (శరీరము మూత్రపురీషముల పెట్టె)యనుస్మృతినిబట్టియు ప్రత్యక్షముగ నట్లెయుండుటచేతను కర్మానుష్ఠానమున శరీరశుద్ధిచేయుట పొసగదు. మరియు, యతయశ్శుద్ధసత్వాః- (యతులుచిత్తశుద్ధిసమ్పన్నులు) అనుశ్రుత్యర్థానుసారము చిత్తశుద్ధిచే బ్రహ్మజ్ఞానసంపన్నుడైనవానికి తిరిగి చిత్తశుద్ధ్యపేక్షలేదుగనుక అందులకైగూడ కర్మాచరణ సంభవించదు. ఆత్మస్వరూపము, అస్నావిరం శుద్ధమపాపవిద్ధం- (ఆత్మస్వరూపము నాళ్ళులేనిది పరిశుద్ధమైనది పాపసంబంధములేనిది) అని శ్రుతి చెప్పుటవలన నిరవయవ నిత్య అసంగమగు నాత్మకు కర్మవలని శుద్ధెట్లగు. స్వతఏవసతస్సిద్ధిః నాసతా ఏనకేనచిత్ (సద్వస్తువైన ఆత్మకు స్వయముగానే పరిశుద్ధిగలదు. అసద్రూపములగువానిచేతను ఆత్మకు శుద్ధిగలుగదు) అని శాస్త్రము చెప్పుటవలనను విష్ణురుద్రాదులనేకకర్మలాచరించుచు నిత్యశుద్ధులై యితరులపరిశుద్ధులఁ జేయుచున్నారు గాన ఆత్మస్వరూపమునకు కర్మవలన శుద్ధత సంభవించు నన

దగదు. ఆముష్మికప్రయోజనార్థమైనను విద్వాంసుడు కర్మారంభు
డు గాగూడదు. అయితే స్వార్థమునకు గాకున్నను పరార్థమునకు
విద్వాంసుడు కర్మ చేయవచ్చుననిన యావిద్వాంసుడు అపరోక్షబ్రహ్మ
జ్ఞానియా లేక పరోక్షబ్రహ్మజ్ఞానియా ? అపరోక్షబ్రహ్మజ్ఞాని యైన
యతి నిరభిమానమున శాస్త్రవిధిపూర్వకముగ సర్వకర్మలను కర్మ
సాధనములను వదలినవాడగుటవలన కర్మాచరణగలవాడని జెప్పగూ
డదు. కర్మప్రవర్తనగలుగుటకు దేహమందును వర్ణాశ్రమములందు
ను అహంమమాభిమానము ప్రపంచసత్యత్వభ్రాంతి కర్మాసక్తి కర్మ
చేయనిచో పాపము ప్రాప్తించుననెడి భ్రాన్తి శాస్త్రభీతి మున్నగున
వన్నియు ముఖ్యకారణములు. వీటినన్నిటిని బ్రహ్మాపరోక్షాత్మజ్ఞాన
మూలమున (జ్ఞానాగ్నియందు) దగ్ధముగావించి స్వయముగా నిష్ప్ర
యబ్రహ్మస్వరూపమై యున్నవాడై అనాత్మతాదాత్మ్యగ్రంధి విచ్ఛి
న్నరూప సర్వాత్మభావమునొంది స్వాత్మారాముడై యుండు యతికి
అధికసంభాషణమే సంభవించనితరి కర్మప్రవర్తన గలుగదని వేరఁ
జెప్పవలెనా ? శ్రు॥ ప్రాణోహ్యేష సర్వభూతైర్విభాతి । విజాన
న్విద్వాన్ భజతేనాతివాది (సర్వభూతములందును భావించు బ్రహ్మ
స్వరూపమును దెలిసికొని అతివాదముల వదలి బ్రహ్మస్వరూపమునే
భజించును) అనుశ్రుత్యర్థానుసారము సర్వసంగత్యాగియగు యతి
స్వార్థముగాగాని పరార్థముగాగాని కర్మప్రవర్తకుడు గాడు. అయితే
విద్వాంసుడు గృహస్థైయుండినచో కర్మ నాచరించవలెను గదా
యనిన అట్లుగాదు. అనేకసహస్రజన్మములందుఁ జేయఁబడిన పుణ్య
కర్మపరిపాకవశమునను ఈశ్వరానుగ్రహమునను దృశ్యప్రపంచమంత
యు నబద్ధమనియు తానే బ్రహ్మమనియు ప్రతిబంధరహితముగా బ్ర
హ్మాత్మైకత్వవిజ్ఞానము ప్రత్యక్షరూపముగా నెప్పుడుదయించునో
యాక్షణముననే అదివరకు గృహస్థుగా నుండినను యాజ్ఞవల్క్యాది

మహాత్ములవలె వెంటనే దారాపుత్రాదీషణముల వదలి సన్యాసి యగును గాని అహమ్మమాదిబంధరూపసంసారమగ్నుడు గాడు. అనాత్మయగు దేహాదులందు అహంభావనయు పరమాత్మయం దదిలేకుండుటయు ఈరెండును సంసారకారణములు. ఈరెం డేవిద్వాంసునకు బ్రహ్మాత్మైక్యత్వవిజ్ఞానమున నశించినవగునో వాడు తిరిగి సంసారమును పొందడు. గాననే విద్వాంసుడు సంసారమును వదలి యతియే యగును గాని సంసారి గాడు. ఓయీ! సన్యాసహేతువగు ప్రారబ్ధకర్మ లేనిచో విద్వాంసుడు బ్రహ్మభావము నొందినవా డైనను సన్యసించకుండవచ్చుగదా యనిన, అట్టివాడు జడభరతాదులవలె నుండును గాని సంసారమునందు సంగుడు గాడు. నేను నాది యనుభావము నుండదు. మిథ్యాత్మ నిశ్చయము గలిగిన సంసార ముండదు. ఆరెంటికత్యన్తవిరోధము. వివేకవంతుడు మరుభూమియందు యెండమావుల జూచి జలమను భ్రాంతితో వెళ్ళడు. కేవల మది మరుమరీచికలని దెలిసినవెనుక పరులచే బలాత్కారముగ బంపబడినను సంతోషముతో వేగముగా వెళ్ళడు. లేనిజలమును తెమ్మని న న్నింత శ్రమలపాలు జేయుచున్నారని దుఃఖించుచు మెల్లమెల్లగా వెళ్ళును. మరియొకరు మేమును జలముకై వచ్చెద మనిన ఈవృథాప్రయాసకు మీరును రావద్దనును గాని రమ్మని చెప్పడు. అటులనె సన్యాసప్రతికూలమగు ప్రారబ్ధకర్మగల విద్వాంసుడు ప్రపంచమంతయు నబద్ధమను మిథ్యాత్వప్రత్యక్షము గలవా డగుటవలన సంసారమును జూచి తా నెంతమాత్రము సంతసించడు. ఇతరుని సంసారమందుండుట శ్రేష్ఠమని ప్రేరేపించడు. నడుము విఱిగిన పామువలె సంసారమందు మందగతిగలవాడై యుండును. బ్రహ్మైవాహం- (నేనేబ్రహ్మనని) బ్రహ్మస్వరూపభావనగల బ్రాహ్మణుడగువాడు అనాత్మమగుదేహాదులందు తాదాత్మ్యభ్రాంతి లేకుండుటచే శరీరాదుల నేహ్యముగా

జూచును. బ్రహ్మవేత్తలకు దేహాదులందు తాదాత్మ్యవ్యవహార మఖుప్తమైనది. అంతకంటే యహంమమాదు లత్యంతపహ్యాములు. కర్మాచరణ మంతకంటే గర్హితము. అని తెలసి తాను గృహస్థాశ్రమమందున్నను గృహమేధివ్యవహారములన్నియు వదలి కేవల సమాధియందే యుండును గాని తనకొఱకు గాని ఇతరులకొఱకుగాని యేకర్మయు ఎప్పుడును జేయసమర్థుడు గాడు. ఇందువలన రాబోయెడి యధ్యాయములందు లోకసంగ్రహార్థమై జ్ఞాని కర్మాచరణ జేయుననుట పరోక్షజ్ఞానివిషయమైనదిగాని యపరోక్షబ్రహ్మసాక్షాత్కారులగు అహంభావరహితులవిషయమై కాదు. ఓయి! శ్లో॥ యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః। సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపినలిప్యతే॥ నైవకించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్వవిత్॥ సమాధియుక్తుడు పరిశుద్ధాత్మస్వరూపుడు. అంతఃకరణమును జయించినవాఁడు, ఇంద్రియనిగ్రహముగలవాఁడు, సర్వభూతాంతరాత్మస్వరూపుడు నగువాడు కర్మచేసినను యాసంబంధముగలవాఁడు గాఁడు. తత్వవేత్తయగు సమాధినిష్ఠుడు నే నేమియుజేయుట లేదని దలచును. అని వాక్యార్థవిచారణజేసినచో అపరోక్షబ్రహ్మజ్ఞానియు లోకానుగ్రహార్థమై కర్మచేయదగినదని దెలియుచున్నది గదా? పరోక్షజ్ఞానియే లోకానుగ్రహార్థము కర్మచేయునని నియమించుట కెట్లు వీలు. విశుద్ధాత్మత్వాది విశేషణములు పరోక్షజ్ఞాని కెట్లు పొసగును. మునియనియు, తత్వవేత్తయనియు, బ్రహ్మవేత్తయొక్క గురుతులు గనుపించుటవలన అపరోక్షబ్రహ్మవేత్తకును, లోకానుగ్రహార్థమైనకర్మ చేయఁదగినదని తెలియుచున్నదనినచో నిజము. విశుద్ధాత్మత్వాదివిశేషణసముదాయము యితరులకంటె బ్రహ్మవేత్తను వేరుచేయుచున్నది. గాని, ఇటువంటి ముక్తిలక్షణము లభించుట శతకోటిజన్మలకైనను దుర్లభము. అపరోక్షబ్రహ్మజ్ఞాని సిద్ధుడని సాధకుడని రెండు విధ

ములుగా నుండును. వారిలో సిద్ధుడు ముక్తుడగుటవలన లోకానుగ్ర
హ మాతనికి పని లేదు. సంభవించదు. సర్వమిద మహం చ బ్రహ్మై
వ- ఈ ప్రపంచమంతయు నేనును బ్రహ్మమే, యని ప్రతిక్షణమును అడ్డు
లేని బ్రహ్మనిష్ఠచేత పదును బెట్టబడిన జీవబ్రహ్మైక్యజ్ఞానఖడ్గముచే ద్వై
త భ్రమబంధమును తెగగొట్టి బ్రహ్మాది స్తంబాంతమైన సర్వప్రాణులను
ముక్త బ్రహ్మస్వరూపముగా జూచుచున్న బ్రహ్మవేత్తకు వానిదృష్టిని
బట్టి బాహ్యము లోకము లేదు. గాన, లోకసంగ్రహార్థము కర్మాచరణ
మును దగినది కాదు. ఎట్లంటే; లోకములో దేవదత్తుడు అందరిక
న్న బా ముందు భుజించి తానుమాత్రమే భుజించినవాడుగా దలచునో.
అట్లు విద్వాంసుడు తాను మాత్రమే ముక్తుడుగా దలచడు. తనను
సర్వములగు ఇతరప్రాణివర్గమును గూడ తన జ్ఞానముచే ముక్తమైన
వానినిగానే దలచును. లోకమం దెట్లు బుద్ధిమంతుడగువాడు నేను
చేతనుడ నను జ్ఞానమున సర్వబ్రహ్మాండమును తద్గతప్రాణిసమూహ
మును చేతనముగలవాటినిగా జూచునో, సూపకారు డొక మెతుకు
ను పక్వమైనదానినిగా జూచి యాభాండమంతయు పక్వమైనదాని
నిగా దెలియునో, యట్లె బ్రహ్మవేత్తయు తనముక్తివలన సర్వప్రాణి
కోటియు ముక్తమైనదానినిగానె దలచును. ఎవడు తనను మాత్రమే
ముక్తునిగా దలచునో వాడు బ్రహ్మవేత్తయని చెప్పుటకు విలులేదు.
ముక్తుడును గాడు. అతనికి వాచా ముక్తియే గాని అవిద్యాబంధ
ముక్తి యుండదు. ఎట్లుగా ఒక జలజ్ఞానమువలన ఫేనబుద్బుదతరంగ
ములన్నియు జలస్వరూపములని తెలియునో; ఎట్లొకటియగు బంగా
రము నెరిగినవాడు కటకమకుటాది సర్వాభరణములు బంగారముగా
దెలియునో; ఎట్లు త్రాటియం దారోపితమగు సర్పమును త్రాడుమా
త్రముగా జూచునో, అట్లు తనను జగత్తునుగూడ బ్రహ్మమాత్రము
గా జూచునో, యతడే బ్రహ్మవేత్త. అతడే అద్వైతదర్శి. అతడు ద్వైవ

తబంధము చెప్పించినవాడు. ఈలాటివాడే సిద్ధుడు; మహాత్ముడును
నగును. నిద్రలేచినవానివలె తనకన్న వేరేమియుం జూడనట్టి బ్రహ్మ
విద్వరిష్ఠునకు లోకమునకు సంబంధించినవిధివిధానము, విధేయము,
మొదలగున వేవియు లేకపోవుటవలన, కర్మయందు ప్రవృత్తిగలు
గదు. కుర్వన్నపినలిప్యతే- (చేసియు సంబంధించదు అనున్యాయము
విద్వాంసునకు కర్మప్రవృత్తిని జెప్పుచున్నదే యనిన, ఆశ్లోకాభిప్రా
య మాశ్లోకవ్యాఖ్యానకాలమందు జెప్పెదము విద్వాన్ యజతే-
విద్వాంసుడు యజ్ఞముచేయుచున్నాడు. అనుచోట విద్వచ్ఛబ్దమునకు
వేదార్థవిజ్ఞానముగలవాడని యర్థము గాని బ్రహ్మవేత్తం యతి
యని అర్థము కాదు. బ్రహ్మవేత్తకు వేదము మొదలు సర్వమునుమిథ్య
యని జ్ఞానముగలదుగాన, విధిశాస్త్రముగూడ మిథ్యయగుటవలన,
అతనిని గురించి కర్మ విధించుట యుపపన్నము గాదు. రెండవసాధ
కుడగువిద్వాంసునకు లోకసంగ్రహార్థమైనకర్మ విహితమనుటయు సరి
కాదు. ముముక్షువై సాధకుడైనయతికిని సమాధి వదలి లోకసంగ్ర
హార్థమై కర్మ చేయుమని విధియు నెచ్చటను గనుబడదు. తమేవ ధీరో
విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః- ధీరుడు బ్రహ్మతత్వమునే దెలియ
వలెను. పరబ్రహ్మానుసంధానము చేయదగినది ఇత్యాదిశ్రుతులు వి
ద్వాంసునకు జ్ఞాననిష్ఠనే చెప్పుచున్నవి. స్మృ॥ మనస్సంయమ్యమచ్చి
త్తః, ధ్యానయోగపరోనిత్యం, వాచంయచ్చ మనోయచ్ఛ- మనస్సును
నియమించి నాయందు చిత్తము జేర్చవలెను. ఎల్లప్పుడు ధ్యానయో
గపరుడు గావలెను. వాక్కును మనస్సును ఆత్మార్పణము జేయుము
ఈమొదలగుస్మృతులు గూడ సమాధి చేయదగినదిగాని, శౌచస్నా
నాదికర్మానుష్ఠానము స్వార్థపరార్థములకై యెప్పుడును చేయదగిన
కాదు. శౌచమాచమనంస్నానం నతు చోదయాచరేత్- అనువా
క్యముశౌచముగాని, స్నానమాచమనములుగాని, విధిని బట్టి చేయు

వసరము లేదు. అని జ్ఞాననిష్ఠునకు విధినిషేధములు లేవని చెప్పుచున్నవి. శ్రు॥ ఏతమేవ ప్రవ్రాజినోలోకమిచ్ఛంతః- ప్రవ్రజంతి (ఈయాత్మస్వరూపమును గోరుచు సన్యసించుచున్నారు. అనుశ్రుతి వివిదిషువునకే సర్వకర్మసన్యాసమును చెప్పుచున్నది. జిజ్ఞాసాయాంసంప్రవృత్తో నాద్రియేత్కర్మచోదనాం॥ బ్రహ్మను తెలుసుకొనవలె ననికోరుచు కర్మవిధిని ఆదరించుడు అనువాక్యముగూడ బ్రహ్మజ్ఞానము లేక దానికొఱకు ప్రయత్నించువాడే కర్మవిధిని ఉపేక్షించదగినదని చెప్పుచున్నదిగదా? ఆత్మసాక్షాత్కారముగల పండితునికి (సిద్ధునికిని) సాధకునికిని కర్మాచరణ కవకాశము లేదని వేర చెప్పవలెనా? లోకసంగ్రహార్థమై కర్మ చేయువాడు అహం మమవాసనాపరుడగు పరోక్షజ్ఞానియనే చెప్పవలెను. వసిష్ఠ, అగస్త్యపరాశరాదిమహానుభావులును వారితో సమానులగు నితఁనిగ్రహానుగ్రహసమర్థులగు పరిపూర్ణాధికారపురుషులును లోకసంగ్రహవాక్యముచే చెప్పఁబడుచున్నారనుట మంచిది. అంతియే గాని, సిద్ధుడుగాని సాధకుడుగాని లోకసంగ్రహవాక్యమునకు విషయుడు గానేరడు. గనుకనే భగవంతుఁడు, తస్య కార్యం నవిద్యతే—ఆతని కే కార్యమును లేదు అని చెప్పుచున్నాఁడు.

అవ॥ ఓయి బ్రహ్మేంద్రాదులు అధికారపదవు లంది యనుభవించుసుఖము కర్మవలన నేర్పడినదే గనుక, లోకమం దెవరికైనను కర్మలేనిది సుఖము రాదు. గాన, బ్రహ్మవేత్తయు సుఖార్థిత్వము గలవాడేగనుక, కర్మచేయవలసినదే ననుశంక గూడదు. ఆనందోబ్రహ్మ-అనుశ్రుతి బ్రహ్మవస్తువానందమని చెప్పుటవల్ల ఎల్లపుడు బ్రహ్మనిష్ఠుడగు పురుషుడు బ్రహ్మానందానుభవ మందుచుండును. కర్మజన్యమగుసుఖమనిత్యముగుటవలన బ్రహ్మవిదు డాసుఖము నపేక్షించడు. గనుక నతనికి కర్మప్రయోజన మేమియు లేదని చెప్పుచున్నాఁడు. నైవేతి—

శ్లో॥ నైవ తస్యకృతే నార్థో నాకృతే నేహ కశ్చన
నచాస్య సర్వభూతేషు కశ్చిదర్థవ్యపాశ్రయః ॥ 18

టీ॥ తస్య-ఆబ్రహ్మవేత్తకు, కృతేన- కర్మతో, కశ్చన - ఒకానొక అర్థః - ప్రయోజనము, నైవ - లేదు. అకృతేన - కర్మచేయకుండుటచే, ఇహ - ఈలోకమందు, కశ్చన - ఏయనర్థకమును లేదు. అస్య - ఇతనికి, సర్వభూతేషు - సమస్తభూతములందు, కశ్చిత్ - ఒకానొక, అర్థవ్యపాశ్రయః - ప్రయోజనాపేక్ష, న - లేదు.

భా॥ సర్వప్రపంచము నాస్వరూపమేనని నిశ్చయముచే సర్వము నద్వితీయబ్రహ్మస్వరూపమే యని జూచుచుండు నాత్మారాముడైన నియతశీలునకు కర్మానుష్ఠానముచే బొందదగిన యర్థ మేమియు లేదు. ఇదంతయు నబద్ధమనునిశ్చయ ముండుటచే ఆకాశగమనము అణిమాదిసిద్ధులు మొదలగువాని యపేక్ష లేమిచే బ్రహ్మవిదునకు యోగానుష్ఠానరూపమగు కర్మయును అవశ్యమైనది కాదు. సర్వాన్తరాత్మస్వరూపుడగుటవలన బ్రహ్మేంద్రాద్యధికారాపేక్ష లేమిని తపశ్చరణరూపకర్మయు ననావశ్యమైనది. జీవన్ముక్తావస్థలో నుండుటవలన చిత్తశుద్ధ్యాదిసాధనాపేక్షయు నవసరము లేదు గనుక బ్రహ్మవిదునకు పైజెప్పబడిన కర్మానుష్ఠానముచే సాధించదగిన ప్రయోజనమే లేదు. గాన కర్మానుష్ఠాన మనావశ్యకమని యభిప్రాయము.—ఓయి! బ్రహ్మవేత్తకు కర్మచే పొందున దేమియు లేకున్నను, కర్మ చేయనిచో కర్మవిధి ప్రతిపాదకశాస్త్రోల్లంఘనదోషముగాని ప్రత్యవాయరూపదోషముగాని, కలుగవచ్చును. అందువలన జ్ఞానస్వరూపహానియు సంభవించవచ్చునడియాశంకయందు చెప్పుచున్నాడు. నాకృతేతి - పరబ్రహ్మ సాక్షాత్కారముగలవిద్వాంసునకు శాస్త్రవిహితకర్మాచరణ లేనందున ఈలోకమం దేవిధమైన ప్రత్యవాయదోషమును సంభవించదు. మాయామాత్రమిదంసర్వం - ఈసమస్తప్రపంచము

మాయామాత్రమైనది. అనుకృతత్వప్రకారము విద్వాంసునకు విధి
శాస్త్రమునుగూడ నబద్ధమే యైనదగుటచే తదుల్లంఘనచే దోషము
లేదు. కర్మ చేయకుండుట యను అకర్మయుగూడ బ్రహ్మస్వరూపమే
యగుటచేతను బ్రహ్మేతరరూపమే లేదు గనుక కర్మోల్లంఘన దోషా
పాదన గలుగనేరదు. ఎల్లపుడు బ్రహ్మనిష్ఠుడైయుండుటవలన జ్ఞానహా
ని గలుగదు. ఏషనిత్యోమహిమా బ్రాహ్మణస్య- బ్రహ్మజ్ఞానసంబంధ
మైన యీమహిమ నిత్యమైనది. ఈశ్రుత్యభిప్రాయము విద్వాంసుని
యొక్క స్వరూపము నిత్యమగుటవలన కర్మాకర్మలవలన వృద్ధిక్షయ
ములఁ బొందునది గాదు. గనుక కర్మాచరణ లేనందున విద్వాంసుని
సత్యస్వరూపమునకు హాని లేదు. విద్వాంసుడు కర్మ చేయకునికి యే
విధమగుయనర్థము నొందడు. ఓయి! అజ్ఞానను, విద్వాంసుడును మో
క్షప్రాప్తికిగల ప్రతిబంధనివారణార్థముగాని లేక నధ్యాత్మికాద్యుప
ద్రవనివారణార్థమైగాని, ఉపాసనకర్మచే హరిహరాదులనో తదితరదే
వతాసమూహములలో నెవరినైన సేవించదగినదే గనుక, సేవారూప
కర్మనైనను విద్వాంసుడు చేయుఁ తప్పదు గనుక కర్మ వదలుట యెవని
కి నెప్పటికి దప్పదని చెప్పుచున్నాడు. నచేతి - బ్రహ్మవేత్తయగు
విద్వాంసుడు దేవతలలో శివునిగాని, విష్ణునిగాని, ఇతరభూతములలో
బ్రాహ్మణునిగాని, తదితరులనుగాని, ఒకప్పుడును ఒకానొకనినైన
నుద్దేశించి ఏకార్యము నపేక్షించియు, కర్మ చేయవలసినపని లేదు.
ఇహైవ తే - జితస్సర్గో - ఏషాం సామ్యే స్థితం మనః - (ఎవరి
యొక్కమనస్సుసమానస్థితియందుండునో ఆబ్రహ్మవేత్తలచేత నీశరీర
మందుండియే స్వర్గాదిలోకములు జయింపఁ బడుచున్నవి. ఈవచనా
నుసారముగా విద్వాంసుడీశరీరమందే నిత్యమును విచ్ఛిత్తి లేని బ్రహ్మ
నిష్ఠచేత నుత్తరజన్మోత్పాదితమగు యజ్ఞానమును నాయజ్ఞానకార్యము
లగు ఆగామిసంచితకర్మలను నశింపఁజేసి, తా నీశరీరసంబంధము లేని

వాఁడై యుండుటవలన ముక్తుఁడైన బ్రహ్మవేత్తకు ముక్తిని గురించి యేప్రతిబంధమును లేదు. హరిహరాదిదేవతలు మిథ్యాభూతు లగుటవలన వారి నారాధించుటయు సంభవించదు. అధ్యాత్మికోపద్రవములు శరీరసంరక్షణములు ప్రారబ్ధాధీనములగుటవలన పురుషప్రయత్న మేమియు నుపయోగించదు గనుక బ్రాహ్మణాదుల నాశ్రయించఁ బనిలేదు. అందువలన బ్రహ్మవేత్త కొంచెమైనను కర్మచేయవలసినపని లేదు. అట్లు కర్మ చేయుచుండెనేని అతను బ్రహ్మవేత్త కాడని యెంచదగినది

శ్లో॥ జ్ఞానామృతస్య తృప్తస్య కృతకృత్యస్య యోగినః। నైవాస్తి
కించిత్కర్తవ్యం అస్తిచేన్న స తత్వవిత్ ॥

(జ్ఞానామృతముచేత దృప్తుఁడై కృతకృత్యుఁడగు యోగి చేయఁదగినకర్మ ఏదియు లేదు. కర్మగలిగిననతఁడు బ్రహ్మవేత్తయే గాడు. అనెడి శ్రుతి బ్రహ్మవేత్తకు కర్మ గలుగదని స్పష్టముగా జెప్పుచున్నది.

అవ॥ ఆత్మారాముఁడై యోగారూఢతచే ముక్తుఁడై యున్న యతికి కర్మ చేయవలసినపని లేదు, ఆరురుక్షువగు ముముక్షువునకు కర్మ చేయఁ దగినదని బోధించుటకుగాను చెప్పుచున్నాఁడు. తస్మాదతి -

శ్లో॥ తస్మా దసక్తస్సతతం కార్యం కర్మ సమాచర
అసక్తో హ్యాచరన్ కర్మ పర మాప్నోతి పూరుషః ॥ 19

టీ॥ తస్మాత్ - ఆహేతువువలన, సతతం - ఎల్లపుడును, అస్సక్తః, ఫలాభిసంధిలేనివాఁడవై, కార్యం - చేయదగిన, కర్మ - కర్మను, సమాచర - ఆచరించుము. అసక్తః - ఫలముకోరని, పూరుషః - పురుషుఁడు, పరం - పరమాత్మస్వరూపమును, ఆప్నోతి - పొందుచున్నాఁడు.

భా॥ ఏకారణముచేతనైనను ముముక్షువగు పురుషుఁ డేవిషయమందును ఫలభిసంధి లేనివాఁడై వేదవిహితకర్మానుష్ఠానము చేయుచు పరమపురుషార్థమగు మోక్షము నొందునో, అనగా ఆత్మరతుఁడగు

విద్వాంసు డెట్లీజన్మమందును జన్మాన్తరములందును, వైదికకర్మాను ష్ఠానపరుడై చిత్తశుద్ధిద్వారా జ్ఞాన మార్జించి మోక్షమును పొందునో, అట్లె కర్మమార్గమందుండెడి యితరుడును కర్మను జేయుచు క్రమముగ జ్ఞానియై ముక్తుడగును. గాన నీవును ముముక్షువై ఫలాభిసంధిరహితమగు నిత్యనైమిత్తికాది కర్మలాచరించఁదగినది. కర్మానుష్ఠానము శ్రద్ధాభక్తులతో యీశ్వరార్పణముగా చక్కగా నాచరింపుము. కర్మానుష్ఠానముననే చిత్తశుద్ధి గలవాడవై, జ్ఞానమును మోక్షమును పొందగలవు. జ్ఞాన ముత్పద్యతే పుంసాం క్షయా త్పాపస్య కర్మణః - పాపకర్మ క్షయమువలన పురుషునకు జ్ఞానము పుట్టుచున్నది. ఈ మొదలగువాక్యములవలన ధర్మానుష్ఠానమువలననే పాపక్షయ మగును. పాపక్షయమున జ్ఞానము గలుగును. పాపక్షయమున మోక్షము సిద్ధించునని చెప్పబడుచున్నది.

అవ॥ భగవంతుడు ఆత్మతత్వము ప్రత్యక్షముఁగాని ముముక్షువు ముఖ్యముగా కర్మనాచరించవలె నని చెప్పి పెద్దలయాచారమును గూడ నిందుకు ప్రబలప్రమాణముగా జూపించుచున్నాడు.

శ్లో॥ కర్మణైవహి సంసిద్ధి మాస్థితా జనకాదయః
లోకసంగ్రహ మేవాపి సమ్పశ్యన్ కర్తుమర్హసి॥ 20

టీ॥ జనకాదయః - జనకుడు మొదలగువారు, కర్మణైవ-కర్మచేతనే, సంసిద్ధిం - మోక్షసిద్ధిని, ఆస్థితాహి - పొందినవారైరిగదా, లోకసంగ్రహమేవ - లోకానుగ్రహమునే, సంపశ్యన్నపి, - బాగుగాజూచియు, కర్తుం - కర్మచేయుటకు, అర్హసి - తగుచున్నావు.

భా॥ జనకుఁడు, అశ్వపతి, భగీరథుడు మొదలగు క్షత్రియులు శ్రౌతస్మార్తానురూపమగు కర్మలచేతనే చిత్తశుద్దిని సంపాదించి జ్ఞానులై ముక్తినిజెంది, కృతార్థులైరిగదా! నీవును గూడ వారివలె కర్మానుష్ఠానపరుఁడవై తద్వారా చిత్తశుద్ధియు అనంతరము మోక్ష

మును పొంది సుఖించుము. (అర్థాంతరము) జనకాదులు దార్ఢ్యమైన జ్ఞానయోగనిష్ఠచే ముక్తులయ్యు లోకానుగ్రహార్థము (మూఢులందరింపజేయుటకొఱకు) కర్మఁజేయుచునే యుండిరి. ఆరూఢజ్ఞానులగు జనకాదులే కర్మాచరణులై యుండ అజ్ఞానివి ఆరురుక్షువ స్తయుందుండి మోక్షార్థివైనమాత్రమున నీకు కర్మచేయదగినదనిగాక మరేమి చెప్పదగినది. ముఖ్యముగా కర్మయే చేయఁదగినదని యభిప్రాయము. ఇట్లు ఆత్మజ్ఞానము లేని ఆరురుక్షువగు ముముక్షువుకు ముఖ్యముగా కర్మ చేయదగినదని నిర్ణయించి ముఖ్యాధికారియగు పురుషుడు లోకహితార్థము కర్మ చేయదగినదని బోధించుటకు జనకాదుల దృష్టాంతరముగా జూపి నీకట్టిఅధికారసంపద గలిగినను గలుగనీ జనకాదులవలె కర్మ చేయఁదగినదే. మహాపురుషులగువారు కర్మనాచరించినగదా కర్మశాస్త్రమునకు ప్రమాణము. కర్మకు యుక్తముత్వము, అజ్ఞానజనతరణాధారము, పరంపరానుగతకర్మానుష్ఠానప్రచార గౌరవమును సిద్ధించును. అందువలననే ముక్తులైన మహానుభావులుఁగూడ కర్మ చేయదగినదని యభిప్రాయముతో చెప్పుచున్నాడు. లోకసంగ్రహమితి- పామరజనులకు సత్కర్మానుష్ఠానమార్గముఁ జూపి స్వేచ్ఛాచారవిహారాదులచే జెడిన మోహాంధకార నిమగ్నులగులోకు లీకర్మమార్గమునగాని వేరయుపాయమున దరించరు. అట్టివారిని దరింపచేయుటయే లోకసంగ్రహము. ఈలాటి ప్రయోజనమును జూచుచు నాచే జేయబడినకర్మ లోకానుగ్రహార్థమగుచున్నదని తెలిసియును నీవు కర్మచేయదగుదువు.

అ॥ నేను చేయుకర్మ లోకోపకారమెట్లగు ననుశంకయందు చెప్పుచున్నాడు. యద్యదితి-

శ్లో॥ యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః
సయత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే॥ 21

టీక॥ శ్రేష్ఠః - ఉత్తముడు, యద్యత్ - ఏదియేది, ఆచరతి - చేయుచున్నాడో, ఇతరే - ఇతరులైన, జనాః - జనులు, తత్తదేవ - దానిదానినే (చేయుదురు) సః - ఆ (శ్రేష్ఠుండు) యత్ - దేనిని, ప్రమాణం - ప్రమాణమునుగా, కురుతే - చేయునో, లోకః - లోకులు, తత్ - ఆప్రమాణమునే, అనువర్తతే - అనుసరించును.

భా॥ వేదశాస్త్రము చదువుట, చెప్పుట, అర్థము దెలిసికొనుట, ఇతరులకు బోధించుట, వేదవిదితకర్మలాచరించుట, ఇతరుల నాచరింపఁజేయుట, కులశీలాదిమహాత్త్వము మొదలగు నుత్తమధర్మములుగల ద్విజుడు శ్రౌతస్మార్తాదికర్మలుగాని లేక ఇతరకర్మలలో నేదేని నియమముగా నాచరించునో ముముక్షువగు నితరుడును శాస్త్రమును శాస్త్రోక్తకర్మలను స్వయముగా తెలియనివాడగుటవలన శ్రేష్ఠు డాచరించు నా యాకర్మనే ఆచరించును. మరియు శ్రేష్ఠుడు ఏయేశాస్త్రమును ప్రమాణమని నిరూపించుచు వ్యవహరించునో మూఢలోకమంతయు నాప్రమాణశాస్త్రమునే ప్రబలప్రమాణముగా నాచరించును. పామరుడు శ్రేష్ఠులగు పండితుల నాశ్రయించి యుండునని అర్థము. ఇందువలన శ్రేష్ఠుడు కృతార్థుడైనను లోకహితమునకై కర్మ చేయదగినదే నని సిద్ధించినది.

అ॥ ఓయి! కర్మవలన కొంచెమేనియు సంపాదించదగిన దేదియు లేనట్టి కృతార్థుడైన మహాత్ముడు లోకసంగ్రహమునకై కర్మచేయుచున్న ట్లెక్కడను కనుపించుటలేదను నాశంకయందు భగవంతుడీవిషయములో నేనే దృష్టాంతమని చెప్పుచున్నాడు. నమేపార్థేతి-

శ్లో॥ న మే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన
నానవాప్తమవాప్తవ్యం వర్తఏవచకర్మణి॥ 22

టీ॥ హేపార్థ - ఓయి యర్జునుఁడా, మే - నాకు, త్రిషు - మూడైన, లోకేషు - లోకములందు, కర్తవ్యం - చేయదగినది, నానవాప్తం - ఇంతకుముందులభించినది, అవాప్తవ్యం - ముందులభించదగినది, కించన - కొంచెమేనియు, న - లేదుగాని, కర్మణి - కర్మానుష్ఠానమందు, వర్తఏవ - ఉండినవాడనే.

భా॥ ఓయి అర్జునా! షడ్గుణైశ్వర్యసంపన్నుఁడను, సర్వకామరహితుఁడను, సర్వేశ్వరుడనైననాకు కొంచెమైనను చేయదగినది, పొందదగినది, భూతభవిష్యద్వర్తమానములందేదియు కర్మచే పొందదగిన వస్త్వంతరలేశము త్రిభువనములందును లేదని యర్థము. గృహమందుగల ద్రవ్యసముదాయమంతయు గృహాధిపతి కెట్లులభించుచున్నదియగుచున్నదో యట్లే బ్రహ్మాండాధిపతినగునాకు బ్రహ్మాండాంతర్గతములగు పదార్థములన్నియు లబ్ధములయినవే యగుచున్నవి. ఇట్లు మహాభాగ్యమగు జ్ఞానవైరాగ్య సమృద్ధిగలవాఁడనయ్యును లోకానుగ్రహార్థమేనును కర్మయందే యున్నాఁడను. లౌకికవైదికకర్మలందు నేను ప్రవర్తించుచుండుట మీకందరకు ప్రత్యక్షసిద్ధమైనదేగదా యను ప్రసిద్ధిని సూచించుటకుగాను హి- యనుపదము చెప్పఁబడినది.

అ॥ ఓయి! సర్వేశ్వరుడవగునీకు లోకానుగ్రహము కొఱకు కర్మచేయకున్నను వచ్చెడి అనర్థమేమియు లేదుగదా నీవు కర్మచేయుట వ్యర్థమను నాశంకయుం డిట్లుచెప్పుచున్నాఁడు. అశ్రేష్ఠశ్రేష్ఠానుసారి (శ్రేష్ఠుడుగానివాడు శ్రేష్ఠుననుసరించును) అను న్యాయప్రకారము శ్రీకృష్ణపరమాత్మ సర్వజ్ఞుడని అందరు నన్నే యనుసరించువారగుదురు. నేనే కర్మజేయకున్న నందరూరకుందు రందువలన లోకమునకు నాశమేర్పడును గాన నేను కర్మ చేయవలసినదేయను అభిప్రాయముతో జెప్పుచున్నాఁడు. యదీతి-

శ్లో॥ యది హ్యహం న వర్తేయం జాతు కర్మణ్యతంద్రితః
మమ వర్త్మానువర్తన్తే మనుష్యాః పార్థ సర్వశః॥ 23

టీ॥ అహం - నేను, అతంద్రితః - ప్రమాదములేనివాడనై, కర్మణి - విహితకర్మయందు జాతు - ఒకప్పుడును, నవర్తేయం- ఉండనియెడల, సర్వశః - సమస్తమైన, మనుష్యాః - మనుష్యులు, హే పార్థ - ఓయిఅర్జునుడా, మమ - నాయొక్క, వర్త్మ - మార్గమును, అనువర్తతే - అనుసరించుచున్నవారగుదురు.

భా॥ నేను కృతార్థుడననిగాని లేక కర్మవలన సాధించదగినదేదియు లేదనిగాని మంత్రతంత్రప్రయోగాదులందు ప్రమాదము లేనివాడనై యాశాస్త్రవిహితకర్మయం దనుష్ఠానపరుడనై యుండనియెడల కర్మ చేయకుండుననుం జూచి సమస్తమైన ప్రజలును కర్మ చేయ కూరకుందురు. అనగా అశ్రేష్ఠుడు శ్రేష్ఠుననుసరించు ననునియమమును బట్టి సమస్తజనము 'ఇతను సర్వజ్ఞుడగు భగవంతుండితని ప్రవర్తనమే ప్రమాణము. ఇతని నాశ్రయించుట శ్రేష్ఠతమ' మను జ్ఞానముతో నామార్గము ననుసరించుచున్నవారు. గనుక నేనే కర్మ చేయక మానుకొనినయెడల వారును మానుకొందురని యభిప్రాయము.

అవ॥ ఓయి! ఆజనులుగూడ కర్మ నొదలినచో యనర్థమేమనుశంకయందు చెప్పుచున్నాడు. ఉత్సీదేతి॥

శ్లో॥ ఉత్సీదేయు రిమే లోకా నకుర్యాం కర్మ చే దహమ్॥
సఙ్కరస్య చ కర్తా స్యా ముపహన్యా మిమాః ప్రజాః॥ 24

టీ॥ అహం - నేను, కర్మ - కర్మను, నకుర్యాంచేత్ - చేయనియెడల, ఇమే - ఈ, లోకాః - లోకములు, ఉత్సీదేయుః - క్షీణించును. సంకరస్య - సాంకర్యమునకు, కర్తా - కర్తను, స్యాం - అగు

దును. ఇమాః - ఈప్రజలను, ఉపహన్యాం - నశింపఁజేసిన వాడనగు దును.

భా॥ అందరు కర్మమువదలినచో, అన్నాద్భవంతి భూతాని- అన్నమువలన సమస్తభూతములగుచున్నవి. అని చెప్పిడి ప్రక్రియప్రకారము హవిర్భాగాదులు లేనియెడల దేవతలు క్షీణింతురు. వర్షాదులు లేకునికి మనుష్యాదులకు పుట్టుకయే లేకపోవుట, పుట్టినవారికినాశముగల్గుటయు తటస్థించును. ఇంతమాత్రమే కాదు. వర్ణసాంకర్యమునుగూడ సంభవించు నని చెప్పుచున్నాడు. సంకరస్యేతి- నేను కృతకృత్యుఁడనైతి ననే యభిప్రాయముతో లోకస్థితిసాధకమైన వైదిక కర్మాచరణము లేకుండినచో సాంకర్యసంపాదకుఁడ నగుదును. ఆయా వర్ణములను, జాతులను వేరుచేయునట్టి కర్మానుష్ఠానము లేనియెడల నందరేకరీతిగా నుండుటచే వర్ణములన్నియు సంకీర్ణము లగును. ఆవర్ణసాంకర్యమునకు కర్తను నేనే గావలసినచ్చును ఇట్లు వర్ణసాంకర్యమును సంపాదించి ప్రజలనందరిని దుర్గతి నొందించుటకు కర్తనగుదును సద్గతిసాధనమగు సత్కర్మానుష్ఠానము లేకపోవుటచే ప్రజలందరు నరకమును పొందినవారగుదురు.

అందువలన నాకును, నీకును, ఆత్మజ్ఞానులగు ఇతరులకును లోకహితముకై సత్కర్మానుష్ఠానము చేయదగిన దనిసిద్ధించినది.

అవ॥ అయితే లోకహితమునకు సత్కర్మయందుప్రవృత్తి గలిగిన విద్వాంసు డెట్లు కర్మ నాచరించవలెనను శంకయందుఁ జెప్పుచున్నాడు. సక్తాయితి—

శ్లో॥ సక్తాః కర్మణ్యవిద్వాంసో యథా కుర్వంతి భారత ।
కుర్యా ద్విద్వాం స్తథాఽసక్త శ్చికీర్షు ర్లోకసఙ్గ్రహమ్॥ 25

టీ. హేభారత—ఓయిఅర్జునుఁడా, అవిద్వాంసః—అజ్ఞానులు, కర్మణి —కర్మయందు, సక్తాః—ఆసక్తిగలవారలై, యథా—ఎ

ప్రకారము, కుర్వన్తి—చేయుచున్నారో, విద్వాన్—విద్వాంసుఁడును, తథా—ఆప్రకారమే, అసక్తః—ఆసక్తిలేనివాడయ్యె, లోకసంగ్రహం—లోకహితమును, చికీర్షుః—చేయనిచ్ఛగలవాడగుచు, కుర్యాత్—కర్మచేయవలెను.

భా. మూఢులు కర్మజనితఫలములందును, స్వర్గపుత్రధనాదులందును ఆసక్తిగలవారలై శ్రద్ధాభక్తులతో నియమబద్ధులై యెట్లు శాస్త్రవిహితమైన కర్మ నాచరింతురో ఆరీతినే లోకసంగ్రహమును జేయఁగోరుచున్న బ్రహ్మవేత్తయగు విద్వాంసుడు అధికారకపురుషుడును, స్వయంకర్తృత్వాభిమానరహితుడునయి కర్మ చేయును. ఇట్లు చేయువాడు స్వయము తీర్ణుడై పరులదరింపజేయునని యభిప్రాయము. అజ్ఞునకు ప్రాజ్ఞునకును నియమముగా కర్మచేయుట సమానమైనదే గాని, కర్తృత్వాభినివేశము లేకుండుటయు, ఫలాపేక్షరహితమును, హర్షవిషాదాదులు లేకుండుటయు మొదలగు ధర్మములుమాత్రము వారికి వైలక్షణమును సంపాదించుచున్నవి—

శ్లో॥ నబుద్ధిభేదం జనయే దజ్ఞానాం కర్మసఙ్గినామ్॥
జోషయే త్సర్వకర్మాణి విద్వాన్ యుక్త స్సమాచరన్॥ 26

(టీక) విద్వాన్ - బ్రహ్మవిదుడు, కర్మసంగినాం—కర్మయందాసక్తిగల, అజ్ఞానాం - అజ్ఞులకు, బుద్ధిభేదం - బుద్ధిచాంచల్యమును, నజనయేత్ - పుట్టించగూడదు, యుక్తః - జ్ఞానయోగనిష్ఠుడై, సమాచరన్ - కర్మల చక్కగా నాచరించువాడగుచు, సర్వకర్మాణి - సమస్తకర్మములను గూర్చి - జోషయేత్ - సంతోషముగలుగునట్లాచరించవలయును.

భా. మరియు, బ్రహ్మవేత్తయను విద్వాంసుడు దేహేంద్రియాదులందలి తాదాత్మ్యబుద్ధి లేనివాడై కాలోచితముగా సత్కర్మలాచరించుచు ఫలకాంక్షచే నియమముగా కర్మ లాచరించునట్టియు

దేహేంద్రియాదులచే చేయబడుకర్మకు తానే కర్తనని యభిమానము గల మూఢులకు బుద్ధిభేదము, అనగా, జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత (స్వర్గమును గోరువాడు జ్యోతిష్టోమము చేయదగినది) ఈమొదలగు వాక్యములంబట్టి నేను జ్యోతిష్టోమము జేసి స్వర్గసుఖ మనుభవించెద ననుకోరికలు గలబుద్ధి చలన మగును. కర్మలు కామనయా చేయజనదు. స్వర్గఫలాదు లనిత్యములు. కర్మ చేయువాడు ఇతరప్రక్రియలంతయు మిధ్య (అబద్ధము) అనురీతి బోధచేత నాయజ్ఞానుల యొక్క బుద్ధికి వికలత్వము కలుగ జేయుగూడదు. అక్షయం హ వై చాతుర్మాస్యయాజనః—(చాతుర్మాస్యయాగముఁ జేయువానికి అక్షయమైన ఫలము లభించును. పశ్యతి పుత్రం పశ్యతి పౌత్రం (పుత్రుని జూచును. మనుమనిఁ జూచును) ఈవిధము లగు వాక్యములచే సమస్తకర్మలందును ప్రీతినిఁ బుట్టించి, ఆకర్మాచరణ కనువగుకోరికల వారికి గలుగ జేయువలెను.

అ. మూఢు లెప్పటికి కర్మ చేయదగినదిగాని, పండితులగు బ్రహ్మవేత్తలు కర్మ చేయుటనవసర మని, సూచించుటకుగాను, అజ్ఞానాంకర్మసంగినా మని చెప్పఁబడినది. ఇప్పుడు కర్మసంగి యెటువంటివాడో వానిని విస్పష్టముగఁ జెప్పుచున్నాడు—ప్రకృతేరితి.

శ్లో॥ ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః ।
అహంకారవిమూఢాత్మా కర్తాహ మితి మన్యతే. 27

టీ. ప్రకృతేః - మాయయొక్క, గుణైః, - దేహేంద్రియాదులచేత, క్రియమాణాని - చేయఁబడెడి, సర్వశః - సమస్తములైన, కర్మాణి - కర్మలను గూర్చి, అహంకారవిమూఢాత్మా అహంకార - అహంకారముచేత, విమూఢ - వివేకములేని, ఆత్మా - మనస్సుగలవాఁడు, అహం - నేను, కర్తా - కర్తను, ఇతి - అని ఈవిధముగా, మన్యతే - తలచుచున్నాఁడు.

భా॥ ప్రకృతియనగా మాయ ఆమాయ సత్వాదిగుణముల ద్వారా ఆకాశాది మహాభూత స్వరూపముగా పరిణమించును. ఆప్రకృతియొక్క-కార్యములైన దేహేంద్రియాదులచేతనే యల్లప్పుడు చేయఁబడునట్టియు, ఆత్మస్వరూపముచే నెల్లప్పుడుఁ జేయబడనట్టియు, సమస్తములైన కర్మలనుగూర్చి అజ్ఞుడు. అవిద్యచే దేహేంద్రియాదులందునే ననుసభిరూపముతో విపరీతగ్రహణము గలమనస్సు గలవాడై, లేక దేహేంద్రియాదులయందు నే ననుభ్రాంతితో మోహితుడై, నేను ద్రష్టను, శ్రోతను, నే నాఘ్రాణించువాడను, రుచిచూచువాఁడను, తలచువాడను, తెలిసికొనువాఁడను, కర్తను, భోక్తను, అని. యుపాధిసంబంధ విశేషములవలన గలిగిన మిథ్యావృత్తులకు తాను విషయుడైనట్లు తలచువాఁడు. లేక, దేహేంద్రియాదులయందు తానేనను తాదాత్మ్యబుద్ధిచేత విమోహితుడై స్వస్వరూపమును గుర్తెరుంగక యుండువాడు అహంకార విమూఢాత్మా డనఁబడును. అట్టివాడు నేనే కర్తనని దలచుచుండును. అనగా, దృష్టాదృష్టములగు ప్రారబ్ధకర్మలవలన దేహేంద్రియాదులచే జేయఁబడు సమస్తకర్మలకు తానే కర్తననుకొని నాచే పాపము చేయబడినది, పుణ్యము సంపాదించఁబడినదని తలఁచుచు ఆయాపుణ్య పాపకర్మలకు కర్త తానని దెలిసికొనువాడని యభిప్రాయము. "విద్వానుక్తస్సమాచరన్" అని విద్వాంసున కేదేహేంద్రియాది సంబంధాభావదర్శనము చెప్పఁబడినదో దాని నీ శ్లోకముచే జెప్పుచున్నాఁడు—తత్వవిదితి.

శ్లో॥ తత్వవిత్తు మహాబాహో గుణకర్మవిభాగయోః
గుణాగుణేషు వర్తంత ఇతి మత్వాన సజ్జతే॥ 28

టీ. హే మహాభాహో - ఓఅర్జునుడా, గుణకర్మవిభాగయోః- గుణకర్మవిభాగములయొక్క-, తత్వవిత్ - యదార్థమును తెలిసిన విద్వాంసుఁడు, గుణాః - చక్షురాదింద్రియములు, గుణేషు - రూపా

దివిషయములందు, వర్తంతే - ఉంటున్నవి, ఇతి - ఇట్లని, మత్వా - తలచి, నసజ్జతే - సంబంధముగలవాడుగాడు.

భా॥ గుణాదులనగా చక్షురాది, వాగాది, ఇంద్రియములు, మనోబుద్ధులు నగును. వాటిలో చక్షుశ్శ్రోత్రాదీంద్రియములకే దర్శనశ్రవణాది కర్మ వాగాదింద్రియములకే వదనాదికర్మ బుద్ధికి అహంకరణక్రియ, మనస్సుకు సంకల్పక్రియ, ఆత్మకుమాత్ర మసంగచిద్రూపముగా నుండుటయే. ఇట్లు గుణవిభాగమును, కర్మవిభాగమును, ఆత్మతత్వమును, చక్కగా దెలిసిన తత్వవిదుడగు విద్వాంసుడుమాత్రమే. సమస్త కర్మలలోను చక్షురాదీంద్రియములు రూపాదివిషయములందు ప్రవర్తించుచున్నవి. వాగాది కర్మేంద్రియములు వదనాదివిషయములందు ప్రవర్తించుచున్నవి. బుద్ధియే పనులయందు నేను కర్తనని వ్యవహరించుచున్నది. నేను వినేవాడను గాను; చూచేవాడను గాను; పలికేవాడ గాను; నే నేమియుం జేయుటలేదు; వెళ్లుటలేదు; మరేమంటే:- కూటస్థాసంగచిద్రూపస్వరూపముగా నెల్లప్పుడు దాసీనుడనై యూరకుండుటయె. నాస్వరూప మని నిశ్చయించి ఆ ఇంద్రియవ్యాపారములతో సంబంధించువాడు గాడు. దేహేంద్రియాదులయందహం, మమ, యనువ్యాపారము గలవాడు గాడని యభిప్రాయము.

అ॥ ఈరీతిగా దేహేంద్రియాదులచేతఁ జేయఁబడు కర్మలయందుఁ తనకు కర్తృత్వము గలదని తలచు అజ్ఞులైన. కర్మఠులకు విద్వాంసుడగు పురుషు డాకర్మఠుని యేప్రమాదముచేతనైనను కర్మనుండి చలింప జేయగూడదని చెప్పి దానినే దృఢముజేసి చెప్పుచున్నాడు--

ప్రకృతేరితి—

శ్లో॥ ప్రకృతే ర్గుణసమ్మూఢాః సజ్జంతే గుణకర్మసు।
తానకృత్స్నవిదో మన్దాన్ కృత్స్నవిన్న విచాలయేత్॥ 29

టీ॥ ప్రకృతేః - ప్రకృతియొక్క, గుణసమ్మూఢాః - దేహేం ద్రియాదులయందు నాది నేనను అభిమానముగల అజ్ఞులు, గుణకర్మ సు - ఇంద్రియకార్యములైన దర్శనశ్రవణాది కర్మలందు, సజ్జతే - అభినివేశము గలిగియుందురు, అకృత్స్నవిదః - బ్రహ్మవిదులుగానట్టి, తాన్ - ఆ, మందాన్ - మూఢులను, కృత్స్నవిత్ - బ్రహ్మవిదుడు, నవిచాలయేత్ - చెలింపఁజేయగూడదు.

భా॥ కర్మఠులకు విద్వాంసులకుఁ గలభేదమును జూపింపబడు చున్నది. "ప్రకృతేర్గుణ సమ్మూఢా" అని ప్రకృతియనగా వెనుక చెప్పఁబడిన మాయ. ఆమాయకార్యములగు దేహేంద్రియాదులం దహంబుద్ధిచే తాదాత్మ్యము నొందియున్న పామరులు శ్రోత్రవాగాదీంద్రియములచే జేయఁబడు కర్మలందు శ్రవణదర్శన వచనాదులందు నేను శ్రోతను, ద్రష్టను, వక్తను, దాతను, కర్తను, భోక్తను- య నెడి అభిమానము గలవారలగుచున్నారు. బ్రహ్మవిదులుగానట్టి యీ యజ్ఞానులను వెనుక జెప్పిన లక్షణములుగల బ్రహ్మవేత్త యెప్పుడైనను గోరికతో కర్మ చేయగూడదనిగాని, కర్మఫలము నిత్యమైనది గాదనిగాని, కర్తృత్వాదులబద్ధమైన వనిగాని నీవు బహ్మస్వరూపుడవు నీకు చేయఁదగిన దేమియు లేదనిగాని, చెప్పి వారిబుద్ధికి వైకల్యమును గలుగజేయగూడదు. మరేమంటే మూఢులు చేయుకర్మలను స్తుతించి హితవు గలిగించి వారిని కర్మలందే చక్కని ప్రవర్తన గలవారలుగా జేయవలెను.

అ॥ ఇట్లు అధికారపురుషులగు జ్ఞానులకుగూడ లోకానుగ్రహార్థమైన కర్మ చేయఁదగినదని లోకసంగ్రహముఁ జేయువాఁ డీరీతివర్తించవలయునని యుపదేశించి ఇప్పుడిపు లోకసంగ్రహదృష్టితోనైనను కర్మ చేయుమని చెప్పుచున్నాడు- మయీతి——

శ్లో॥ మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మచేతసా।
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగతజ్వరః॥ 30

టీ. అధ్యాత్మచేతసా - బ్రహ్మదృష్టిచేత, సర్వాణి - సమస్తములైన, కర్మాణి - కర్మలను, మయి - నాయందు, సన్న్యస్య - ఉంచి, నిరాశీః - కోరికలేనివాడవై, నిర్మమః - మమకారములేనివాడవై, విగతజ్వరః భూత్వా - పరితాపములేనివాడవై, యుధ్యస్వ - యుద్ధముచేయుము.

భా॥ లోకసంగ్రహము చేయువాడగు ఆత్మవేత్త ఇదం సర్వం, యదయమాత్మా (ఇదంతయు ఈ యాత్మస్వరూపమే) యను శ్రుత్యర్థానుసారము ఆత్మతత్త్వజ్ఞానము బ్రహ్మార్పణం బ్రహ్మహవిః అనిచెప్పబోవురీతిగ నంతయు బ్రహ్మస్వరూపమనుదృష్టితో నిత్యనైమిత్తికాది రూపములగు సర్వకర్మలను సర్వస్వరూపుడనగు నాయందు సర్వము బ్రహ్మమే నని లయింపజేసి యుద్ధమునకు ఫలమగు రాజ్యాదుల నపేక్ష వదలి భ్రాంత్యాదులు వధించబడుచుండ మమకారము లేనివాడవై వీరంత నావారు, నాచే జంపబడుచున్నారను పరితాప మేదిగలదో దానిని పోగొట్టుకొన్నవాడవై లోకానుగ్రహార్థముగు వీయుద్ధకర్మ నాచరించుమని యర్థము ఇచ్చట నీయభిప్రాయముగలదు. కనబడు ప్రపంచమంతయు, నేనునుగూడ బ్రహ్మస్వరూపమే గాని, వేరుగాదని, జీవబ్రహ్మైక్య సాక్షాత్కారము ప్రతిబంధరహితముగా పొందియున్న ప్రబ్రహ్మజ్ఞానియైన యధికారిపురుషుడు నైన చెప్పినట్లు లోకహితమునకై కర్మచేయునో అతను జీవన్ముక్తుడగుటవలన నితరుల దరింపజేయుటయే ప్రయోజనముగా గలవాడగును. ఇక పరోక్షబ్రహ్మజ్ఞానముగలపురుషుడు నాయాత్మ, దేహాదుల జూచునదగుటవలన నితరోపాధులకును నాయుపాధికిని వేరైనదే యనుయుక్తితో దేహాదులకన్న తాను వేరని, బాగా తెలియుటచే కర్తృత్వభోక్తృత్వాదులు నాకు లేవనుబుద్ధిచే

శ్రు॥ మాయామాత్రమిదం ద్వైతం (అనేకవిధ పదార్థము లేనిదే) అను శ్రుతిబలమువలన నీ పరిదృశ్యమాన పదార్థమంతయు నింద్రజాలమున నేర్పడిన వస్తువులవలె అబద్ధమైనదేయను వృత్తితోడను కర్త, కార్యము, కరణము అబద్ధమునియు కర్తృత్వాదులు మిథ్యగా దలచుచు దేనియందు నపేక్ష లేనివాడై (మమత్వాద్యభిమానము లేక కేవల లోకహితార్థమే కర్మ నాచరించుచుండును. అందువలన చిత్తశుద్ధియు జ్ఞానోత్పత్తియు, మోక్షసిద్ధియు గలుగును. ఈవిధమగు ఆచరణగల పురుషుడు లోకోపకారమునకే కర్మ చేయుటవలన తాను తరించి ఇతరుల దరింపజేయుట యను రెండు నుపపన్నము లగును. ఆత్మజ్ఞానము లేనిపురుషుడుమాత్రము పరిగ్రహములందు మమకారము లేనివాడై ఫలాభిసంధి రహితముగు శ్రౌతస్మార్తాది సర్వకర్మలను యీశ్వరార్పణబుద్ధితో తనకొరకయి చేయందగినది. అందువలన క్రమముగా చిత్తశుద్ధి, తద్వారజ్ఞానము మోక్షమునుగూడ సిద్ధించునని భగవదభిప్రాయము.

అ॥ నకర్మణా మనారంభాత్ అను శ్లోకము మొదలు యింతవరకును ముముక్షువగువాడు మోక్షమునకై ఈశ్వరార్పణముగా తప్పక కర్మ చేయవలయునని చెప్పి ఇదియే సాక్షిష్టమయినపని. (ఈ ప్రకారము నాసమ్మతము ననుసరించి చేయువారు ముక్తులగుదురు ఇట్లు ఎవరాచరించరో వారు నశింతురని నియమించుచున్నాడు- యేమే మతేతి—

శ్లో॥ యేమేమతమిదంనిత్యమనుతిష్ఠంతిమానవాః।
శ్రద్ధావంతోఽనసూయంతో ముచ్యంతేతేఽపికర్మభిః॥ 31

టీ. యేమానవాః - ఏమనుష్యులు, మే - నాయొక్క, ఇదం మతం - ఈయభిప్రాయమును, శ్రద్ధావంతః - విశ్వాసముగలవారును, అనసూయంతః - నాయందు దసూయలేనివారునయి, నిత్యం—అనుతి

ష్ఠన్తి - ఎల్లప్పుడు అనుసరింతురో, తేఽపి - వారును, కర్మభిః - పుణ్యాపాపకర్మములచే, ముచ్యన్తే - విడువబడుచున్నారు.

భా॥ వివేకవంతులగు బ్రాహ్మణాది మనుష్యులు ఈ చెప్పఁబడిన పరమేశ్వరుడనగు నాయొక్క శాసనమును అసూయ లేనివారై జగద్గురుడనగు నాయందు గుణదూషణ లేనివారై శ్రద్ధాభక్తిగలవారై ఎవరు నడచుకొందురో అనఁగా నాయాజ్ఞోల్లంఘనము జేయక సత్కర్మానుష్ఠానముఁ జేయుదురో వారు సత్వశుద్ధిచే నిర్వికారాత్మ విజ్ఞానమునొంది నానాదుఃఖహేతువగు జన్మజన్మార్జిత పుణ్యాపాపకర్మ పరంపర సంచితాదులనుండి విడివడుదురు. అపిశబ్దము జన్మపరంపరల నుండి విడివడుదురని యర్థము.

అ అట్లు గాదేని రానున్న నష్టములను జెప్పుచున్నాడు—యే త్వేతి.

శ్లో॥ యే త్వేతదభ్యసూయన్తో నానుతిష్ఠంతి మే మతమ్।
సర్వజ్ఞానవిమూఢాంస్తాన్ విద్ధి నష్టానచేతసః॥ 32

టీ॥ యేతు - యవరైతే, మే - నాయొక్క, మతం - ఇష్టమును, అభ్యసూయంతః - దూషించినవారలగుచూ, నానుతిష్ఠంతి - అనుష్ఠించరో, సర్వజ్ఞానవిమూఢాన్ - బ్రహ్మజ్ఞాన రహితులగు, తాన్ - వారిని, అచేతసః - అవివేకులునుగాన, నష్టాన్ - పుణ్యలోకములు లేనివారిగాను, విద్ధి - తెలిసికొనుము.

భా॥ అవివేకులగు బ్రాహ్మణాది మనుష్యులు దురహంకారులై పరమేశ్వరుడనగు నాచే నీచెప్పబడిన శాసనమును దూషించుచు ఆచరించరో వారలు సర్వజ్ఞాన విమూఢులునుగా (బ్రహ్మజ్ఞానరహితులునుగా) అచేతసులుగా అనగా కర్మచేయుట కనేక సాధనములు గావలెను. కర్మ చాలకష్టమైనది. ఫలమూ గనబడదు. గనుక కర్మచేయుట కన్న సన్యాసము చాలామంచిదను విపరీతజ్ఞానముతో అవివేకులైసన్యా

సమున కష్టములగాక కర్మనిష్ఠయు లేనివారలై పుణ్యలోకప్రాప్తి దూరులై నశించువారినిగా గుర్తెరుగుము. స్వధర్మమును వదలి పరధర్మరతులగువారు తమ విపరీతబుద్ధిచేత తామే నశింతురని యభిప్రాయము.

అ॥ శాస్త్రానుసారము చేయదగిన కర్మలవదలి స్థాణువుల వలె నూరకుందుమని దలచువారెవరో యాప్రకృతి వశవర్తను లూరకుండుటెట్లు జ్ఞానులకుగూడ జయించుట అసాధ్యమైన మాయను నిగ్రహించుట అతిదుష్కరమైయుండ పరమమూఢులు మాయావశులనుటలో నేసందేహము లేదు. అట్టిమాయబద్ధు లూరకుండుటెట్లు (కార్యతేహ్యవశఃకర్మ) అని వెనుకచెప్పినదానినె కర్మయందు మూఢులను నియమించుటకుగాను దిరిగి దృఢపరచుచున్నాడు. సదృశమితి—

శ్లో॥ సదృశంచేష్టతే స్వస్యాః ప్రకృతేర్జ్ఞానవానపి।

ప్రకృతిం యాన్తిభూతాని నిగ్రహః కింకరిష్యతి॥ 33

టీ జ్ఞానవానపి - జ్ఞానవంతుడను, స్వస్యాః - తనయొక్క, ప్రకృతేః - కర్మవాసనకు, సదృశం - సమానముగా, చేష్టతే - ఆచరించును, భూతాని - భూతములు, ప్రకృతిం - కర్మవాసనలను, యాంతి - పొందుచున్నవి, నిగ్రహః - నిరోధము, కింకరిష్యతి - ఏమి చేయగలదు.

భా. ఎల్లపుడు బ్రహ్మనిష్టచే వాసనాగ్రంథుల నశింపజేసిన బ్రహ్మవిదుడును ప్రాణరక్షణార్థముగా మిగిలియున్న కర్మవాసనకు సరియగునట్లుగా ఆహారాదుల యందాచరించును. ఆప్రకృతిని నిగ్రహించుటకు శక్తుడుగాడు. శరీరముండుటకు సాధనమగు ప్రకృతి గ్రహించశక్యముగాదు. ఈరీతిగా బ్రహ్మనిష్టచే ప్రకృతినతిక్రమించ శక్తుండైనట్టి జితేంద్రియుడైన బ్రహ్మనిష్ఠుడు ప్రకృతిననుసరించవలసియుండ నిక మూఢులకు ప్రకృతిసంబంధ విషయమై వేర యేమిచెప్పదగినదని యభిప్రాయముతో చెప్పుచున్నాడు. ప్రకృతిమితి సమస్తప్రాణులును

తమతమ జాతిననుసరించి సమస్తకర్మలకును సాధనమైన రాగద్వేషాది గుణములతో గూడిన కర్మవాసనలను పొందుచున్నవి. ప్రకృత్యధీన ములై యూరకుండుటకు క్షణకాలమైనను సమర్థములుగా నేరవు. మే మేమియుఁ జేయమను తాత్కాలిక ఇంద్రియనిగ్రహము ప్రకృతిని అడ్డగించజాలదు. ఆనిగ్రహవ్యవహారము వ్యర్థమయినదే యగును.

అ. ప్రాణులందరు రాగద్వేష రూపమగు కర్మవాసనాబద్ధులైనచో నీమతము ననుసరించువారుగూడ ప్రకృతిగ్రస్తులగుటవలన కర్మయోగమందెట్లు ప్రవర్తింతురను నీయాశంకయందు రాగద్వేషములు రమ్యారమ్యములబట్టి పుట్టినవే గనుక నద్వేష్ట్యకుశలంకర్మ కుశలేనానుసజ్జతే (చెడ్డకర్మయందు ద్వేషమును మంచికర్మయందు రాగమును పొందడు) అనుశాస్త్రానుసారము ఈశ్వరారాధన రూపముగా చేయఁదగినకర్మయందు రాగద్వేషములుండవు గనుక నాశాసన మనుసరించి కర్మచేయువారికి రాగద్వేషములుండవని సూచనజేయుటకుగాను రాగద్వేషములస్థితిని వాటిని వృత్తిప్రకారమును వాటికిగల బంధకత్వమును చెప్పుచున్నాఁడు. ఇంద్రియస్యేతి—

శ్లో॥ ఇంద్రియస్యేన్ద్రియస్యార్థే రాగద్వేషౌ వ్యవస్థితౌ ।
తయోర్న వశమాగచ్ఛేత్తౌ హ్యస్య పరిపంథినౌ॥ 34

టీ. ఇంద్రియస్యేంద్రియస్య - ప్రతిఇంద్రియములయొక్కయు, అర్థే - విషయమందు, రాగద్వేషౌ - రాగద్వేషములు, వ్యవస్థితౌ - ఉంచున్నవి, తయోః - వాటియొక్క, వశం - అధీనమును, నాగచ్ఛేత్ - పొందగూడదు, అస్య - ఈ పురుషునకు, తౌ - ఆ రాగద్వేషములు, పరిపంథినౌ - ప్రతిబంధకములు, హి - కదా.

భా. శ్రోత్రాదిసమస్తేంద్రియములయొక్కయు శబ్దాది విషయములందు రాగద్వేషములు ఇష్టమైనదానియందు రాగమును అయిష్టమైనదానియందు ద్వేషమును ఈరీతిగా ప్రతివిషయమందును నియ

మముగానుండినవి. ఓయి ఇంద్రియములకు విషయములందు రాగద్వేషము లుండుగాక. దానివలని ముముక్షువునకు హాని ఏమనిన జెప్పుచున్నాడు. తౌహీతి—ఎందువలన రాగద్వేషములు ధర్మాచరణమందుండగూడదను యభిప్రాయము గలవానియొక్క మోక్షమార్గమునకు మార్గమందు దొంగలవలె మోక్షసాధనమగు ధర్మాచరణయందున్నవానిని కామక్రోధాశ్రయబలమువలన మోక్షప్రతిబంధకములగు విషయారణ్యమందు బడదోచి అందే దిరుగునట్లు జేయును. గాన వివేకవంతుడగు ముముక్షువు విషయములందాసగలవాడై రాగద్వేషములకు వశుడుగాగూడదు. రాగద్వేషరహితముగ మంచిదైనను చెడ్డదైనను స్వధర్మ (స్వకులధర్మ)మం దీశ్వరప్రీతిని గోరుచు ప్రవర్తించవలెను. ఇట్లాచరించిన నేవిఘ్నములును లేక మోక్షమొందును.

అ. ఓయి! సమస్తభూతములకును అభయదాన మొనర్చి సన్యసించవలెనని శాస్త్రముజెప్పుచున్నది. గనుక సన్యాసము దీసికొనుట మంచిదనిన నిజము. సన్యాసము శాస్త్రసమ్మతమే గాని అంతఃకరణ పరిపాకము లేనివారికి సన్యసించుట ధర్మముగాదు. అనేక జన్మార్జిత పుణ్యకర్మపరిపాకమువలన పూర్ణవైరాగ్యము గల ముముక్షువునకే సన్యాసము తగిన ధర్మము. ఇతరుని కాసన్యాసము ధర్మముకాదు. సత్కర్మాదు లాచరించి అలసట నొందినవారికి సన్యాసమే పరమ ధర్మము గాన సన్యాసము స్వధర్మముగాదు. మోక్షసాధనమును గాదని చెప్పుచున్నాడు. శ్రేయానితి—

శ్లో. శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః ॥ 35

టీ. స్వనుష్ఠితాత్ - చక్కగా యనుష్ఠించబడిన, పరధర్మాత్ - ఇతర ధర్మముకన్న, స్వధర్మః - తన ధర్మము, విగుణ+అపి - తక్కువైనదేయైనను, శ్రేయాన్ - శ్రేయస్కరము, స్వధర్మే -

తన ధర్మమందుండి, నిధనమ్ - నాశమొందుట, శ్రేయః - మంచిది, పరధర్మః - ఇతరధర్మము, భయావహః - భయమును గలుగజేయును.

భా. వర్ణాశ్రమధర్మిష్ఠులకు భగవంతుఁడు పరమోపదేశముఁ జేయుచున్నాఁడు. ముముక్షువులగువారు వినుఁడు. శాస్త్రోక్తరీతిగా పరమధర్మాచరణకంటె గుణహీనమైనదైనను బాగా ఆచరించఁబడకున్నను తన ధర్మమే తనకు మంచిది. శాస్త్రము నం దేధర్మమాచరించఁదగినదని చెప్పియున్నదో ఆ ధర్మమే పురుషునికి శ్రేయమైనది. సన్యాసి కెట్లు స్నానసంధ్యావందనాది పరకర్మలకన్న శ్రవణమననాది స్వధర్మానుష్ఠానము యుక్తమైనదో అట్లే గృహస్థునకు పరధర్మమగు సన్యాసముకన్న స్వధర్మమగు కర్మయోగమే శ్రేష్ఠమైనది. మరియు పరధర్మము లనుతరాంవదలి స్వల్పమైనను వ్యంగ్యమైనదైనను తన ధర్మమందుండి మరణము నొందుటయు శ్రేయస్కరము. అనగా స్వధర్మము స్వర్గమోక్షముల కగుగాని నరకమునకు గానేరదు. అట్లుగాక స్వధర్మమును వదలి పరధర్మమం దున్నవానికి మరణమును శ్రేయోదాయకముగాదు. ఆ మరణము భయమును గలుగఁజేయును. పరధర్మ మెంతశ్రద్ధతో నాచరించినను అది యమదూతలవలన భయమును నరకవాసమును గర్భవాసమును సంపాదించును. సంశయము లేదు.

అ. ఇంతకుముందు జననమరణాది అనర్థహేతువలగు విషయధ్యానాదులుఁ జెప్పఁబడినవయినను విశేషముగా వాని స్వరూపమును వాని యధిష్ఠానమును వాని జయించుట కుపాయమును దెలిసికొనవలయునని అర్జును డడుగుచున్నాఁడు. సంసారకారణముఁ దెలిసినచో పండితు లా యుపాయముననే సంసారమును పరిహరించ శక్తులగుదురనే యభిప్రాయముతో అర్జునుడు బలుకుచున్నాఁడు. అథేతి. అర్జున ఉవాచ అర్జునుడు పలికెను.

శ్లో॥ అథకేనప్రయుక్తోఽయం పాపంచరతిపూరుషః ।
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివనియోజితః॥ 36

టీ. అథ - అయితే, హేవార్ష్ణేయ - ఓ శ్రీకృష్ణా, అయం - ఈ, పురుషః - పురుషుఁడు, అనిచ్ఛన్నపి - కోరకుండినను, బలాత్ - బలాత్కారముగ, నియోజిత + ఇవ - నియోగించబడువానివలె, కేన - ఎవనిచె, ప్రయుక్తః - నియోగించఁబడి, పాపం - పాపమును, ఆచరతి - ఆచరించును.

భా. అథ శబ్దము ప్రశ్నార్థకము. బ్రహ్మానందామృతమునుఁ వర్షించుటవలన వృష్ణి యనగా సమ్యగ్జ్ఞానము. దానివలన దెలియబడు వాడగుటవలన పరమాత్మస్వరూపుఁడగు శ్రీకృష్ణపరమాత్మ వార్ష్ణేయుడగును. ఓ కృష్ణా! బలవంతుడగు రాజుచేతనో ఇతరులచేతనో బలాత్కారముగా నియోగించబడినవాఁడు వలె వివేకముగలవాడైనను పాపఫలమును కోరకుండినను పాప మాచరించుచున్నాఁడు. ఇట్లు పాప మాచరించుట కేబలవంతుని ప్రేరితుడై యాచరించుచున్నాఁడో చెప్పు డని యర్థము.

అ. పురుషునికి సకల కర్మాచరణ కారణము సర్వానర్థ నిధానమును కామమేనని బోధించుటకు శ్రీ భగవంతుఁడు చెప్పుచున్నాఁడు.

శ్రీ భగవానువాచ- శ్రీ భగవంతుడు ప్రత్యుత్తర మిచ్చుచున్నాఁడు.

శ్లో॥ కామఏషక్రోధఏష రజోగుణసముద్భవః
మహాశనోమహాపాప్మా విద్ధ్యేనమిహవైరిణమ్॥ 37

టీ. ఏషః - ఈపనిచేయించువాఁడు, కామః - కాముఁడు, ఏషః - వీడు, క్రోధః - క్రోధుడు, రజోగుణ సముద్భవః - రజోగుణమునకు బుట్టి మహాశనః - తృప్తినొందనివాడు, మహాపాప్మా - గొ

ప్యపాపి, ఇహ - ఈసంసారమందు, ఏనం - ఈకాముని, వైరిణః - శత్రునిగా, విద్ధి - తెలిసికొనుము.

భా. సమస్తమైనవారియొక్క సర్వవ్యాపారములకును కామమే మూలముగనుక సర్వప్రత్యక్షమని ఏష - అని ముందరున్నదానిఁవలె నిర్దేశించఁబడినది. యోగ్యాయోగ్య విచారణలేకనే పురుషుఁడు వస్తువులఁగోరునట్లు జేయుఁగాన, కామమనబడును. విషయసంబంధమైన బలవత్తరమగు ఇచ్ఛయే, ఇచట కామమని చెప్పఁబడును. పురుషునకు సంసారకారణమైన దేదిగలదో, అదే ఈకామమగును. ఈకామము దేనిచేనైనను నిరుద్ధమైనయెడల క్రోధముగా పరిణమించును. అది రజోగుణసముద్భవము. రజోగుణమనగ రంజనాత్మకమైన విషయేచ్ఛ, అదియే విషయసన్నిధానమందు కామమును బుట్టింపజేయును. గనుక, రజోగుణసముద్భవమగును. లేక క్రియాస్తురాజసీప్రాహుః॥ అను శాస్త్రమునుబట్టి రజోగుణమనగా క్రియ. దానికి కారణమగుటవలన రజోగుణసముద్భవమగును. కామమే ప్రవృత్తిలో కారణమని యర్థము. మరియు, ఇంతయని పరిమితిలేని అశనము ఉపభోగము గలది నజాతుకామః, కామానా ముపభోగినీ శామ్యతి, అను శాస్త్రరీత్యా యెప్పటికిని తృప్తిలేనిదని యర్థము. మరియు పురుషునకు మహాపాపదోషమును సంపాదించును. గనుకనే కామవేగముగలవాఁడు తోబుట్టువునుఁగూడ పొందుటయందిష్టపడును. చండాలునివద్దగూడ దానము స్వీకరించును. కృతఘ్నుఁడై గురువునుగూడ ధిక్కరించును. గోవధయునుఁజేయును, అందువలన, కామము, మహాపాప్మరూపమనదగును. కాబట్టి నీవీసంసారములో మోక్షేచ్ఛగలవానికి కాముఁడే శత్రువనిగాఁదలచుము.

అ. మోక్షేచ్ఛగలవానికి కాముఁడు ముక్తిప్రతిబంధకమని చెప్పఁబడినది. ఆవిషయమునే విస్పష్టము జేసి చెప్పుచున్నాఁడు. ధూమేతి.

శ్లో॥ ధూమేనావ్రియతే వహ్ని ర్యథాఽఽదర్శో మలేనచ।
యథోల్బేనావృతో గర్భ స్తథా తేనే దమావృతమ్॥ 38

టీ. వహ్నిః - అగ్నిహోత్రము, యథా - ఏప్రకారము, ధూమేన - పొగచేతను, ఆవ్రియతే - ఆవరించబడుచున్నదో, యథా - ఏప్రకారము, ఆదర్శః - అద్దము, మలేన - మాలిన్యముచేత, ఆవ్రీయతే - ఆవరించబడుచున్నదో, యథా - ఏప్రకారము, గర్భః - గర్భస్థశిశువు, ఉల్బేనా - మావిచేత (గర్భనాళముచేత), ఆవ్రీయతే- ఆవరించఁబడుచున్నదో, తథా - ఆప్రకారము, తేన - ఆకాముని చేత, ఇదమ్ - ఈసత్వవిజ్ఞానము, ఆవృతం - ఆవరించఁబడినది.

భా. ప్రకాశమేమియులేని పొగచేత స్వప్రకాశస్వరూపమగు అగ్ని యెట్లు ఆవరించఁ బడుచున్నదో పూయబడుస్వభావముగల మలముచేత ప్రతిబింబముల ప్రకాశింపజేయు స్వభావముగల అద్దమెట్లు ఆవరింపఁబడుచున్నదో అచేతనమగు గర్భనాళము (మావి)చేత చేతనమగు శిశు వెట్లావరింపబడుచున్నదో అట్లె అప్రకాశరూపమయిన లేపనస్వభావమైన అచేతనరూపమగు కామునిచే ప్రకాశస్వరూపమైనట్టియు ఆనందవ్యాప్తిచేత చేతనతుల్యమగు పురుషునియొక్క జ్ఞానము కప్పబడినదని యభిప్రాయము.

అ. జ్ఞానము నావరించుటనుగూర్చి విశదముగ జెప్పుచున్నాఁడు. ఆవృతమితి?

శ్లో॥ ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా।
కామరూపేణ కౌన్తేయ దుష్పూరేణానలేనచ॥ 39

టీ. హే కౌన్తేయ - ఓయిఅర్జునుడా, జ్ఞానినః - జ్ఞానికి, నిత్యవైరిణా - నిత్యశత్రువైనట్టియు, దుష్పూరేణా - పూరింపశక్యము గానట్టియు, అనలేన- తృప్తిలేనట్టియు, అనేన - ఈ, కామరూపేణ-

కామస్వరూపము చేత, జ్ఞానమ్ - జ్ఞానస్వరూపమును, ఆవృతమ్ - ఆవరించబడినది.

భా. యల్లప్పుడును విషయభోగము లనుభవించినను ఇంతకు చాలునను దృప్తి లేకపోవుటచే అనలమైనట్టియు పురుషునిదుఃఖపెట్టి తనయిష్టమును నింపుకొనుటచేగాని ఇష్టప్రాప్తికై పురుషునిదుఃఖపెట్టుటచేగాని, దుష్పూరమైనట్టియు కామాదులందునలనజ్ఞానికి బ్రహ్మనిష్ట ప్రతికూలములగును. గనుక ఎల్లప్పుడు మహాశత్రువైనట్టి కామ్య విషయములనే పురుషునకు గోచరింపజేయునట్టి కామస్వరూపునిచేత బ్రహ్మవిజ్ఞానము గప్పబడినది. అనగా బురదతో జలమువలె రాహువుచే చంద్రబింబమువలె జ్ఞానము కామునిచేగప్పఁబడినదనియర్థము.

అ. సంసారమునకు కారణము, కామము, ఆకామమువలన జ్ఞానమావరించఁబడుటయే విషయములు జేర్చుట, పరితాపపెట్టుట, దుఃఖింపజేయుట యని చెప్పఁబడుచున్నది. ముముక్షువునకు దాని జయించుట మహాకష్టమైయున్నదిగాని, ఆకామాధిష్ఠానమేదో తెలిసిచో సులభముగా కామమును జయించుటకు ప్రయత్నపడిన సార్థకమగు. గాని (అది యచ్చటనుండివచ్చినది తెలియకనే కామనిగ్రహప్రయత్నము నిరర్థకము.) అది యచ్చటనున్నది తెలియక ముముక్షువు దాని నెట్లు జయించునను ఆశంకయందు చెప్పుచున్నాఁడు. ఇంద్రియాణీతి.

శ్లో॥ ఇంద్రియాణిమనోబుద్ధి రస్యాధిష్ఠాన ముచ్యతే।
ఏతైర్విమోహ యత్యేష జ్ఞానమావృత్య దేహినమ్॥ 40

టీ. ఇంద్రియాణి - ఇంద్రియములు, మనః - మనస్సు, బుద్ధిః - బుద్ధియు, తస్య - అకామునికి, అధిష్ఠానం - నివాసస్థానముగా, ఉచ్యతే - చెప్పఁబడుచున్నది, ఏషః - ఈకాముఁడు, ఏతైః - ఈఇంద్రియాదులచే (బుద్ధ్యాదులచే,) జ్ఞానం - జ్ఞానమును, ఆవృత్య - ఆవరించి, విమోహతి - మోహింపఁజేయుచున్నాఁడు.

భా॥ యదాపంచావతిష్ఠంతే జ్ఞానానిమనసాసహ బుద్ధిశ్చనవిచేష్టంతే తామాహుః పరమాంగతి (ఎప్పుడు పంచజ్ఞానేంద్రియములు మనస్సుతోఁగూడ నిలచిపోవునో బుద్ధియుఁగదలకుండునో ఆయవస్తను త్తమగతిగాఁ జెప్పుదురు) ఈశ్రుతితాత్పర్యమునుఁ గుర్తెరిఁగిన మహానుభావులచే ఇంద్రియాదులు కామమున కాధారములని జెప్పుచున్నారు. అందువలన ఇంద్రియములు మనస్సు బుద్ధియు కామమునకధిష్టానములగును. తనప్రయత్నమునకు సాధనములయిన ఇంద్రియాదుల వ్యాపారములచేత ప్రత్యగ్దృష్టిరూపమగు జ్ఞానమునావరించి పురుషునకు బాహ్యావృత్తినిగలుగజేసి దేహాత్మబుద్ధిఁబుట్టించుచు జ్ఞానిని మోహపెట్టుచున్నాడు అనగా నేను భోక్తను ఇది నాకు భోగ్యమైన పదార్థము ఇది మంచిది ఇది చెడ్డది ఇదిసుఖము దుఃఖమను రీతిగా ననేకభిన్నభావములగలుగఁ జేయుచున్నాఁడు కనుక కామునియొక్క దోషముచేతనే పురుషునికి బుద్ధిచాంచల్యము దేహేంద్రియాదులందు తాదాత్మ్యజ్ఞానము అహంమమాదిసంసారమునుఁ గలుగుచున్నదని తాత్పర్యము=

అ॥ నిశ్శేషముగ కామునినశింపఁజేయకున్న బుద్ధిస్థైర్యము సంభవించదు. అది లేనిది జ్ఞానముగలుఁగదు జ్ఞానముగలుగదేని మోక్షములేదు. అందువలన ముముక్షువగువాఁడు కాముని ముఖ్యముగ జయించవలెను. ఈవిషయమును సూచించుటకుఁగాను చెప్పుచున్నాడు॥ తస్మాదితి॥

శ్లో॥ తస్మాత్త్వమింద్రియాణ్యాదౌ నియమ్యభరతర్షభ ।
పాప్మానంప్రజహిహ్యేనం జ్ఞానవిజ్ఞాననాశనమ్ ॥ 41

టీ॥ హేభరతర్షభ - ఓయిఅర్జునా, తస్మాత్ - అందువలన, త్వమ్ - నీవు, ఇంద్రియాణి - ఇంద్రియములను, ఆది - మొదటియందు, నియమ్య - నియమించి, జ్ఞానవిజ్ఞాననాశనం - పరోక్షప్రత్యక్ష

జ్ఞానములను, నాశనం - పోగొట్టునట్టి, ఏనం - ఈ, పాప్మానం - పా
పాత్ముని, ప్రజహి - ద్రుంపఁజేయుము.

భా॥ మనోబుద్ధీంద్రియబలముగలవాఁడై కాముఁడు మోక్షే
చ్ఛగలనీకు నిత్యవైరిగనుక నీవు మొదలు ఇంద్రియములను తర్వాత
మనస్సును బుద్ధిని విషయములందు ప్రవేశించకుండునట్లు నియమిం
చుము. ఇట్లు నియమించి జ్ఞానవిజ్ఞాననాశకుఁడైన అనగా పర్వతమందు
నిప్పు యున్నదనుకొనునట్లు శ్రుతియుక్తులచేగలిఁగిన పరోక్షజ్ఞాననిశ్చ
యమును మహానసగృహాగ్ని ప్రత్యక్షమువలెనే బ్రహ్మస్వరూపము
నేనేయనుయపరోక్షాత్మజ్ఞానమును నసింపజేయునట్టివాఁడు కాముడని
యర్థము గనుకనే పాప్మానం పాపాత్ముఁడు శత్రువునైన కాముని నిశ్శే
షముగా వధించుము.

అ॥ ఓయి! దుర్జనుఁడగు కాముని వధించుటకు మహాబలుఁడగు
సత్పురుషునాశ్రయించవలయుఁగదా - కామదహనసామర్థ్యమహిమ
గల నెవనినాశ్రయించి కాముని జయించవలెనను యాశంకయందు
పరందృష్ట్వానివర్తతే యని జెప్పినరీతిగా సర్వాంతరస్థుఁడగు పరమా
త్మనాశ్రయించి కామునిజయించుమూ యనిబోధించుటకు ఆత్మనుదెలి
సికొను ప్రకారమును దెల్పుచున్నాఁడు॥ ఇంద్రియాణీతి॥

శ్లో॥ ఇంద్రియాణిపరాణ్యాహు రింద్రియేభ్యఃపరంమనః ।
మనసస్తు పరాబుద్ధి ర్యోబుద్ధేఃపరస్తునః ॥ 42

టీ॥ ఇంద్రియాణి - ఇంద్రియములను, పరాణి, దేహేంద్రియ
ములకంటె శ్రేష్ఠములైనవానిగా, ఆహుహు - చెప్పుచున్నారు, ఇం
ద్రియేభ్యః - ఇంద్రియములకన్న, మనః - మనస్సును, పరం - గొ
ప్పదానినిగా, ఆహుః - పలుకుచున్నారు, మనసస్తు - మనస్సుకంటే
బుద్ధిః - బుద్ధిని, పరా - శ్రేష్టమని, ఆహుః - చెప్పుచున్నారు,

యః - ఏఆత్మస్వరూపముగలదో, సః - ఆఆత్మస్వరూపము, బుద్ధేః - బుద్ధికంటె, పరః - ఉత్కృష్టుడు.

భా॥ ఇంద్రియేభ్యః పరాహ్యర్థాః అర్థేభ్యశ్చపరంమనః మనసస్తుపరాబుద్ధిః। ఇత్యాది శృతులు ఇంద్రియము లుత్కృష్టములైనవని చెప్పుచున్నవి. శ్రోత్రాది పంచజ్ఞానేంద్రియములు వాగాదిపంచకర్మేంద్రియములును తమకన్న జడములగు బాహ్యములగు శరీరము మొదలగు వస్తువుల ప్రకాశింపజేయుట ఆంతరంగికములగుట సూక్ష్మములగుట ప్రవర్తకములగుట వ్యాపకములగుట కారణములగుట మొదలగుధర్మములచేత ఉత్కృష్టములైనవాటినిగా జెప్పుచున్నాము దేనిచేనేదిప్రకాశించునో ప్రవర్తించునో అదిదానికన్న వ్యాపకము సూక్ష్మము శ్రేష్ఠమునగుచున్నది-ఎట్లు ఇనుమునాశ్రయించియున్న అగ్ని ఇనుముకన్నశ్రేష్ఠమగునో అట్లే శరీరమునాశ్రయించియున్న ఇంద్రియములు శరీరముకన్నశ్రేష్ఠములు భిన్నములగును. ప్రకాశకత్వాది ధర్మములవలన ఇంద్రియములకన్న మనస్సును శ్రేష్ఠమైనది. భిన్నమయినదియగును మనస్సును ప్రకాశింపంజేయుటవలన మనస్సుకంటె బుద్ధిశ్రేష్ఠమైనది, భిన్నమైనదియగును. బుద్ధిచేతనే మనోధర్మములు మనస్సునుంగూడ ప్రకాశింపజేయుచు భిన్నమైయుండునదిగాన అన్నిటికంటే బుద్ధి శ్రేష్ఠమైనది. పైనచెప్పినరీతి సూక్ష్మాదిధర్మములచే స్వయముగ సర్వవ్యాపకమై బుద్ధ్యాదిదేహాంతముగాగల కార్యప్రపంచమంతయు తన సాన్నిధ్యమాత్రమున ప్రకాశింపంజేయుచు వాటివాటి వ్యాపారముల నెరుగుచు ఏయాత్మస్వరూపముగలదో ఆయాత్మయే అన్నిటికంటె శ్రేష్ఠతమమైనదగును శృ॥ పురుషాన్నపరంకించిత్ సాకాష్ఠాసాపరాగతిః॥ అను శృతినిబట్టియు ఆత్మనిత్యమైనది స్వప్రకాశము సర్వసాక్షియగుటవలన అన్నిటికంటే శ్రేష్ఠమైనది దేహేంద్రియాదులకన్న వేరై

స్వప్రకాశచిదేకరస సర్వపరిపూర్ణమగుదానినే సర్వస్వరూపమగు ఆత్మనుగా దలంచుచున్నారు.

ఆ॥ ఇట్లాత్మసర్వోత్తమమైనదానిగా దెలిసికొని తన్నిష్టవలననే కాముని నిర్మూలనముజేయుము. ఇవ్విధమున సర్వ కామములవదలుటయే ముక్తియని సూచనజేయుచు కర్మయోగముపసంహరించుచున్నాడు॥ ఏవమితి॥

శ్లో॥ ఏవంబుద్ధేఃపరంబుద్ధ్వా సంస్తభ్యాఽత్మానమాత్మనా।
జహిశత్రుంమహాబాహో కామరూపందురాసదమ్॥ 43

టీ॥ హేమహాబాహో - ఓయిఅర్జునా, ఏవం - ఇట్లు, బుద్ధేః- బుద్ధికన్న, పరం - శ్రేష్టమైన, (ఆత్మానమ్) (తనను) బుద్ధ్వా - తెలిసి, ఆత్మానం - బుద్ధిని, ఆత్మనా - స్వస్వరూపముతో, సంస్తభ్య - కూర్చి, దురాసదం - సాధింపనలవిగాని శత్రువైన, కామరూపం - కాముని జహి - జయించుము.

భా. మహాబాహోయని చెప్పుట. మోక్షేచ్ఛగలవానికి- కామజయసామర్థ్యమును దెల్పుటకుగానని- అభిప్రాయము- బుధ్యాది సర్వదృస్యమునకును విలక్షణమై- అఖండానందరసమగు ఆత్మ నేనైతినని తెలిసి- నీవు- కామాశ్రియమైన బుద్ధిని- పరిపూర్ణాఖండైకరసమైన యాత్మతో- నేకపరచి (దానికధిష్టానమయిన బ్రహ్మయందే నియోగించి) సర్వత్రిబ్రహ్మదర్శనమున- దురాసదము దుర్జయమునైన కాముడను శత్రువును నిర్మూలనము జేయుసుమా ఈయధ్యాయమందు- నకర్మనామవారంభాత్॥ అని కర్మయోగ ముపక్రమించి- ముముక్షువు కర్మనొదల జనదని- వదలుటను నిందించుచు- అనేకవిధముల- కర్మచేయవలసినదే నని చెప్పి- అహంమమరూపసంసారమునకు కారణము కాముడేనని- యాకాముని సామర్థ్యమును వర్ణించి- సత్కా

కాముని జయించదగినదని చెప్పుచున్న భగవంతుఁడు॥శ్రు॥యదాస ర్వేప్రముచ్యన్తే- కామాయేస్యహృదిస్థితాః । ఇత్యాదిశ్రుతిప్రమాణము వీనియొక్క హృదయమందుండు కామములన్నియు ఎప్పుడు వదలబడునో అని కామనిర్మోచనమే మోక్షమని సూచించుచున్నాఁడు. అందువలన మోక్షహేతువైన జ్ఞానయోగమునకే ప్రధానత్వమును కర్మయోగమునకు అంగత్వమునుఁ దెలియుచున్నది. గాన నీ తృతీయాధ్యాయము జ్ఞానయోగమే పర్యవసానముగా గలదగుటవలన దీనికి జ్ఞానయోగమందే ముఖ్యాభిప్రాయమని తెలియుచున్నది.

ఇతిశివం ఇట్లు శ్రీమత్పరమహంస పరివ్రాజికాచార్య
శ్రీమదానందాత్మ సరస్వతీ శిష్య శంకరానంద
సరస్వతి కృత గీతావాక్యతాత్పర్యబోధిని
తృతీయాధ్యాయము సమాప్తము-

శ్రీపరమగురు శ్రీరామార్పణమస్తు.

శ్రీగురుభ్యోనమః

# శ్రీశంకరానంద గీతాభాష్యము.

## చతుర్థాధ్యాయము.

ద్వితీయాధ్యాయమందును తృతీయాధ్యాయమందును కర్మయోగమును మాత్రమే సాధనోపాయముగా గలదగు. జ్ఞానయోగమే (ఏషా బ్రాహ్మీస్థితిః సంస్తభ్యాత్మానమాత్మనా ఇత్యాదివచనములచే మోక్షసాధనమని ప్రతిపాదించి ఇప్పుడు ఆయోగమునకే (ఏషపన్థా ఏతత్కర్మ ఏతద్బ్రహ్మ-ఇత్యాది శ్రుతిప్రమాణము సిద్ధించియేయున్న ను సిద్ధపరంపరానుష్ఠానరూప ప్రమాణముగూడఁ గలదని సూచించుటకై భగవంతు డీఁజెప్పఁబోయెడి వాక్యములనుఁ జెప్పుచున్నాఁడు.

శ్రీభగవానువాచ శ్రీకృష్ణభగవానుడు చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఇమంవివస్వతేయోగం ప్రోక్తవానహమవ్యయమ్.
వివస్వాన్మనవేప్రాహ మనురిక్ష్వాకవేబ్రవీత్॥ 1

అహం - నేను, (పురా) - (సృష్టియొక్క ఆదికాలమందు) అవ్యయమ్ - నాశనరహితమైనట్టి, ఇమమ్ + యోగమ్ - ఈజ్ఞానయోగమును, వివస్వతే - సూర్యునికొఱకు, ప్రోక్తవాన్ - చెప్పినాడను, వివస్వాన్ - సూర్యుఁడును, మనవే - (తనపుత్రుఁడైన) మనువుకొఱకు, ప్రాహ - చెప్పెను, మనుః - మనువుఁగూడ, ఇక్ష్వాకవే - (తనపుత్రుడైన) ఇక్ష్వాకుకొఱకు, అబ్రవీత్ - చెప్పెను.

భాష్య॥ పరమాత్మస్వరూపుడ నగు నేను సృష్ట్యాదియందు అవ్యయమైన వేదమే పరమప్రమాణముగా గలదగుటవలన నాశనర

హితమైన దానిని నసపునరావర్తతే- నసపునరావర్తతే- అను శ్రుతివ లన-అవ్యయమైన ఫలమునకు హేతువగుటవలన అవ్యయమైనదాని దని జెప్పబడినది. అట్టి సర్వత్రిబ్రహ్మదర్శనరూపమైన యోగ ముచే సాధ్యమగు మోక్షమునకు నాశనములేమివలన జ్ఞానము నాశ నరహితమగు మోక్షఫలమునకు హేతువగును. ఏది సాధ్యమో అది- యనిత్యమును వ్యాప్తిచే మోక్షము జ్ఞానసాధ్యం బగుటవలన అని త్యమనుయనుమానము శ్రుతిచే బాధితమగుటవలన (మోక్షమవ్యయ ము) అట్టి అవ్యయమైనదానిని, నిత్యమైన ఫలముగలదానిని యని అర్థము. ఈద్వితీయ తృతీయఅధ్యాయములచే బ్రతిపాదితమైన మో క్షైకఫలమగు జ్ఞానయోగమును సూర్యునికొఱకు చెప్పినాడను. స్వ యంతీర్ణః పరాంస్తారయతి అనున్యాయముచే నా సూర్యుఁడు తన కుమారుఁడగు మనువునకుఁ జెప్పెను. మనువుగూడ తనపుత్రుడయిన ఇక్ష్వాకుమహారాజునకు నుపదేశించె ననియర్థము.

అ॥ పరమాత్మ స్వరూపుడగు శ్రీకృష్ణులవారిచే జెప్పఁబడిన జ్ఞానయోగము నకు శిష్టజనపరిగృహీతత్వమే విస్పష్టముగ చెప్పుచు న్నాఁడు. ఏవమితి.

శ్లో॥ ఏవంపరమ్పరాప్రాప్త మిమంరాజర్షయోవిదుః ।
సకాలేనేహమహతా - యోగోనష్టఃపరంతప॥ 2

హేపరన్తప - ఓశత్రువ్రల దపింపఁజేయు నర్జునుఁడా, ఏవమ్- ఇట్లు, పరమ్పరాప్రాప్తమ్ - పరమ్పరము గావచ్చునట్టి, ఇమమ్-ఈ యోగమును, రాజర్షయః - రాజులును, ఋషులు నగువారు, విదుః- ఎఱుంగుదురు, సః - ఆ, యోగః - యోగము, మహతా - దీర్ఘ మైన, కాలే - కాలముచేత, ఇహ - ఇప్పుడు, నష్టః - విభిన్నసంప్ర దాయంబైనది.

భా॥ బ్రహ్మనిష్ఠచే పరుని కామక్రోధాదిరూపశత్రువుల దపింపఁజేయువాఁడు గావున, పరంతప యనుసంబోధనచే అర్జునునిగూర్చి చెప్పుచున్నాఁడు. ఈప్రకారము శిష్టజనపరంపరాప్రాప్తమైన జ్ఞానయోగము నీవలివారైన జనకాదిరాజర్షులునే జెప్పఁబడిన క్రమప్రకారమే ఎఱుఁగుదురు. రాజర్షులనుటలో రాజులు ఋషులు నగువారు రాజర్షులు-ఇది బ్రాహ్మణాదులకునుపలక్షణము లేక రాజులును ఋషులునుఁ గూడనని యర్థము. ఓయీ రాజులును ఋషులును మహాపురుషులు పరిగ్రహించియుండు రేని అంతట ప్రసిద్ధమయ్యెయుండుటవలన నీ విప్పుడేల నుపదేశించవలసెనన జెప్పుచున్నాఁడు. మున్ను నేనాసూర్యాదులయందే యోగమును బ్రవర్తింపఁజేసితినో ఆయోగమిప్పుడు కాలదేశవిపర్యాసముచేత ప్రవర్త్యులును బ్రవర్తకులునుఁ లేకపోవుటవలన ఈలోకమందు సంప్రదాయము విచ్ఛిన్నమయ్యెనని యర్థము.

అ॥ వినష్టసంప్రదాయంబైన యాజ్ఞానయోగము నెందుకు మరల నిప్పుడు నీవు ప్రవర్తింపఁజేయుచున్నావని యాకాంక్షింపఁగ కూటస్థాసంగచిద్రూపుడై అక్రియుడై- అద్వయుఁడై యున్న పరమాత్మయందు అనాత్మను తద్ధర్మములను తత్కర్మములను-అధ్యసించి నేను కర్తను నేను, భోక్తను. నేను సుఖిని నేను దుఃఖిని ఈమొదలయిన మోహమునంబడి మిక్కిలి దుఃఖసాగర నిమగ్నమై దిక్కుగానక పరితపించుచున్న లోకముఁ జూచి కృపచే సంసారసముద్రమునుండి దాని నుద్ధరించ నెంచినవాడనై నేను నిన్ను నిమిత్తముగాఁ జేసికొని ప్రవర్తింపఁజేయుచున్నానను అభిప్రాయముచేఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ సఏవాఽయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః।
భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్॥ 3

సః - ఆ, పురాతనః - అనాదియగు, యోగఏవ - యోగ మునే, మయా - నాచేత, తే - నీకొఱకు, అద్య - ఇప్పుడు, ప్రోక్తః - చెప్పబడినది, మే - నాకు, భక్తః - భక్తుడవు, అసి - అగుచున్నావు, సఖాచ - చెలికాఁడవును, అసి - అగుచున్నావు, ఇతి - అని, హి - ఎందువల్లననగ, ఎతత్ - ఈయోగము, రహస్యమ్ - రహస్యమును, ఉత్తమం - శ్రేష్ఠమును.

భా॥ పూర్వము సూర్యునకు సంప్రదాయప్రవర్తనకై అనాదిశ్రుతిమూలకంబగుటవలన సనాతనంబగు ఏయోగముఁ జెప్పఁబడినదో సంసారాంధకారమును నశింపఁ జేయునట్టి ఆ ఈ యోగమే నాచేత కర్తృత్వభోక్తృత్వభ్రమచే మోహపడుచున్న నీకొఱకు బుద్ధియందలిమోహము దొలఁగించుటకై యుపదేశింపఁబడినదని అర్థము. అర్జునుఁడు జ్ఞానోపదేశమునకుఁ దగినవాఁడనుటనుఁ జూపుచున్నాఁడు. యథాశివమయో విష్ణు రేవం విష్ణుమయశ్శివః అని శివకేశవులకు అభేదముఁ జెప్పఁ బడుటవలన శివరూపుడనగు నన్నె వెలుపలను లోపలను కపటము లేక శ్రద్ధతో భజించుచున్నావు. అదియునుఁ గాక ఎల్లప్పుడు నన్ను భజించు స్వభావముఁ గలవాఁడవగుచున్నావు. చెలికానిస్మరణ శ్రవణాదులచే స్నిగ్ధమైన మనస్సుగలవాఁడవు. నాకు ఇతఁడు భక్తుఁడు అని దోచినకారణముననే అతిపవిత్రమైన జ్ఞానయోగము నీకుపదేశించితినని యర్థము. యోగ ముపదేశించుటకేలయిట్లు పాత్రపరిశీలనగావలయుననినఁ జెప్పుచున్నాఁడు. గృహస్థులకు ఫలాభిసన్ధిరహితకర్మయోగమువలనను సన్యాసులకు నైష్కర్మ్యసిద్ధివలనను పొందదగినది. పరబ్రహ్మము తత్ప్రాప్తికి హేతువగుటవలన ముక్తికి ఉత్తమసాధనము గావున రహస్యము అతిగోప్యమగుటవలన అనధికారికీయోగమునుపదేసింపగూడదనియర్థము.

అ॥ ఈకృష్ణుడు క్షత్రియుడగు వసుదేవునియొక్క పుత్రుడు సాధారణమనుష్యుడగు నీయనచేఁ జెప్పబడు నీశాస్త్రము ప్రమాణమెట్లగునని సర్వజనులకు నీగీతాశాస్త్రమందు నమ్మకములేకపోవును. ఈ శ్రీకృష్ణుడే నేనీశ్వరుడను నాకును ఈశ్వరునకును భేదమేలేదని చెప్పినచో లోకులందరు శ్రద్ధాభక్తులుగలిగి ఈగీతాప్రమాణమునకు బద్ధులై ప్రవర్తింతురు. అందుచేఁ గృతార్థులగుదురని దలంచి శ్రీకృష్ణునిముఖముననే నేనీశ్వరుఁడననెడివాక్యము వెలువరుచవలెననెడి యభిప్రాయముతో అర్జునుడు జెప్పుచున్నాఁడు. అపరమితి.

అర్జున ఉవాచ - అర్జునుఁడు జెప్పుచున్నాఁడు.

శ్లో॥ అపరంభవతోజన్మ పరంజన్మవివస్వతః।
కథమేతద్విజానీయామ్ త్వమాదౌ ప్రోక్తవానితి॥ 4

హేకృష్ణ - ఓకృష్ణా, భవతా - నీయొక్క, జన్మ - పుట్టుక, అపరమ్ - ఇప్పటిది, వివస్వతః - సూర్యునియొక్క, జన్మ - జననము, పరమ్ - మునుపటిది, ఆదౌ - సృష్టికిమొదటను, త్వమ్ - నీవు, ప్రోక్తవాన్ + ఇతి + యత్ - జ్ఞానయోగమును జెప్పితివనుట ఏదికలదో, ఏతత్ దీనిని, కథం - ఎట్లు, విజానీయామ్ - తెలిసికొందును.

భా॥ కృష్ణుడనుపేరుగల నీయొక్కపుట్టుక ఇప్పుడు సాధారణ రాజగు వసుదేవునివలన దేవకీదేవికిగలిగినది. ప్రత్యక్షమగుటవనను సృష్ట్యాదినుండియు సర్వప్రపంచమునుఁ బ్రకాసింపఁజేయుచున్న సూర్యునియొక్క జన్మప్రాచీనమగుటవలనను (సర్వప్రపంచమునుఁ బ్రకాసింపఁజేయునంతటి తేజస్సుగలవాడగుటచే వివస్వతుఁడనగా సూర్యుడు) చక్షోస్సూర్యో అజాయత। అనుశ్రుతివలనను, ఇట్లు మీయిద్దరి జన్మకాలమువ్యత్యస్తమగుటవలన నీవు శృష్ట్యాదియందు వివస్వతునకు

ఈజ్ఞానయోగమును జెప్పినానననెడివాక్యమును సత్యమని నేనెఱుంగుదును. యితరులుగూడా యెఱుంగగలరు. వీడు వంధ్యాపుత్రుడు పోవుచున్నాడను వాక్యమునుబోలె ఈవాక్యమందును నీవుచెప్పెడి శాస్త్రమందును అందరికి అవిశ్వాసమే సంభవించునని యర్థము.

అవ॥ ఇది నామాయావిలాసముయొక్క వైభవమే సత్యంబని తలంచునట్టి కేవలమూఢులకిట్టి యభిప్రాయము గలుగునేగాని నాతత్త్వమునెఱింగిన పండితులెప్పటికిట్టి అజ్ఞానకార్యమందస్తిత్వభ్రాంతి నొందువారలుగారు. వారికి నాయందీశ్వరత్వభావనయు, నావాక్యమునందు ప్రామాణ్యబుద్ధియుఁ గలవారయ్యే యుందురు. నేనన్నో యదార్థముగ బుట్టినవాఁడనుగాను, చచ్చువాఁడనుఁగాను, భూతములకు ఈశ్వరుఁడను, నిత్యుఁడను, శుద్ధబుద్ధముక్తస్వభావుఁడను, అయినను నాకు స్వకీయమగు మహిమచే సిద్ధములయిన నిత్యత్వ, జ్ఞానత్వ, ఐశ్వర్యత్వ, శక్తిత్వ, బలత్వ, వీర్యత్వ, తేజత్వాదులుగలవాఁడనై లోకములకు నిగ్రహానుగ్రహములుఁ జేయఁగోరినందున నీజన్మలనేకములుగాఁ గలుగవలసివచ్చెనని చెప్పుచున్నాఁడు బహూనిజన్మానీతి.

శ్రీభగవానువాచ శ్రీకృష్ణపరమాత్మ చెప్పుచున్నాఁడు.

శ్లో॥ బహూనిమేవ్యతీతాని జన్మానితవచార్జున।
తాన్యహం వేదసర్వాణి త్వంనవేత్థపరంతప॥ 5

హే అర్జునా - ఓ యర్జునుఁడా, మే - నాకును, తవచ - నీకును, బహూని - అనేకములైన, జన్మాని - పుట్టుకలు, వ్యతీతాని - అతిక్రమించినవి, తాని + సర్వాణి - ఆజన్మలన్నిటిని, అహమ్ - నేను (సర్వజ్ఞుడను) వేద - ఎఱుఁగుదును, హేపరంతప - ఓయర్జునుడా, త్వం - నీవు (కించిజ్ఞుఁడవగు) న + వేత్థ - ఎఱుఁగవు.

భా॥ అప్రమేయస్వభావుఁడను, అనంతశక్తిసంపన్నుఁడను, పరమేశ్వరుఁడను, అగు నాకుఁ గడచిన దేవతిర్యఙ్మనుష్యాదిజన్మలకు

లెక్కలేదు. నీకును ఇతరములయిన భూతములకునుఁ గూడ గడచిన జన్మ లనేక మసంఖ్యాకములుగా నున్నవి. ఈగడచిన నాయొక్కయు నీయొక్కయు ఈసర్వభూతములయొక్కయు జన్మలనన్నిటిని నేనెఱుఁగుచున్నాను. నహివిజ్ఞాతు ర్విజ్ఞాతే ర్విపరిలోపోవిద్యతే॥ అనుశ్రుతి వలన, అప్రతిహతమైన విజ్ఞానశక్తిగలవాఁడనగుటవలన అతీతానాగత వర్తమానములగు అర్థములనన్నిటినిఁ ఎఱుఁగుచున్నానని యర్థము. ఇక నీవో పాపపుణ్యరాగద్వేషాది దోషములచేఁ బ్రతిహతమైన జ్ఞానశక్తిగలవాఁడవగుటవలన అతీతానాగతవర్తమానము లేదియు నెఱుఁగ సమర్థుడవుగావని యర్థము.

అవ॥ ఓయి కర్మణాజాయతేజన్తుః కర్మణ్యేవప్రలీయతే అని స్మృతి చెప్పుటవలన సర్వేశ్వరుఁడవు సర్వస్వతంత్రుడవైన నీకీజన్మాది హేతువగు పుణ్యపాపాదికము లేకపోవుటవలన జన్మాదిక మెట్లు కలుఁగును. అనియాశంకింపగా నాకు జన్మాదులు మాయచేతనైనదేగాని లోకమునకుంబలె కర్మకారణమున జన్మగలిఁగినది గాదని బోధించుటకై చెప్పుచున్నాడు. అజోపీతి॥

శ్లో॥ అజోఽపిసన్నవ్యయాత్మా భూతానామీశ్వరోపిసన్
ప్రకృతింస్వామధిష్ఠాయ సమ్భవామ్యాత్మమాయయా॥ 6

అజోఽపిసన్ - పుట్టుకలేనివాఁడనైనను, అవ్యయాత్మ (అపి+సన్) నాశనరహితమైన జ్ఞానశక్తిస్వభావముగలవాడనైనను, భూతానామ్ - ప్రాణులకు, ఈశ్వరోపిసన్ - నియామకుఁడనైనను, స్వామ్ - స్వకీయమైన, ప్రకృతిమ్ - మాయను, అధిష్ఠాయ - స్వాధీనముజేసికొని, ఆత్మమాయయా - తనశక్తిచేత, సమ్భవామి - అవతరించుచున్నాను॥

భా॥ ఎప్పుడును ఏవిధముగను ఎందువలనను పుట్టనివాడు అజుఁడు నతస్యకశ్చిజ్జనితానచాధిపః అనుశ్రుతివలన జన్మహేతువగు

ఉపాదానాదికము లేమివలన అజుడను జన్మరహితుడనే యగుదును. ఇట్లు పుట్టుకలేనివాడనైనట్లే నాశనమును లేనివాడను అవయవరహితుఁడనగుటచే వినాశకారణసామగ్రితో సంబంధము సంభవింపమివలన నాశనక్రియకు విషయముకానిదగు స్వభావముగలవాఁడను. (నిత్యుడనుట) అజోనిత్యః అను శ్రుతివలన నాశనములేని శాశ్వతుడనే యగుదును కాని ఒకానొకప్పుడైనను ఆరవవికారము (నాశనము) గలవాఁడనుగాను. అజః అవ్యయాత్మా అను విశేషణములు రెండు. వానినడుమవచ్చు వికారములును గూడ సంభవించవని సూచించుచున్నవి. ఆద్యంతములు సంభవించునప్పుడు వానినడుమవచ్చు అవస్తలు గలవనుటకు అవకాశమే లేమివలన ఓయీ నీకు కర్మజన్యమగు జన్మము లేకున్నను నియామకుడగు ఈశ్వరుడుగలడు గదా యనిన అందుకు జెప్పుచున్నాఁడు. బ్రహ్మమొదలు స్తంబపర్యన్తమైన సర్వభూతములకును నేనే నియామకుఁడనగు ఈశ్వరుఁడను. నాసన్నిధానమాత్రమున ఏషసర్వేశ్వరః అను శ్రుతివలన నాకితరనియామకుడెవడును లేడు. నచాధిపః అనుశ్రుతివలననే నెవనికిని యోద్యుడఁగాను. నేను జననమరణాదులు లేని సర్వభూతనియామకుడనైనను నిర్వికారుడనగు పరమాత్మస్వరూపుఁడను. సృష్ట్యాదికార్యము దేనివలన నాకుఁ గలుగునో యది ప్రకృతి ప్రకర్షంబునకృతి ప్రకృతి అది త్రిగుణాత్మక వైపమాయ మాయాంతు ప్రకృతింవిద్యాత్-అను శ్రుతివలన స్వకీయమైన ఆప్రకృతిని కార్యోపాధిరయం జీవః కారణోపాధి అశ్వరః॥ అను శ్రుతివలన అవ్యక్తమను సంజ్ఞగలిగి నాకు ఉపాదిభూతమైన మూలప్రకృతి నధిష్టించి ఆమూలప్రకృతియందును దానికార్యమైన జగత్తునందును నేను నాదియను భావనఁజేసి స్వయముగ నజత్వాదిలక్షణుడనైనను స్వకీయమైన మాయచేత నవతరించుచున్నాను. ఆమాయ సూర్యునకుఁ ప్రకాశమువలెను

అగ్నికి దహనశక్తివలెను ఆత్మకభిన్నమైనదే కాని నాకంటే వేరైనది కాదు. దేవాత్మశక్తిం స్వగుణైర్నిగూఢామ్ అనుశ్రుతివలన నాకును మూలప్రకృతికిని అవినాభావసంబంధమే లేనిచో అద్వైతహానియు శ్రుతివిరోధముఁ గూడ సంభవించును. కావున అగ్నికి దహనశక్తి కింబలె నాకు అభిన్నమైనదే కాని వేరుకాదు. ఆప్రకృతిసంజ్ఞమైన మాయచేతనే నేను జన్మలుగలవాఁడనుగాని వాస్తవముగ గాను. అట్లయినచో నిష్కలం నిష్క్రియం నజాయతేమ్రియతే వావిపశ్చిత్॥ ఇత్యాదిశ్రుతికి విరోధమగుటవలన మాయచేతనే నేను దేవాదులందుఁ జన్మించుచున్నానని యర్థము. ఇట్లు తత్పదార్థమైన ఈశ్వరునకు జన్మాదికము మాయికంబని బోధితమగుటవలన త్వంపదార్థమైనవానికిఁ గూడ ఈశ్వరాభిన్నమగుటవలన జన్మకర్మాదికము అవిద్యకమేనని సూచితమగుచున్నది.

అవ॥ దేవాదులందు మాయచే నీవెప్పుడు సంభవించుట అనగా చెప్పుచున్నాఁడు. యదాయదా హ్యేతి॥

శ్లో॥ యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత।
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్- 7

హే భారత - ఓయర్జునుఁడా, యదా + యదా + హి॥ ఏయే కాలమందు, ధర్మస్య - వర్ణాశ్రమధర్మమునకు, గ్లానిః - నాశమును, అధర్మస్య - అధర్మమునకు, అభ్యుత్థానమ్ - అభివృద్ధియును, భవతి- అగుచున్నదో, తదా - అప్పుడు, ఆత్మానమ్ - నన్ను, అహమ్ - నేను, సృజామి - సృష్టించుకొనుచున్నాను

భా॥ వర్ణాశ్రమములచే అభ్యుదయనిశ్శ్రేయససిద్ధికొఱకు చక్కఁగా ననుష్ఠింపఁదగిన వేదోక్తధర్మములకు విఘ్నకారులచే నిశ్శేషముగా విచ్ఛిత్తి యదాయదాభవతి హి ఏయేకాలములందు గలుగుచున్నదో అనునది పురాణప్రసిద్ధిని దెల్పుచున్నది. అట్టే సర్వావస్థ

హేతువగు అధర్మమునకు (అభ్యుత్థానమ్ అభితః) వర్ణాశ్రమములయొ దంతటను ఉత్థానము ధూమకేతువునకుంబలె యుత్పత్తియగునో అప్పుడు ధర్మాధర్మములను ధర్మాధర్మప్రవర్తనగలవారిని నిగ్రహానుగ్రహార్థము సమర్థమైన దేహమును నాయొక్క మాయచే సర్వనియామకుఁడను ఈశ్వరుఁడనగు నాచే నేను సృజించుకొనుచున్నానని యర్థము.

అవ॥ చెప్పిన యర్థమును స్పష్టీకరించుచున్నాఁడు.

శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।
ధర్మసంస్థాపనార్థాయ సమ్భవామి యుగే యుగే॥ 8

సాధూనామ్ - సత్పురుషులయొక్క, పరిత్రాణాయ - రక్షణకొఱకును, దుష్కృతామ్ - పాపాత్ములయొక్క, వినాశాయ + చ - నాశనముకొఱకును, ధర్మ + సంస్థాపన + అర్థాయ - ధర్మమును లెస్సగా బ్రవర్తింపఁజేయుటకొఱకును, యుగే యుగే - ప్రతియుగమునందున, సమ్భవామి - అవతరించుచున్నాను.

భా॥ ప్రాణాపాయము వచ్చినను ఎవరు స్వధర్మమును విడువరో వారలే సాధువులు. స్వధర్మమే శరణముగా గల్గినవారలయొక్క ప్రార్థన లేకనే వారి కిహపరలోకములం దేయపాయమునుఁ గలుగకుండ సంరక్షించుటకొఱకును ఇందుచే సాధువులు ఈశ్వరుఁడే మాకు రక్షకుఁడని ధైర్యంబుచే స్వధర్మమునందు నిలువవలయునని సూచితమగుచున్నది. ఎవరు కరణత్రయము చేతను శాస్త్రనిషిద్ధమునే చేయుదురో శాస్త్రవిహితమును చేయరో వారు దుష్కృతులు. ప్రపంచమును జెఱచువారు వారియొక్క సమూలముగా నాశనముఁజేయుటకొఱకును సత్పురుషులకు అభ్యుదయనిశ్శ్రేయసహేతువగు ధర్మముయొక్క సంస్థాపనార్థమును, అనగా అధర్మనివారణపూర్వకమగు ధర్మమును అధికారులగు వా

రందరిచేతను యథాశాస్త్రముగ నియమముదప్పక యనుష్ఠింపఁజే యుటయే సంస్థాపనము. అట్టిధర్మసంస్థాపనమను ప్రయోజనము కొ అకును కృతాది ప్రతియుగములందును మాటిమాటికి స్వకీయమగు నామాయచే నాయంతనేను అవతరించుచున్నానని యర్థము. ఇందు చే సాధువులఁ బరిపాలించుటయు అసాధువుల నిగ్రహించుటయు ధర్మమునుఁ సంస్థాపించుటయు అను నీమూడే భగవదవతారప్ర యోజనమని సూచితంబగుచున్నది. యజ్ఞాది ధర్మసంరక్షణముచే దేవతలు సంతుష్టులగుదురు. వారివలన వర్షములు గలుగును. ఆవర్ష మూలమున అన్నముగలుగును. ఆయన్నమునఁ బ్రాణులు జీవింతురు. కావున ధర్మము సంస్థాపించుమాత్రమున జగమంతయుఁ రక్షితమే యగునని భావము.

అవ. దుష్టులనిగ్రహించుటకును శిష్టులననుగ్రహించుటకును ధర్మము సంస్థాపించుటకును సూర్యాదుమొదలగువారికి జ్ఞానయోగ ముపదేసించుటకును, మాయచే సంభావితములగు శరీరములేవిగల వో వానిచే జేయబడిన కర్మములేవిగలవో అవియు ఈప్రపంచ మునయున్నవన్నియు వాస్తవమున బ్రహ్మమాత్రమేనని ఎవ్వడెఱుంగు చున్నాడో అతడు ముక్తినొందుచున్నాఁడని చెప్పుచున్నాడు. జన్మ కర్మేతి.

శ్లో॥ జన్మకర్మచమేదివ్య మేవంయో వెత్తితత్వతః।
త్యక్త్వాదేహంపునర్జన్మ నైతిమామేతిసోఽర్జున॥ 9

టీ. హేఅర్జున - ఓయర్జునుఁడా, దివ్యమ్ - అప్రాకృతమైన, మే - నాయొక్క, జన్మ - అవతారమును, కర్మచ - సాధుసంరక్ష ణాదిరూపప్రవృత్తిన్ని, యః - ఎవ్వఁడు, ఏవం + తత్వతః - పైన జెప్పఁబడినప్రకారము యదార్థముగా, వెత్తి - ఎఱుంగుచున్నాఁడో, సః - వాఁడు, దేహమ్ - (వర్తమాన) శరీరమును, త్యక్త్వా - విడచి

పునః - మరల, జన్మ - సంసారమును, నైతి - పొందఁడు (మరే మనిన,) మామ్ - నన్నె, ఏతి - పొందును.

భా॥ ఇతరాపేక్షలేక తనయందుఁ దానే స్వప్రకాశముచే దివ్యతి ప్రకాశించుచున్నదిగాన దివ్ - అనగా, నిర్విశేషచిదేకరసంబగు పరబ్రహ్మము, దివ్ - అని, దివుధాతువువలన, క్విబంతరూపము అట్టిపరబ్రహ్మమునందు పూర్ణానందైకఘనము అద్వితీయముసర్వాధిష్ఠానమునైన దానియందు బ్రతీతమగు ఏప్రకృతిగలదో ఆప్రకృతిచే గలుఁగు నాజన్మము (శరీరము) చేఁ జేయఁబడు కర్మ మొదలగునదంతయు అధ్యాత్మదృష్టిచే పరిశీలించి సన్మాత్రమగు పరబ్రహ్మచైతన్యమే నని అపరోక్షముగా నెవడెఱుఁగుచున్నాడో ఆసర్వబ్రహ్మవేత్త దేహమును విడచి తిరిగి జనింపఁడు. మరేమనగ సచ్చిదానందైకరసస్వరూపుడనగు నన్నె (బ్రహ్మస్వరూపమునే) పొందుచున్నాఁడు. విదేహముక్తినొందుచున్నాడని యర్థము.

అవ॥ సమస్తముఁ బ్రహ్మమేనని సర్వము బ్రహ్మమాత్రముగా నెఱుఁగుటచేఁ బూర్వులనేకులు ముక్తిఁ బొందిరని (యోగః ప్రోక్తః పురాతనః) యోగము పురాతనమనుట యేది చెప్పబడినదో దానిని బ్రతిపాదించుచున్నాఁడు. వీతరాగేతి.

శ్లో॥ వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః।
బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః॥ 10

టీ॥ వీత + రాగ + భయ + క్రోధాః- పోఁగొట్టఁబడిన యనురాగమును భయమును కోపమును గలిగినట్టి, మన్మయాః- ఈశ్వరుఁడనగు నాతోనభేదమును బొందినవాండ్రును, మామ్ - నన్ను (స్వస్వరూపమును) ఉపాశ్రితాః - ఆశ్రయించినట్టి, బహవః - అనేకులగుసత్పురుషులు, జ్ఞాన + తపసా - బ్రహ్మైక్యానుసంధానుభవము

ను తపస్సుచేత, పూతాః పరిశుద్ధులై, మద్భావమ్ - మోక్షమును (సంసారదుఃఖనివృత్తిని) ఆగతాః - పొందిరి.

భా. భోగములయందును ఉపకారులయందును అనురాగము అధ్యాత్మికాద్యుపద్రవములవలన భయము అపకారులందుఁ గ్రోధము క్రోధమనునది ఆపస్తంబునిచే జెప్పఁబడిన (భూతదాహీయములగు దోషములకుపలక్షణము) తీవ్రముముక్షుతచేతను సదసద్వివేక వైరాగ్యములచేతను రాగభయక్రోధములు వీతములు విశేషించి నిర్గతములు ఎవరినుండియో వారు వీతరాగభయక్రోధులు (రాగభయక్రోధములు లేనివారగుట) జ్ఞానతపసా బ్రహ్మమె నేనని సాక్షాద్బ్రహ్మమునందే అప్రతిబద్ధమగు ఆత్మజ్ఞానమేదిగలదో అది జ్ఞానము అదియేతపస్సు ముముక్షువగు యతికి (గర్తవ్యము మనసశ్చేంద్రియాణాంచ హ్యైకాగ్ర్యం పరమంతపః అనుస్మృతివలన అట్టిజ్ఞానతపస్సుచే పవిత్రమై చక్కఁగా నశించిన అనాత్మభావము గలదగుటచే పరిశుద్ధమైన మనస్సుగలవారలగు పెక్కండ్రు వామదేవాది ముముక్షులు తాముసదా అపూర్వంబును అనపరంబును అనంతరంబును అబాహ్యమును అద్వితీయంబునగు బ్రహ్మస్వరూపుఁడనైన నన్నే ఆశ్రయించినవారలై ఉపాశ్రయణంబనగా సర్వము బ్రహ్మమేనని వెలుపలనుఁ లోపలను సర్వత్రప్రత్యగ్దృష్టిచే సద్రూపమాత్ర దర్శనమున ఆయోగమునే చేయుచున్నవారలై మద్రూపంబునఁ బూర్ణులై దేహపాతానంతరము మద్భావమ్ బ్రహ్మాత్మభావంబున నుండుటనెడి మోక్షమును విదేహముక్తిని బొందినారని అర్థము.

అ. ఓయీ సర్వప్రాణులును సుధాసముద్రమునందుం బోలె అద్వితీయమగు పరబ్రహ్మవగు నీయందేయున్నారు. ఇట్లు నీయందుండుట సర్వసమంబైయుండఁగాఁ కొందరికిమాత్రమేల ముక్తినొసంగెదవు గాని అందరికేలయొసంగ వీపక్షపాతము నీకేమిన్యాయము అని యా

శంకింపఁగా "అట్లుగాదు సుధాసముద్రవాసమందరికిఁ సమానమైనను ఎట్లు సుధాపానముఁ జేసినవారికే యమరత్వముగాని ఇతరులకుఁ లేదో అట్లే నాయందునికి సర్వసమంబైనను నన్నొక్కనినే అనన్యశరణ్యముగ నెవరు భజింతురో వారలకేముక్తి ఇతరములగు భేదభావనలచే భజించువారలకును కామముతో గూడుకొనినవారలకును ముక్తి లేదు.

అనితంయథాయథోపాఃతే తథైవభవతి అను నీశ్రుతి తాత్పర్యమునుఁ జెప్పుచున్నాఁడు. యేయథేతి—

శ్లో॥ యేయథామాంప్రపద్యన్తే తాంస్తథైవ భజామ్యహమ్।
మమవర్త్మానువర్తన్తే మనుష్యాఃపార్థ సర్వశః॥ 11

టీ. హేపార్థ - ఓయర్జునుఁడా, యే - ఎవరు, యథా - ఏప్రకారముగా, మామ్ - నన్ను, ప్రపద్యన్తే - ఉపాసించుచున్నారో, తాన్ - వారలను, తథైవ - ఆలాగుననే, అహమ్ - నేను, భజామి - అనుగ్రహించుచున్నాను, మనుష్యాః - మనుష్యులు, మమ - నాయొక్క, వర్త్మ - మార్గమును, సర్వశః - సర్వప్రకారములచే, అనువర్తన్తే - అనుసరించుచున్నారు.

భా. ద్వేరూపేవాసుదేవస్య వ్యక్తంచాఽవ్యక్తమేవచ॥ అవ్యక్తం బ్రహ్మణోరూపం వ్యక్తమేతచ్చరాచరమ్॥ అను స్మృతివలన అవ్యక్తము నిర్విశేష పరబ్రహ్మము. వ్యక్తమన్ననో మాయోపాధికమగు అజ్ఞానము కార్యసహిత వ్యవస్థితమైన నాతత్వము శాస్త్రాచార్యోపదేశములచే సంస్కరించఁబడిన తమతమ బుద్ధి కనురూపముగా దానిఁదెలిసిన పరబ్రహ్మవిదులుగాని జగత్సత్వబుద్ధిచే ఫలాభిలాషులగువారుగాని ఎవరెవరేయేరీతిగనైన పరాపరస్వరూపుడను పరబ్రహ్మము నగు నన్ను జ్ఞానయోగముచేగాని కర్మయోగముచేగాని మరియొక విధమునగాని ఏయేప్రకారములచేత నుపాసించుచున్నారో తత్సాధన నిష్ఠులగు యుపాసకులను ఏయేతత్వమునందు వారు పరి

నిష్టితులగుదురో ఆయా రూపముననే సాక్షాత్కరించి అనుగ్రహించుచున్నాను. వారివారి ఉపాసన కనుగుణమగు ఫలము నొసంగుచున్నానని యర్థము. యాదృశీభావనాయత్రసిద్ధిర్భవసితాదృశి అను నియమమువలన తమతమ బుద్ధిబలంబున గ్రహించిన తత్వముయొక్కయుపాసన కనుగుణముననె వారి ఫలము సిద్ధించుచున్నది. వేరు విధమునఁగాదు. అందువలన నాకేమియుఁ బక్షపాతము లేదని భావము. ఇట్లు జ్ఞానకర్మయోగఫలముల నిచ్చుటయందు సమభావముననే యున్నను శాస్త్రార్థముఁ దెలిసినవారు ఆ శాస్త్రము ననుసరించినట్టి యే మనుష్యులు (బ్రాహ్మణులు) ముముక్షువులుఁ గలరో వారలందరును ఈశ్వరుడనగు నాయభిమతమగు శృతిస్మృతివిహితమైన కర్మమార్గమునే అనువర్తింతురు. ఈశ్వరుడనగు నాయొక్క కృతకృత్యతకు విషయమైన కర్మమార్గమును అనువర్తించి ఆ కర్మనే చేయుచున్నారని అర్థము.

అ. ఓయీ! మోక్షమునకు సమీపకారణమును సర్వశృతి ప్రసిద్ధమునగు జ్ఞానయోగమును విడచి పండితులుఁ గూడా నెందుకుఁ కర్మయోగముచేయుదురని యాశంకింపఁగా అట్లుకాదు జ్ఞానయోగము చిత్తశుద్ధిచేతనే పొందదగినది. చిత్తశుద్ధిలేక సర్వకర్మల సన్యసించి జ్ఞానయోగమందుఁ బ్రవర్తించినవారికి జ్ఞాననిష్ట సిద్ధించదు. జ్ఞాననిష్ట సిద్ధించనియడల మోక్షము లభించదు. అందుచే జ్ఞానఫలముగాని కర్మఫలముగాని చెందలేక రెంటికిఁ జెడినవాడగును. కాబట్టి మోక్షమునకు (మొదటిశోపానము చిత్తశుద్ధియే) మొదటికారణము చిత్తశుద్ధి. ముఖ్యముగా నది కర్మాచరణమునగాని లభించదు. ఆచిత్త ప్రసాదార్థమే పండితులు కర్మనె ప్రధానముగా నాచరించుచున్నారను అభిప్రాయముచేఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ కాఙ్క్షన్తఃకర్మణాంసిద్ధిం యజన్త ఇహదేవతాః।
క్షిప్రంహిమానుషేలోకే సిద్ధిర్భవతి కర్మజా ॥ 12

టీ॥ ఇహ - ఈభూలోకమందు, కర్మణామ్ - కర్మములయొక్క, సిద్ధిమ్ - ఫలసిద్ధిని, కాఙ్క్షన్తః - అపేక్షించువారు, దేవతాః - ఇంద్రాదిదేవతలనుఁగూర్చి, యజన్తే - ఆరాధించుచున్నాఁరు, హి - ఏకారణమువలన, మానుషే + లోకే - మనుష్యసంబంధమైనలోకమందు, కర్మజా - కర్మమువలనఁగలిఁగెడు, సిద్ధిః - ఫలప్రాప్తి, క్షిప్రమ్ - శీఘ్రముగా, భవతి - అగుచున్నది.

భా॥ ఈలోకమందు ఇంద్రాదిదేవతలను వారిప్రసాదము బొందుటకై ఆద్యాది హవిస్సులచే ఆరాధించుచున్న పండితులు శ్రద్ధాభక్తులతో సయమమున అనుష్ఠించిన శ్రౌతాదికర్మలయొక్క యనుష్ఠానముచేఁ బొందఁబడిన సత్వశుద్ధినిఁ గోరుచున్నవారై నాయొక్క మార్గము ననుసరించుచున్నారనిపూర్వశ్లోకముతోనన్వయము. ఓయీ! హఠయోగము మొదలగుయోగములచేతఁగూడ చిత్తశుద్ధి సంపాదింపవచ్చును. కర్మమెందేల? అట్లుగాదు ఆహఠయోగాదులు వైదికములగుటవలనను బ్రాహ్మణునకు విహితమైనవికానివగుటవలనను వానిననుసరించుట అయోగ్యమగుటచేతను అవి అనుష్ఠించినను వానిచే జిత్తశుద్ధి బహుకాలసాధ్యమగుటవలననుగూడ ముముక్షువగు బ్రాహ్మణునకు గర్మమే అవస్యమనుష్ఠించదగినదను నాశయముచేఁ జెప్పుచున్నాఁడు. ఏకారణమువలన ఈమనుష్యలోకమందు వేదసంబంధమైన కర్మానుష్ఠానముచేగలుఁగునట్టి చిత్తశుద్ధి యజ్ఞాదులచె ఆరాధింపఁబడిన దేవతలయొక్క అనుగ్రహబలమున శీఘ్రముగనే యగుచున్నది. వైదికధర్మప్రవర్తనముననే శీఘ్రముగా మనః ప్రసాదసిద్ధిగలుఁగుచున్నదని యర్థము. మానుషేలోకేసిద్ధిః అని చెప్పుటచే మనుష్యలోక

మునందే వర్ణాశ్రమకర్మవిధియనియు ఇతరలోకములందు లేవనియుఁ స్సూచితమగుచున్నది.

అ॥ మమవర్త్మానువర్తన్తె అనుచోట నాకృత్యమునకు విషయ భూతమైన కర్మమార్గము ననువర్తించుచున్నారని ఏది చెప్పఁబడినదో దానిని స్పష్టీకరించుచున్నాఁడు.

శ్లో॥ చాతుర్వర్ణ్యం మయాసృష్టంగుణకర్మవిభాగశః ।
తస్యకర్తారమపిమాం విద్ధ్యకర్తారమవ్యయమ్॥ 13

టీ॥ చాతుర్వర్ణ్యమ్ - వర్ణచతుష్టయమును, మయా - నాచేత, గుణ + కర్మ + విభాగశః - సత్వాదిగుణములయొక్కయు తపశ్శమదమాది కర్మలయొక్కయు విభజనముఁ బట్టి, సృష్టమ్-సృజింపఁబడినది, తస్య - ఆగుణకర్మవిభాగమునుఁ బట్టి యేర్పడిన సృష్టికి, కర్తారం + అపి- కర్తనైనను, మామ్ - నన్ను, అకర్తారమ్ - కర్త కాని వానిగాను, అవ్యయమ్ - నాశముఁ లేని వానినిగను, విద్ధి- తెలిసికొనుము.

భా॥ సత్వరజస్తమోగుణములయొక్కయు శమదమాది కర్మలయొక్కయు విభాగముచేత రజోగుణోపసర్జనమైన సత్వము ప్రధానముగాఁగల బ్రాహ్మణులకు శమదమాదులు కర్మలు. సత్వోపసర్జనంబగు రజోగుణప్రధానముగాగల క్షత్రియులకు శౌర్య తేజోధృతిమొదలగునవి. కర్మలు. తమోగుణోపసర్జనంబగు రజస్సుప్రధానముగాగల వైశ్యులకు కృష్యాదులు కర్మలు. రజోగుణోపసర్జనంబగు తమస్సుప్రధానముగా గల శూద్రులకు భగవత్పరిచర్యాదులు కర్మలు. ఇట్లు గుణ కర్మవిభాగముచే నాలుగువర్ణములును నాలుగాశ్రమములును సృష్ట్యాదిని నాచే సృష్టించఁబడినందున, మమవర్త్మానువర్తన్తె - (నామార్గమునననుసరించి నడచుచున్నాను) అని యేదిజెప్పఁబడినదో అదిప్రసిద్ధము, యత్రక్వతుర్భవతి తత్కర్మకురుతే యత్కర్మకురుతే తదభిస

వృద్యతే - అనుశ్రుతివలన చాతుర్వర్ణ్యసృష్టికర్మకర్తనైన నీకును తత్ఫలమైన జన్మాదికముతో సంబంధము సంభవించుటవలన నిత్యే శ్వరత్వాదికము సిద్ధింపదందువేని అట్లుగాదు వికల్పోనహివస్తు మా యామాత్రమిదంద్వైతం- అను శ్రుతివలన వికల్పమైన యీసమస్తము మాయికంబగుటచే మిథ్యయగుటవలన నిష్కళుండను నిష్క్రియుం డను అవిక్రియుండనగు నాకీ సృష్ట్యాదిక్రియాకారత్వముగలుగదుగాన నిజముగా నన్ను నకర్తనుగానివానిగనే దెలిసికొనుమనిఁ జెప్పుచున్నాఁడు. పైఁ జెప్పఁబడిన చాతుర్వర్ణ్యములకును ప్రాపం చకమునకును కర్తనుగా మాయామోహితచిత్తులగు అజ్ఞానులకు దోఁచుచున్నవానినైనను గుణకర్మకృత్యాదులులేని పరమాత్మనుగా నీవుదెలిసికొనుము. పరమార్థమున కర్తృత్వమే లేనప్పుడు కర్మమును ఆ కర్మవలన బుట్టిన ఫలరూపమగు జన్మాదికము నాకు సంభవిం చవు గాన నాశనరహితునిగాను నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావునిగా నెఱుంగుమని యర్థము.

అవ. పరబ్రహ్మస్వరూపుఁడనగు నాకు రెండుపాధులు గలవు. అందొకటి మాయ, రెండవది మాయాకార్యమగు జగత్తు. నేనన నో అసంగచిద్రూపుఁడనగుటచే మాయ తత్కార్యములతో సంబం ధము లేమివలన మాయాకృతంబులగు జగత్సృష్ట్యాది కర్మలతో నా కేలాంటి సంబంధమును లేదు. అట్లే, ప్రత్యగ్రూపుఁడనగు నేనసం గుఁడనగుటచే దేహేంద్రియాదులతో జేయు కర్మలతోఁ గూడ సంబం ధము లేదు. ఇట్లు కర్తృత్వభోక్తృత్వాది ధర్మశూన్యుఁడనగు నన్ను పరమాత్మస్వరూపునిగా శ్రవణమననజన్య విజ్ఞానముచే నెవ్వఁడు తన యథార్థమగు సస్వరూపముగా నెఱింగి బ్రవర్తించుచున్నాఁడో యతఁడు కర్మల నాచరించినవాఁడయ్యు కర్మబద్ధుఁడు గాఁడని చెప్పు చున్నాఁడు. నమామితి॥

శ్లో॥ నమాంకర్మాణి లిమ్పన్తి నమేకర్మ ఫలేస్పృహా।
ఇతిమాం యోఽభిజానాతికర్మభిర్న నబధ్యతే॥ 14

టీ॥ మామ్ - నన్ను, కర్మాణి - కర్మములు, నలిమ్పన్తి - అంటవు, మే - నాకు, కర్మఫలే - కర్మఫలమునందు, స్పృహా - కోరిక, న - లేదు, ఇతి - ఈ ప్రకారముగా, మామ్ - నన్ను, యః - ఎవఁడు, అభిజానాతి - ఎఱుంగుచున్నాఁడో, సః - వాఁడు, కర్మభిః - కర్మలచే, నబధ్యతే - కట్టఁబడఁడు.

భా॥ కూటస్థాసంగ చిద్రూపుఁడనగుటచే పరిత్యగాత్మ స్వరూపుఁడనగు నాకు బుధ్యాది సంబంధము లేమిని, సృష్ట్యాది కర్మలందును వాటిచే గలుగు ఫలములందును, కోరికలేక బుధ్యాదులకు సాక్షినై వికార రహితుఁడనగు నాకు బుద్ధిధర్మము సంభవించమివలన కర్మ ఫలేచ్ఛ లేదు. ఇందువలననే నమాం కర్మాణి లిమ్పన్తి - సయథా కామోభవతి - తత్క్రతుర్భవతి తత్కర్మకురుతే - అని శ్రుతి కామవంతునకే కర్మ సంకల్పమును ఆకర్మారంభమునుఁ జెప్పుటవలన కర్మ ఫలముఁ గోరునట్టి విజ్ఞానాత్మచేతనే కర్మములు చేయఁబడుచున్నవి. కాని, కామరహితుఁడను అవిక్రియుఁడనగు నాచేతఁ జేయఁబడవు. అందువలన బుధ్యాదులచేఁ జేయఁబడిన కర్మలు అకర్తనై కర్మలకు కర్తకుఁ సాక్షిగానున్న నన్ను స్పృశించవు. ఎవ్వనిచే నే ఫలమునుఁ గోరి ఏ కర్మమాచరింపఁబడుచున్నదో ఆతడాకర్మలచే తైలము చేత నుంబోలె లిప్తుఁడగును. ఆ కర్మ కర్తయగు బుధ్యాధికముకన్న వేరగువానికి బుధ్యాదులుఁ జేసిన కర్మములు అంటజాలవు. కర్మఫలేచ్ఛారహితుని అకర్తను, అభోక్తను, ఆకాశముం బలె సర్వగతుని అసంగుని, అవిక్రియుని, బుద్ధికిని, తత్కర్మలకును, తద్ధర్మములకును తదవస్థలకునుఁ సాక్షినగు పరమాత్మ స్వరూపుడనగు నన్ను నా యథార్థ స్వరూపము నెవడభిముఖుడై ఇదమహమని తెలిసికొనుచున్నాడో

అట్టి అధికారి లోక సంగ్రహార్థము చేయఁబడిన కర్మలచే (చేసిన కర్మలచే) లిప్తుఁడుగాడు ఆకర్మలు దేహజనకములు కావని యర్థము.

అ॥ విద్వాంసునకు ఉపాధికృతంబులగు కర్మములు బాధకములు కావని తెలియుటయే పరులకొఱకుఁ గర్మానుష్ఠానమునందు ప్రబలసాధనంబని సూచించి పూర్వులుఁగూఁడ అబంధకమని తెలిసియే పరార్థమునఁ బ్రవర్తించిరని శిష్టాచారమును బ్రమాణీకరించి నీవుఁగూఁడ నిట్లే ప్రవర్తింపఁవలెనని చెప్పుచున్నాఁడు. ఏవమితి॥

శ్లో॥ ఏవం జ్ఞాత్వా కృతం కర్మపూర్వైరపి ముముక్షుభిః।
కురు కర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరంకృతమ్॥ 15

టీ॥ ఏవమ్ - ఈప్రకారముగా, జ్ఞాత్వా - తెలిసికొని, పూర్వైః - ప్రాచీనులైన, ముముక్షుభిః + అపి - ముముక్షువులచేతగూడ, కర్మ - కర్మము, కృతమ్ - చేయఁబడినది, పూర్వతరమ్ - పురాతనమైనదగు, కర్మైవ - కర్మమునే, త్వమ్ - నీవు, కురు - చేయుము.

భా॥ ఈప్రకారము తెలిసికొనిన ప్రత్యగాత్మస్వరూపుడనగు నేను బుద్ధ్యాదులకు సాక్షిని. దేహేంద్రియాదులకంటె భిన్నుఁడనగుటచే దేహేంద్రియాదులచేఁ జేయబడు కర్మచే బద్ధుడగానని యుఁ దేహవ్యతిరిక్తుఁడగు నాత్మకు దేహేంద్రియకృతకర్మసంబంధ మించుకంతయు లేదనియు నిప్పుడు చెప్పినరీతిఁ దెలిసి స్వయముగా ముక్తులై యితరుల దరింపఁజేయగోరినవారగు అవిద్యాసంబంధమగు సంసారబంధమునుండి యితరులను విడిపింపగోరెనట్టి జనకాదులచేతఁ గూఁడ లోకహితార్థము కర్మఁజేయఁబడినది అందువలన నీవు జ్ఞానవృద్ధులగు సత్పురుషులచేఁ ననుష్ఠింపఁబడినట్టియు, అనాదికాలమునుండియు ప్రవర్తించుచున్నదియు నగు కర్మను లోకహితార్థము నీవునుఁ, జేయుము. నీవు సర్వకర్మసన్యాసముఁ జేయకుమని యర్థము.

అవ॥ ఓయి ! కర్మలు బంధకము లేయగును. స్మృతులుగూడ కర్మణాబధ్యతేజంతుః, కర్మలు బంధకములని జెప్పుటవల్ల ననియా శంకింతు వేని అట్లుగాదు- అది అవిద్వాంసుని విషయమున నాస్మృతి అట్లు జెప్పినది. విద్వాంసులవిషయమై తంవిదిత్వానలిప్యతే కర్మణా పాపకేన॥ అను శృతి విద్వాంసుండుఁ జేయు కర్మ వారికంటదని చెప్పుటవలన కర్మాకర్మలతత్వముఁ జక్కగా నెఱింగి చేయు విద్వాంసుని కర్మ మకర్మమే అది బంధకముకాదు. విద్వాంసుఁడు జేయు అకర్మముఁ గూడ కర్మమే అదిబంధజనకమగుచున్నది. అప్పుడు కర్మాకర్మల లక్షణమేమనఁగా జెప్పుచున్నాఁడు. కింకర్మేతి॥

శ్లో॥ కింకర్మ కిమకర్మేతికవయోఽప్యత్రమోహితాః
తత్తేకర్మప్రవక్ష్యామి యద్జ్ఞాత్వామోక్షసేఽశుభాత్॥ 16

కర్మ+కిమ్ - కర్మమెట్టిది, అకర్మ+కిమ్ - అకర్మమెట్టిది, ఇత్యత్ర - అనునీకర్మాకర్మలవిషయమున, కవయోపి - పండితులుఁ గూడ, మోహితాః - మోహమును జెందిరి, యత్ - దేనిని (ఏకర్మాకర్మలను) జ్ఞాత్వా - తెలిసికొని(అనుష్టించి) అశుభాత్ - సంసారసంబంధమగు పాపమునుండి, మోక్షసే - విడుదలనుఁ బొందఁగలవో, తత్+కర్మ (తదకర్మచ) - ఆకర్మాకర్మములను, తే - నీకొఱకు, ప్రవక్ష్యామి - లెస్సగాఁ జెప్పఁగలను.

భా॥ శృతి స్మృతులచే దేనిని విధించఁబడినదో అదికర్మము ఏదివిధించఁబడ లేదో అది యకర్మము అని పండితులు కొందరుఁ జెప్పెదరు. కొందరు శ్రౌతస్మార్తము లనునవే కర్మలు. వాటిని వదలుటయే (సన్యసించుటే) అకర్మమనెదరు. మఱికొందరు చలనరూపమంతయు కర్మము చెలించకూరకుండుటే యకర్మమనెదరు. ఇంకకొందరు కర్మశబ్దముతోఁ జెప్పఁబడునదేది. అకర్మశబ్దముతోఁ జెప్పఁబడునదేదియఁదురు. ఈవిధముగ సర్వశాస్త్రముల దెలిసిన పం

డితులుఁగూడ నీకర్మాకర్మతత్వనిశ్చయమందు మోహామునుఁజెంది వానితత్వము నిశ్చయించుటయందు సమర్థములేనివారైరని యర్థము. అందువలన కర్మాకర్మల స్వరూపముఁ దెలియనేరని నీకొఱకు జెప్పుచున్నాను. వేనిదెలిసిన అశుభరూపమగు సంసారమునుండి ముక్తుఁడవయ్యెదవో అట్టి కర్మాకర్మలయొక్క తత్వమును వానిలక్షణమును జక్కఁగా నెఱింగినచో ముక్తుఁడవగుదువని అర్థము.

అవ॥ ఓయీ ! కర్మాకర్మముల రెంటితత్వమును ఆరురుక్షువె ఱుంగవలయునా- లేక ఆరూఢుఁడుమాత్రమే ఎఱుంగవలయునా అని శంకింపగా ఆరురుక్షువే కర్మాకర్మవికర్మల తత్వముఁ జక్కఁగాఁ నెఱుంగవలయును. ఆకర్మత్రయతత్వము నెఱుంగుటయే ఆరురుక్షువునకు దుష్కరంబగుటవలన ప్రయత్నపూర్వకముగా జక్కఁగా నెఱుంగవలయు. ఆరురుక్షువునకందే యధికారము గాని ఇతరమునందు లేదను నభిప్రాయముచేఁ జెప్పుచున్నాఁడు. కర్మణఇతి.

శ్లో॥ కర్మణోహ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యంచ వికర్మణః॥
అకర్మణశ్చబోద్ధవ్యం - గహనాకర్మణోగతిః॥ 17

కర్మణః - సత్కర్మలయొక్క, (తత్వం) (యథార్థస్వరూపము) బోద్ధవ్యమ్ తెలియఁదగినది, వికర్మణోఽపి + చ - చేయఁగూడదని వేదములచే నిషేధింపఁబడిన కర్మలయొక్క, (తత్వం- యథార్థమును) బోద్ధవ్యమ్- తెలియఁదగినది, అకర్మణశ్చ - కర్మరహిత తూష్ణీంభావముయొక్కయు, (తత్వం - యదార్థమును), బోద్ధవ్యమ్ - తెలియఁదగినది,హి - ఏలననఁగా, కర్మణః - కర్మల మూటియొక్క, గతిః - యదార్థస్వరూపము, గహనా - (అజ్ఞులకు) తెలియశక్యముగానిది.

భా॥ మోక్షమారోహింపఁగోరువారికివర్ణాశ్రమాదులందను ష్ఠేయములగు కర్మస్వరూపము యథాశాస్త్రీయముగఁ దెలిసినంగదా యనుష్టించ సమర్థమగు నట్లు కర్మస్వరూపమే దెలియకున్న శాస్త్ర

ము లనేకములగుటవలనను శాస్త్రప్రవర్తకులు బహువిధములవార గుటవలనను దేశములు కాలములు యుగములు అధికారములు వర్ణములు ఆశ్రమములు వయస్సులు అవస్థలు మొదలగువానినిఁబట్టి సంకోచవిస్తరంబులచే కర్మవిధి బహువిధంబగుటవలనను చేయవలసిన కర్మయొక్క తత్వము జక్కగా నెఱుంగనిది చేయనేలుగాదుగను క కర్మస్వరూపము నెఱుంగవలయునని యర్థము. అనర్థసంబంధము గలదగుటయు విధివిహితమునకు విపరీతముగ విధింపఁబడునదియునగు వికర్మ నిందితము. నిషిద్ధమైనదైనను ఆవికర్మయొక్క యధార్థము జక్కగా దెలియవలయు నెందుకనగ నిషిద్ధకర్మయొక్క స్వరూపము దెలిసినగదా నిషిద్ధమేదో దానిని దెలిసి బరిహరించశక్యమగును. అందువలన పైఁజెప్పిన దేశకాలాది భేదముచే నిషిద్ధముఁగూడ బహువిధంబగుటవలన నెఱుంగవలసినది కలదని యర్థము. హి - ఏకారణమువలన కర్మణః కర్మణః యనిఁ జెప్పఁబడినదో అది వికర్మ. అకర్మలకుఁ గూడను లక్షణము కర్మ అకర్మ వికర్మములకు మూటియొక్క చేయువిధినిశ్చయము. సర్వశాస్త్రములు దెలిసిన పండితునకు గూడ దెలియవలవిగాదు గనుక ఆరురుక్షువగు పురుషుఁడు కర్మాకర్మవికర్మల స్వరూపమును శాస్త్రములవలనను ఆచార్యునివలనను లక్షణసహితముగా సర్వరహస్యములతోఁగూడ జక్కగా నెఱుంగవలెనని యర్థము.

అవ॥ అలౌకికపరమానంద స్వరూపుఁడగు, ఆరూఢునకీ కర్మాకర్మవికర్మముల యదార్థము వినవలసిన పనిలేదు. మఱేమంటే ఆరురుక్షువునకు మాత్రమే కర్మాకర్మ వికర్మల తత్వము అసుభసంపాదకమగు, సంసార నివృత్తిద్వారా మోక్షము ప్రాప్తించుటకు తెలియదగిన దని నీకుఁ జెప్పెదనని మున్ను ఏదిప్రతిజ్ఞఁజేయఁబడినదో దానినిప్పు డుపదేశించుచున్నాఁడు.

శ్లో॥ కర్మణ్యకర్మయః పశ్యేదకర్మణిచకర్మయః ।
సబుద్ధిమాన్మనుష్యేషు సయుక్తః కృత్స్నకర్మకృత్ ॥ 18

టీ॥ కర్మణి - కర్మయందు, అకర్మ - కర్మలేకపోవుటను, యః - ఎవ్వఁడు, పశ్యేత్ - చూచునో, అకర్మణి - అకర్మమందు కర్మ+చ - కర్మమును, యః - ఎవ్వఁడు, పశ్యేత్ - (చూచునో), సః - వాఁడే, మనుష్యేషు - మనుష్యులలో - బుద్ధిమాన్ - నిశ్చయాత్మకమైన తెలివిగలవాఁడును, యుక్తః- మనోనివృత్తికలవాఁడును, సః - వాఁడే, కృత్స్నకర్మకృత్ సకలకర్మలనాచరించినవాఁడును, (భవతి) - అగుచున్నాఁడు.

భా॥ దేహేంద్రియములచేఁ జేయఁబడుచున్నది. నెరవేర్పఁబడుచున్నది, కావున లౌకికముగాని వైదికముగాని సమస్తవ్యాపారమునుఁ గర్మమని చెప్పఁబడుచున్నది. అట్టి ఔపాధికమగు వ్యాపారమాత్రమునందు, ఆత్మతత్వజ్ఞుడగు విద్వాంసుఁడు కర్మ అభావము నెట్లుఁ జూచునో యట్లే దేహేంద్రియముల వ్యాపారోపరమరూపమయిన-యూరకుండుటయందు క్రియనె (కర్మనె) వడుజూచునో= ఓయి॥ కర్మమునం దకర్మదర్శనమును, అకర్మయందు కర్మదర్శనమును ప్రత్యక్షవిరుద్ధములగు రెండును సంభవించవు కర్మ మకర్మగాదు. అకర్మము కర్మగాను కర్మవ్యాపారముగనఁబడుటవలన అకర్మగాజాలదు. స్తంభమువలె నూరకుండుటగనఁ బడుటవలన భావమునందభావదర్శనంబును అభావమునందు భావదర్శనంబును అతివిరుద్ధము అప్రామాణికముఁగూడ- భావమునకభావత్వమును అభావమునకు భావత్వమును సంభవింప వందువేని అట్లుగాదు తాను కర్మరహితుఁడైనను పురుషుడు ఇతరకర్మచే కర్మముఁ గలవాఁడగుచున్నాఁడు. మేఘవ్యాపారముచేఁ జెంద్రుడెట్లు కదలునట్టి కర్మముఁగలవాఁడగుచున్నాఁడో జల్లెడఁగదలించుటచే (యండ) ఆతపమెట్లు భిన్నభిన్నములుగాఁ దిరుగు

చున్నదగుచున్నదో అట్లు దేహాదితాదాత్మ్యమునంజేసి తానుక్రియా రహితుడైనను దేహాదిక్రియలచే క్రియావంతుఁడగుచున్నాడు. సర్వ ప్రాణిస్వరూపుడైన బ్రహ్మవిదుఁడు తాను బ్రహ్మస్వరూపుడనేనని దెలియుటచే దేహాదిసంబంధము లేమివలన దేహాదికృతమైన కర్మము ను అకర్మముగా చూచుచున్నాఁడు. దానియందు నేను నాదియను స్వ త్వము లేకుండుటవలన ఒకఁడుఁ జేసినకర్మమునందు మరియొకనికి స్వ త్వము సంప్రాప్తముఁగాదుగదా స్వత్వము లేకపోవుటవలన దేహాది కర్తృకంబగు కర్మమితనికిఅకర్మమేయగుచున్నది. బంధకము కామిం జేసి యకర్మతుల్యంబగుటవలన కర్మగాని దానినే (అకర్మమునే) జూ చుచున్నాఁడనియర్థము. కాని స్వగతమయిన కర్మమునుగా జూచుట లేదు. ఎందువల్లననగా తానవయవరహితుఁ డగుటవలన కర్మసంబంధ ముపపన్నముగాదు. ఎట్లు వృక్షముఁ జెలించుచుండ దానియందున్న ఆకాశమును నిష్క్రియమునుగా జూచుచున్నాఁడో మేఘములునడచు చుండగ చంద్రుని నిష్క్రియునిగాఁ జూచుచున్నాడో అట్లు దేహేంద్రి యాదులు స్వేచ్ఛగ విషయములందుఁ బ్రవర్తించుచుండగా విద్వాంసు డు తన్ను నిష్క్రియునిగాఁ జూచుచున్నాఁడు. అందువలన నిష్కలంని ష్క్రియమ్ ఇత్యాది శృతిప్రమాణమువలన కూటస్థాసంగచిద్రూపుఁ డగు నాత్మయే తానని ఎఱింగినట్టి విద్వాంసునకు దేహేంద్రియాది కర్తృకంబగు కర్మమునందు అకర్మదర్శనమే ఉపపన్నమగును. ఈదర్శ న మాత్మవేత్తలకుఁ బ్రత్యక్షంబగుటవలనను అకర్తారం సపస్యతి. ఇత్యాది స్మృతిసిద్ధమగుటవలనను మఱియును అజ్ఞాని తనయందుదేహా దులనధ్యసించుకొని (దేహామే తాననెడిస్థితియందుండి) ఆదేహాదులు ఏవ్యాపారము లేక నుండునపుడు నేనూరకసుఖముగా నున్నాను దుఃఖ కరమగు కర్మము నేమియుఁ జేయకున్నాను అని అసుఖరూపమయిన దేహేంద్రియాది నిరోధమునందు సుఖమను బుద్ధిగలవాఁడై శకీరేం

ద్రియములకుఁ గ్రియలేనిమాత్రముననే తనను క్రియలేనివానినిగాఁ దలచుచున్నాఁడు. గుఱ్ఱమునెక్కినవాఁడెట్లు గుఱ్ఱమునిలచిన తానిలచినవానినిగా దలంచుచున్నాఁడో అట్లే (శరీరేంద్రియచలనము తన కర్మయనియు శరీరేంద్రియనిరోధము తన సుఖమనియు పామరుఁడు దలచుచున్నాఁడు) విద్వాంసుఁడో దేహాదివ్యాపారోపరతి రూపమయిన అకర్మమునందు కర్మమునే చూచుచున్నాఁడు. ఎట్లు వ్రేళ్లను దృఢముగా బిడికిలించినపుడు ఆవ్రేళ్లకు వెలుపలఁ గ్రియలేకున్నను లోపల వ్రేళ్లకు ముకుళీభావము సిద్ధించుటకుఁ గారణభూతమైన అంగుళీనిరోధక్రియ యున్నదో ఎట్లు కన్నులుఁ మూసినపుడు వెలుపల దరిశనక్రియలేకున్నను ఱెప్పలనిరోధించుటయను క్రియ యున్నదో అట్లే నేనేమియుఁజేయనని యూరకుండునపుడును వెలుపల దేహేంద్రియాదులచలనక్రియ లేకున్నను లోపలనేనేమియుఁ జేయననెడి ఆగ్రహరూపమయిన మానసక్రియ కర్తకుండనేయున్నది. లోపలనాయాగ్రహక్రియయే లేనిచో పాదపాణ్యాదింద్రియ (అవయవ) నిరోధమే సంభవించదు. సర్వేంద్రియవ్యాపారములకును మనోవ్యాపారమే మూలమగుటవలన ఇంద్రియనిగ్రహరూపక్రియచేత దేహమునిశ్చలముగానున్నది. ఇంద్రియనిగ్రహముఁ లేనిచో దేహేంద్రియములకు చలనము సంభవించకమానదు. అందువలన మూఢదృష్టిచే అకర్మమయిన యూరకుండుటయందునుఁ కర్మదర్శనము న్యాయముచేతనుఁ దృష్టాన్తముచేతను అనుభవముచేతను సిద్ధమగుటవలన అకర్మమందుఁ గర్మదర్శనము అవిరుద్ధమును బ్రమాణసిద్ధమును అగుచున్నది ఇకభావమందభావదర్శనంబును అభావమునందుఁ భావదర్శనంబును అయుక్తమని ఏది జెప్పబడినదో అదియునసరికాదు. దేహవ్యాపారము భావమయినను బంధకముఁ గాకుండుటచే నభావతుల్యంబగుటవలన దానియందు కర్మాభావదర్శనము యుక్తమగుటవలన భావము నందభా

వద్దర్శనముపపన్నం బగుచునది. ఊరకుండుటయను కర్మమునందును జెప్పినవిధమునఁగర్మ గనఁబడుటవలనఅకర్మమునందు కర్మదర్శనంబును ఉపపన్నమేయగుచున్నది. కావుననే విరోధము లేదు. ఓయీ విద్వాంసునకు కర్మయం దకర్మదర్శనము అతీతానాగత వర్తమాన సర్వ కర్మములనుండియు మోక్షణమునకు హేతువగుటచే జన్మాదిబంధనివర్తకం బగుటవలనఁ గర్తవ్యమే యగుచున్నది. అకర్మయందుఁ గర్మ దర్శనమునకన్ననో ఏమియుఁ బ్రయోజనమే లేదు. కావున అకర్మణి చ కర్మయః - అను విధి నిరర్థకమే యగును అనగా అట్లుకాదు. అదియు అకర్మమై యస్పష్టమైన ఆత్మదర్శనమునకు సాధనంబగుటచే సఫలం బగుటవలన నిష్క్రియమ్ శాన్తమ్ - అని నిష్క్రియత్వ శాన్తత్వములు బ్రహ్మలక్షణముగా జెప్పుటవలన ఇచటఁగూడ నిష్క్రియత్వ శాన్తత్వ ధర్మములుగల దేహేంద్రియ వ్యాపారోపరతి రూపమయిన తూష్ణీమవస్థానమందు స్వరూపభ్రమ కలుఁగును. అట్లు కలుఁగకుండుటకై యుపదేసించుచున్నాఁడు. అకర్మణి చ కర్మయః అని కర్మమువలె అకర్మయుఁగూడ ఔపాధికంబగుటవలనను పురుషాధీనంబగుటవలనను దృశ్యంబగుటవలనను విచారించగా క్రియాసహితంబగుటవల్లను, అనాత్మయే యగుచున్నది. అట్టి అనాత్మ నెవడెరుంగుచున్నాడో అతడే యాత్మయనిఁ దెలియవలయునని సూచించుటకై యుపదేసించుచున్నాఁడు. అకర్మణి చ కర్మయః మరియును, అకర్మనుఁగూడ (కర్మమువలె) కర్మమేనని ఎఱుంగుటచే కర్మాకర్మములు రెండును అనాత్మయేనని సిద్ధమగుటంజేసి తూష్ణీమవస్థానరూపమైన అకర్మము నిష్ఫలంబగుటవలన దానికంటె లోకోపకారమగు కర్మమునందు ప్రవర్తించుటయే విద్వాంసునకు సఫలమని సూచించుచున్నాఁడు. అకర్మణి చ కర్మయః - అనినందువలన విధి సర్వదా సఫలమే యగుచున్నది. ఓయీ! కర్మమం దకర్మ దర్శనమును, అకర్మయందు కర్మ దర్శనము

ను, ఏక పురుషునకు సంభవించదు. కర్మాకర్మములు పరస్పర విరుద్ధములగుటచే నొకచో నునికి సంభవించమిని వికల్పోనహివస్తు- అని ద్వైతమంతయు మిధ్యగా జూచునట్టి బ్రహ్మవేత్తకు దేహేంద్రియాదికమును తత్కృత కర్మయుఁగూడ మిధ్యాత్వ దర్శనము యుక్తముగాని అకర్మయందు కర్మదర్శనము యుక్తముకాదు. దేహేంద్రియాదులు సత్యమను జ్ఞానముచేతనే అది సాధ్యము. దేహేంద్రియాదులుండిననే తదాశ్రితమగు అకర్మముండును. కర్మత్వమును సిద్ధించును కర్మత్వము సిద్ధించినచో కర్మమునందకర్మ దర్శనమెట్లు సిద్ధించును సిద్ధించదు అది మిధ్యాత్వజ్ఞానమువనేఁ గలుగునదగుటవలన పరస్పర విరుద్ధములయిన అకర్మాకర్మములు రెండును ఒక పురుషునందుండుట సంభవించదు. కర్మణ్య కర్మయః పశ్యేదకర్మణి చ కర్మయః- అని రెండు యచ్ఛబ్దములు ప్రయోగించుటవలనఁగూడ (కర్మయందు కర్మ లేక పోవడము నెవఁడుఁ జూచుచున్నాఁడో కర్మలేమియందు కర్మము నెవడు జూచుచున్నాఁడో) భిన్న పురుషులకే యీ రెండును సంభవించును. అనగా అట్లుకాదు. విద్వాంసునకు కర్మాకర్మల రెంటియందును మిధ్యాత్వదర్శనమే వివక్షితంబగుటవలన దేహేంద్రియాదులు తత్కర్మలు ఎట్లు మిధ్యయనియే చూడవలయునో అట్లే దేహేంద్రియాదుల వ్యాపారోపరతిఁగూడ మిధ్యయనియే జూడవలయును. రెండును అవిద్యా కార్యభూత దేహాద్యాశ్రియంబులగుటచే అవస్తుత్వము సమానమగుటవలనను అట్లు కానిచో భేదదృష్టి యుండుటచే సంసార బంధమునుండి విడుదల సంభవించని కారణమున నెవ్వడీకర్మా కర్మంబులు రెండునుఁ వాని కాశ్రియములైన దేహేంద్రియాదికంబులుగూడ మిధ్యయే యని నిశ్చయించి వానికధిష్ఠానంబును నిష్కల నిష్క్రియ శాన్తానంతా ఖండానం దైకరసస్వరూపంబగు పరబ్రహ్మము నిది యనియు ఆ బ్రహ్మవస్తువే నేననియు తానా

బ్రహ్మాంతరముఁ గాదని యెఱింగి యీ బ్రహ్మాకారముగనే యున్నాఁడో అతఁడే యశుభమునుండి ముక్తుఁడగును. అట్లుగాక వేరువిధముగ నాత్మస్వరూపమునుఁ దలఁచినవానికి ముక్తి సిద్ధించదు. కాబట్టి ఈ కర్మాకర్మలు రెండు నేక పురుషాశ్రయము లేకాని భిన్న పురుషాశ్రయములు కావు. యచ్ఛబ్దద్వయమో। యతోవా ఇమాని భూతాని జాయన్తే యేనజాతాని జీవన్తి॥ ఈ మొదలయిన స్థలములవలెనే అనుభవ సౌకర్యార్థమే కాని పురుషభేద సిద్ధికొఱకుఁగాదు. సబుద్ధిమాన్ - అని యొకటే తచ్ఛబ్దముతో నుపసంహరించుటవలన ఏక పురుషాశ్రయమే యైనది. ఇట్లు కర్మయం దకర్మదర్శనమును అకర్మమందు కర్మదర్శనము నెవఁడు గురు శాస్త్రయుక్త్యనుభవమువలన (దెలియుచున్నాఁడో) జేయుచున్నాఁడో అతఁడే మనుష్యులలో సర్వశాస్త్రములం దధికారముగల బుద్ధిమంతుఁడు. ఆ తత్వజ్ఞుఁడే యుక్తుఁడును యోగియు నతఁడే సమస్తములయిన శ్రౌతస్మార్తములను నితరములైన పుణ్యకర్మలనుఁ జేసినవాఁడగుచున్నాఁడు. ఏనగ్ం సర్వం తదభిసమేతి యత్కించ ప్రజాస్సాధుకుర్వన్తి - అను శ్రుతివలన సర్వప్రాణులఁచేతనుఁ జేయఁబడిన పుణ్యకర్మలన్నియుఁ వీనిచేఁ జేయఁబడినవగునని యర్థము. లేక కిం కర్మ కి మకర్మేతి - అను శ్లోకముయొక్క శేషమిచట వ్రాయఁబడుచున్నది. అశుభాత్ మోక్ష్యసే = సంసారమునుండి విడువఁ బడుదువు. కర్మాకర్మల తత్వముఁ జక్కగా నెఱింగిన ముక్తుఁడవగుదువని యర్థము. ఓయి! తమేవ విదిత్వాఽతి మృత్యుమేతి - అని ఆత్మ తత్వజ్ఞానమువలననే ముక్తిగలుఁగునని శ్రుతిఁ జెప్పుచున్నది. కాని కర్మాకర్మల తత్వమెఱుఁగుటవలన ననికాదు. అనఁగా నిజము, ముక్తి ఆత్మజ్ఞానముననే అయినను తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ - అని పుణ్య పాపముల ధ్వంసము జేసినట్టి మహానుభావునకే ముక్తియని శ్రుతి యుపదేశించుచున్నది. కావున ము

ముముక్షువు కర్మాదుల తత్వమెఱింగి జన్మాది హేతువులగు కర్మలనుండి విడివడవలయును. అందుకొఱకు కర్మాదుల తత్వముం దెలియవలయు ననిఁ జెప్పుచున్నాఁడు. అవశ్య కర్తవ్యమని శాస్త్రాదులందుఁ జెప్పఁబడిన స్వర్గాది హేతువగు కర్మలయొక్క తత్వముగూడ ముముక్షువగు పురుషుఁడు దెలియఁదగినది. విపరీతమగు నరకాది హేతువైన నిషిద్ధమగు వికర్మయొక్క తత్వమును అనర్థహేతువగు అశాస్త్రచే విహితమునుఁ జేయకుండుటయను అకర్మయొక్క తత్వమును సద్గురువుమూలమునఁ దెలియదగినది. ఓయీ! చలనాత్మకము కర్మమనిఁ జెప్పఁబడుటవలన చెలనమే కర్మస్వరూపము. ఇక నీ విషయమేమి దెలియవలెనని శంకించగా అట్లుకాదు. ఆకర్మాకర్మ వికర్మముల తత్వము మూఢులకుఁ దెలియ నలవిగాదనిఁ జెప్పుచున్నాఁడు. గహనా కర్మణోగతిః- అని ఏ కారణముననగ కర్మణః - కర్మణః అనునది తక్కినవానికిని ఉపలక్షణము కర్మాకర్మ వికర్మలయొక్క యదార్థతత్వము నెఱుఁగుట సద్గురూపదేశముననేగాని వేరు విధమునఁ దెలియుట దుర్లభము. తెలిసినదనుకొనుటకూడా అబద్ధమని యర్థము. అప్పుడు జగద్గురుఁడవగు నీవే యా తత్వముపదేశించవలెనని యాకాంక్షింపగా కర్మాకర్మ వికర్మలయొక్కయు, ఆకాశాది సర్వ ప్రపంచముయొక్కయు తత్వము బ్రహ్మమే. ఆ బ్రహ్మస్వరూపము తెలిసినచో సర్వ ప్రపంచ తత్వము విదితమగు ననియే- సర్వ భూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని సమ్పశ్యన్బ్రహ్మ పరమమ్॥ అను శ్రుతిచేఁ బ్రతిపాదితమ్బగు నిశ్శేషసంసారభ్రమ వినాశనంబయిన పరాపరైక దర్శనము నుపదేశించుచున్నాఁడు. కర్మచేయఁబడుచున్నది. సృజించఁబడుచున్నది. బ్రహ్మకార్యంబగు మహదహంకారాది స్థూలాంతమువరకు గల సమస్తజగత్తునందును కర్మ దేనియందు లేదో అది యకర్మ (కర్మగానిదగుట) నిష్కళం

నిష్క్రియమ్॥ అను శ్రుతివలన క్రియారహితమగు పరబ్రహ్మమును ఈపరిదృశ్యమానమగు సర్వప్రపంచమునుఁ గూడ బ్రహ్మమాత్ర ముగా నెవఁడుఁ జూచుచున్నాఁడో అని యర్థము. ఓయీ! విశేష ముతోఁగూడినది జగత్తు ఏవిశేషమును లేనిది పరబ్రహ్మము. వృష భాశ్వములవ్లెనె నీరెండును బరస్పరవిలక్షణములుగా నున్నవి. ఇట్లు బ్రహ్మముకంటె వేరైన లక్షణములుగల జగత్తును విద్వాంసుఁడు బ్రహ్మముగా నెట్లుజూచును. అనగా అట్లుకాదు. జగద్బ్రహ్మలు కార్యకారణములగుటచే పైలక్ష్య ముపపన్నముగాదు. గవాశ్వాదుల కో కార్యకారణభావము లేకుండుటవలనను జాతిమాత్రము భేదము గానుండుటవలనను ప్రత్యక్షవిలక్షణత్వము గలుగుచున్నది. జగద్బ్ర హ్మలకో అట్లుఁగాదు. ఓయీ! నామరూపగుణజాతులచే జగత్తు భేదము ప్రత్యక్షమగుచుండగా బహువిధభేదములచే భిన్నమగు జగత్తు ను బ్రహ్మమునుగా నెట్లు జూచును. అనగా అట్లుకాదు. నామరూప భేదములు అధిష్టానముఁ దెలియమిచేఁ గల్పితములగుటవలన నొకే జలమునం దెట్లు ఫేనబుద్బుదతరంగాదుల భేదకల్పనంబును ఒకేభూమి యందనేక గృహారామక్షేత్రాది భేదకల్పనంబులు నెట్లుభేదకల్పనంబు లో అట్లే ఒకబ్రహ్మమునందున ననేక నామరూపాది భేదకల్పనమును భ్రమమూలకంబేకాని వాస్తవముఁ గాదు. ఎట్లు ద్రవత్వ శీతత్వ మధు రత్వశుక్లత్వాదులగు జలధర్మములు తరంగాదులందు లోపల వెలు పలనను స్యూతములై యుండుటవలనను జలసత్తకంటె వేరగు సత్తా లేకుండుటవలనను తరంగాదికమంతయుఁ జలమేయగుచున్నదో అట్లే జగత్తునందుఁగూడ లోపల వెలుపల సంతతను అవిచ్ఛిన్నముగా చి దానందము లను స్యూతములై కనఁబడుటవలనను సర్వత్ర బ్రహ్మ సత్తకంటె వేరుసత్తా లేకుండుటవలనను చిద్దిదమ్సర్వమ్ సద్దిదమ్ సర్వమ్ సర్వంఖల్విదం బ్రహ్మ బ్రహ్మైవేదం సర్వమ్- ఇత్యాదిశృతు

లవలనను ఇదియంతయు బ్రహ్మమే. ఈజగత్తు బ్రహ్మకార్యంబగుట వలన మృత్కార్యమగు ఘటము మృత్తేయగునట్లు బ్రహ్మకార్యమగు జగత్తంతయు బ్రహ్మమే, బ్రహ్మమునన్దారోపితమగుటవలన శుక్తి రజితమువలె యుక్తులవలనను దృష్టాన్తములవలనను జక్కగా విచారించగా ఈసమస్తప్రపంచమును బ్రహ్మమేయగుచున్నది. కావున శుద్ధాత్ముడగు బ్రహ్మవిదుడు సర్వజగత్తును బ్రహ్మముగానే జూచుచున్నాడని యర్థము. వాస్తవమే శ్రుతియుక్తిదృష్టాన్తానుభవములచే జగత్తు బ్రహ్మమాత్రమని సిద్ధమగుటవలన జగత్తునకుఁ గార్యత్వము నివర్తిల్లినది. అది నివర్తిల్లుటచే బ్రహ్మమునకుఁగూడ నిమిత్తాపాయే నైమిత్తికస్యాప్యపాయః॥ అనున్యాయముచే కారణత్వము నివర్తిల్లుచున్నది. కారణత్వము కార్యత్వము నపేక్షించునదగుటవలన కార్యత్వనివృత్తిచే కారణత్వమునకును నివృత్తియగును. ఇట్లు కార్యకారణములు రెండును నివర్తిల్లుటచే కార్యకారణ భావము నివర్తిల్లును. అటుతర్వాత ఏకమేవాద్వితీయంబ్రహ్మ॥ అనునట్లు బ్రహ్మమున కద్వితీయత్వము సిద్ధమగుచున్నది. ఇప్పుడు విచారించినను బ్రహ్మకద్వితీయత్వమే సిద్ధించుచున్నది. విచారణచేయని కాలమందు జగత్తు బ్రహ్మ రెండునుండనే యున్నవనియాశంకించగా అట్లెప్పటికి లేదు. పూర్వము గూడ నెట్లు రజ్జువే తలదోకలతోఁగూడ సర్పాకారముగాఁదోచెనో మరువే జలతరంగఫేనబుద్బుదాకారమునఁ దోచునో అట్లు బ్రహ్మమే భ్రాంతిచే ద్రవ్యగుణకర్మాది భేదభిన్నంబులగు జగద్రూపంబునఁ దోచినది కాని వాస్తవమున జగత్తులేదు. కావున ముముక్షువు కాలత్రియమునందును బ్రహ్మమద్వితీయంబని నిశ్చయముఁగలుగుటకొఱకు బ్రహ్మమునందు తద్వివర్తముగ జగత్తున్నదని చూడవలయునని వ్యవహారముఖంబునఁ జెప్పినదానినె మరల దృఢీకరించుచున్నాడు. జగత్తు బ్రహ్మమేయనుట నిశ్చయమగుటకు అకర్మణిచకర్మయః అని

పైఁజెప్పిన లక్షణములుగల బ్రహ్మమందు పై లక్షణములుగల జగత్తును బ్రహ్మవివర్తమగుటచే తనకు వేరసత్తలేమివలన రజితమును శుక్తిగను జలమును మరుభూమిగనుఁ జూచునట్లు సర్వజగత్తును బ్రహ్మమాత్రముగా నెవఁడుఁజూచుచున్నాఁడో యని యర్థము. సర్వంతం పరాదాద్యోఽన్యత్రాఽఽత్మనః సర్వం వేద॥ అను శ్రుతి బ్రహ్మమునకంటే వేరుసత్తగలదిగా నామరూపాదిభేదభిన్నమగు జగత్తునుఁ జూచునట్టి అవిద్వాంసున కనర్థముఁ జెప్పుచున్నది. కావున భ్రమకల్పితంబగు నామరూపాది ద్వైతదర్శనమును విడచి నిశ్రేయముఁగోరువాఁడు సంశయ విపర్యయములు నిశ్శేషముగ నశించునట్లు నామరూపగుణకర్మాది సమస్తమును బ్రహ్మదృష్టిచే బ్రహ్మమునుగా నెవఁడు జూచుచున్నాఁడో వాడే బ్రహ్మవేత్త. వాడే బ్రహ్మనిష్ఠుఁడు అతడే అనేకకల్పసంపాదితములగు సమస్తములగు సంచితకర్మలను ప్రాకృతకర్మలను అనారబ్ధఫలంబులగు నానాయోనిప్రాపకంబులైన సర్వకర్మంబులను మహాటవిని స్వస్వరూపజ్ఞానంబను ఖడ్గంబుచే ఛేదించుచున్నాఁడు గావున సర్వంపాప్మానంతరతి॥ అను శ్రుతివలన ఇట్లు జూచువాఁడెవఁడో అతడు అశుభమునుండి విడువఁబడినవాఁ డగునని యర్థము.

అవ॥ యథాపుష్కరపలాశ ఆపోనశిష్యన్తె॥ అను శ్రుతి చెప్పినట్లు కర్మమున నకర్మదర్శనముచే శరీరయాత్రార్థములు జ్ఞానసమకాలములగు కర్మల నెవ్వడంటించుకొనఁడో అతఁడే పండితుఁడని చెప్పుచున్నాఁడు॥ యస్యసర్వేతి॥

శ్లో॥ యస్యసర్వేసమారమ్భాః కామసఙ్కల్పవర్జితాః ।
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణంతమాహుఃపణ్డితంబుధాః ॥ 19

టీ॥ యస్య - ఎవనియొక్క, సర్వే - సమస్తములయిన, సమారమ్భాః - కర్మములును, కామ + సఙ్కల్ప + వర్జితాః - ఫలా

పేక్షలేనివో, జ్ఞానాగ్నిదగ్ధకర్మాణమ్ - జ్ఞానాగ్నిచేదహించఁబడిన సకల ఆగామిసంచితకర్మములుగలిఁగిన, తమ్ - వానిని, బుధాః - జ్ఞానులు, పణ్డితమ్ - వివేకినిగా, ఆహుః - చెప్పుదురు.

భా॥ చక్కఁగా దేహేంద్రియాదులచే నారంభించఁబడి ప్రాణసంరక్షణార్థము చేయఁబడుచున్న దేహేంద్రియవ్యాపారములు సర్వము ఏబ్రహ్మవిదునకు కామసంకల్పములు కావో ఇది కావలయునని ఇచ్ఛావేగము లేదో ఆకలిమొదలగువానివలె తాత్కాలికములగుచున్నవో కర్తృత్వశ్రోతృత్వభోక్తృత్వద్రష్టృత్వవక్తృత్వాదులుఁగలవానినిగాను కేవలకూటస్థాసంగచిద్రూపుడనగు ఆత్మయే తానగుటచే దేహమునందునుతద్ధర్మములందును తత్కర్మములందును తనకు సంబంధము లేదను జ్ఞానమను అగ్నిచే నిర్మూలముగా దగ్ధములైన సమస్త విహితప్రతిషిద్ధాది ఔపాధికకర్మలుగల వాడగు జీవన్ముక్తుడగు మహాపురుషునే శాస్త్రజ్ఞులు సర్వత్ర బ్రహ్మమాత్రగ్రాహియగు అఖండవృత్తి-అదిగలవాఁడు పండితుడు. వానినే పండితునిగా జెప్పుదురుగాని ఇతరునిగాదని యర్థము. ఇట కామసంకల్ప వర్జితాః అనుటచే (యద్యద్ధికురుతేజన్తు స్తత్తత్కామస్యచేష్టితమ్) అనున్యాయమువలన కర్మములందు ప్రవృత్తికి కారణము కామము దానికి కారణము సంకల్పమే యగుచున్నది. ఆరంభములకవిలేనిచో స్వార్థముఁగాని పరార్థముఁగాని విద్వాంసునకు ప్రవృత్తియనుపపన్నమై శరీరయాత్రమాత్రమునందే నిలచును. అది తాత్కాలికము మాత్రమే యగును. అందుఁగూడ కామాదులు లేకుండుటవలన అభినివేశము లేనిదియు జ్ఞానాగ్నిదగ్ధము నైయుండునని సూచించఁబడుచున్నది.

అవ॥ సమస్తముఁ బ్రహ్మముగానేఁ జూచెడివిద్వాంసునకు, స్వార్థముగాని పరార్థముఁగాని ప్రవర్తనసంభవించదు. వాసనావశము

న ఒకానొకప్పుడు, ఆహారాదికర్మములందు బ్రవృత్తుడైనను ఆతడు కర్మచేయనివాడెననిఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ త్యక్త్వా కర్మఫలాసఙ్గం నిత్యతృప్తో నిరాశ్రయః ।
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్కరోతి సః ॥ 20

టీ॥ సః - ఆబ్రహ్మజ్ఞాననిష్ఠుఁడు, కర్మఫలాసఙ్గమ్ - కర్మలందుకర్తృత్వాభిమానమున తత్ఫలములయందాశయును, త్యక్త్వా - విడిచి, నిత్యతృప్తః - ఎల్లప్పుడుస్వాత్మానందానుభవముచే దృప్తుడైనవాఁడును, నిరాశ్రయః - ఏయాశ్రయములేనివాఁడఁగుచు, కర్మణి - కర్మమందు, అభిప్రవృత్తోఽపి - ప్రవర్తించినవాఁడయినను, కించిత్ - ఒకదానిని (ఏకర్మను), నకరోత్యేవ - చేయనివాఁడే (అగుచున్నాడు).

భా॥ బ్రహ్మవిదుఁడు తానే సాక్షాత్కృతమగు నిత్యానన్దైకరసంబయిన బ్రహ్మంబని దృప్తిం బొందినవాడు స్వరూప సుఖానుభవముగలవాఁడు గావున సాధన సహితమయిన ఏ కర్మమును బురుషుడాశ్రయించుచున్నాఁడో అదే కామము. ఆశ్రయమును అట్టి ఏయాశ్రయముఁ లేనివాఁడును, నిష్కాముడును, గనుకనే కర్మలందు బ్రవర్తించఁడు. కర్మ ప్రవృత్తి కామమూలకంబగుటవలన కామము లేమింజేసి ప్రవృత్తియు జరుగకుండుట యుక్తము. ఇక వాసనావశంబునఁ భిక్షాటనాదికమునం దొకానొకప్పుడు బ్రవర్తించునేని అప్పుడు కర్మఫలాసఙ్గమును కర్మలు దేనియందు ఫలించునో యది కర్మఫలము, లేక కర్మల ఫలింపఁజేయుకావున కర్మఫలము, లేక (కర్మలయొక్క ఫలముగావునఁ కర్మఫలము) అనగా దేహము. ఆ దేహమందలి యభిమానమున కర్తను, భోక్తను, వక్తను, శ్రోతను, ద్రష్టను నేననెడి దేహతాదాత్మ్యమును వదలి ఏ కర్మమునం దభిప్రవృత్తుడైన విద్వాం

సుడు పరుల దృష్టికి కర్మ చేయుచున్నవానివలె నున్నను తన దృష్టికి కించిత్తైనను చేయనే చేయఁడు. అత డెప్పుడు కర్మయునం దకర్మదర్శమున ఉపాధికృతంబులగు కర్మలతో నంటఁడని యర్థము.

అవ॥ ఇఁక నెవ్వఁడు వివేక వైరాగ్యములచే సాధన సంపత్తి గలవాఁడై సర్వ కర్మలను సన్న్యసించి శ్రవణ మననములచేఁ ఆత్మ తత్వమును దెలిసినవాడై నిదిధ్యాసన పరుఁడగుచున్నాఁడో అట్టి సన్న్యాసి శరీర యాత్రామాత్రరూపమయిన కర్మముఁజేయుచు బ్రహ్మ నిష్టచే నిర్మూలనంబయిన సంసార బంధముగలవాడై ముక్తుడగుచున్నాడని చెప్పుచున్నాఁడు. నిరాశీ ఇతి॥

శ్లో॥ నిరాశీర్యత చిత్తాత్మా త్యక్త సర్వపరిగ్రహః ।
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్॥ 21

నిరాశీః - ఆశలు లేనివాఁడును, యతచిత్తాత్మా - స్వాధీనమయిన చిత్తము, ఇంద్రియములు గలవాడును, త్యక్తసర్వపరిగ్రహః- విడువఁబడిన సమస్త వస్తు సమూహ్పాదనగలవాఁడునై, శారీరం + కేవలం + కర్మ - శరీరము నిలుచుటకు మాత్రము ప్రయోజనము గాగల భిక్షాటనాది కర్మను, కుర్వన్ - చేయుచున్న వాఁడయిన నరుఁడు, కిల్బిషమ్ - సంసార బంధమును, నాప్నోతి - పొందఁడు.

భా॥ నిశ్శేషముగా గతించిన ఆశీస్సులు (కామ విషయములు) ఎవనికి గలవో అతను నిరాశీః సర్వ కామరహితుఁడని యర్థము. ఆశలు లేని వాడగుటవల్ల కంథ కౌపీనములుదక్క తక్కినవి సర్వమును గ్రహించుటయందాసక్తి ఎవనికి లేదో అతను విడువఁబడిన పరిగ్రహము గలవాఁడు యోగనిష్టా పరుఁడగు యతి, చిత్తేంద్రియములను ఆత్మయందే నియమించును. అట్లే మనోదేహములు నిరోధించఁబడునదెవని చేతనో అతడు యతచిత్తాత్ముఁడు, లేక ఆత్మయందు

చిత్తమెవనిచే నిలుపఁబడినదో అతఁడు యతచిత్తాత్ముఁడు. అట్టి యత చిత్తాత్ముఁడై శారీరం శరీర స్థితి హేతువైన ప్రాణరక్షణమే ప్రయోజనముగాగల అహంకర్తృత్వాభిమాన శూన్యమయిన కర్మ చేసినను పాపమును పొందఁడు. ఓయీ! వృత్త్యాయాఽధభిక్షా చర్యం చరన్తి॥ అని ప్రాణరక్షణ హేతువగు భిక్ష యతికి విహితంబగుటవలన విహితమనుష్టించుటచే కిల్బిషము సంభవింపమివలన అప్రాప్తమగు కిల్బిష ప్రాప్తిని ప్రతిషేధించు టుచితముగాదుగదా - అంటే అది సరికాదు ఒకానొకచో కిల్బిషప్రాప్తి సంభవించుటవలన శరీరేంద్రియములు నిగ్రహించినవాడే యతచిత్తాత్మ - అట్టి యత చిత్తాత్మునకు వాగాదింద్రియములన్నియుఁ నియమింపఁబడినవే యగుటచే మౌనియగును. అట్టి మౌనియగు యతికి ఒకానొకప్పుడు అభిశస్తాదులయొద్దగూఁడ భిక్షాగ్రహణము ప్రసక్తించుటవలన అభిశస్త పతితవర్జితమ్ - అని శాస్త్రప్రతిషిద్ధము నాచరించుటచే కిల్బిషము సంభవించనే సంభవించుచున్నది. సమ్యగ్జ్ఞానమునకు ప్రతిబంధకమగునట్టి కిల్బిషమునే కర్మమునం దకర్మదర్శనమను అగ్నిచే నిర్దహించి ముక్తినొందుచున్నాఁడను. నాశయమునుఁ జెప్పుచున్నాఁడు. కుర్వన్నాప్నోతికిల్బిషమ్ - అని టీక మధుమాంసమద్యంచ తాంబూలం తైలమౌషధమ్। తాదృశ్యాన్యప్రవృత్తో యతేర్ధారాత్తథాకాన్తాచకాఞ్చనమ్॥ అని మిక్కిలి నిషిద్ధమైనను శరీర స్థితికారణమును ఏది లేనిచో శరీరముఁ బోవునో శ్రవణాదికమును సిద్ధించదో అది శారీరము. సర్పదంశము, నేత్రరోగము, ఉదరశూలము, మొదలగు మహోపద్రవములందు - ఔషధవదాశమనమాచరేత్ - అను శాస్త్రమువలన ఔషధ శేవారూపమయిన శారీర కర్మారూపమును ముఖ్యముగా ప్రయత్నించి చేయఁదగినది శ్రవణాదిక తత్పరుఁడగు యతి కిల్బిషమునుఁ బొందడు. మఱియు - నిత్యానిత్య వస్తువివేక వైరాగ్య తీవ్ర మోక్షేచ్ఛలచే తుచ్ఛవిషయ

ములయిన ఐహికాముష్మిక సుఖములమీఁది ఆశలనుండి విడివడినవాఁడై సర్వ పరిగ్రహమనగా ధర్మప్రజా సమ్పత్తికొఱకు భార్యాది పరిగ్రహములన్నియు మోక్షేచ్ఛచే 'నెవ్వనిచే నవి యన్నియు విడువఁబడినవో అట్టివాఁడు యతచిత్తాత్ముఁడు. యత చిత్తాత్మయనగ చిత్తమును కార్యకరణ రూపమగు బాహ్య వ్యాపారమునుండి మరలించుటె వనిచేతనో అట్టివాఁడై శారీరం శరీరోపాధికుఁడగుటవలన శరీరుఁడు అనగా ఆత్మ. ఆత్మనుఁ బొందించు శ్రవణాదికముగూఁడ శారీరమే యగును. బాహ్యములగు జపాది కర్మము సమస్తమును విడిచి అంతరమైన శ్రవణాదికమును కేవలమ్ దానినిమాత్రమే చేయుచు దుఃఖజనకమగు సంసార బంధమును పొందఁడు. కుర్వన్నాప్నోతికిల్బిషమ్- అని వచియించు భగవంతునిచే జపాది కర్మతోఁగూడ శ్రవణాదికముఁ జేసినను శ్రవణాదుల విడచి తద్వ్యతిరిక్తములైన కర్మ జేసినను అతికిల్బిషమునే పొందునని సూచితములగుచున్నది. అందువలన సన్యాసిచే శ్రవణాదికమే సర్వదా చేయఁతగినది. ఇతరములగు స్తోత్ర మంత్ర జపాదికము కర్తవ్యము కాదని సిద్ధము. అట్లు స్మృతి = నయానభిక్షుం సేవేత నియమాఁ పరత స్త్యజేత్ జిజ్ఞాసాయమ్ సమ్ప్రవృత్తో నాదిమే కర్మచోదనామ్॥ అనియు సన్యసనవణం కుర్యాన్నాఽన్యత్కుర్యాద్యతిః క్వచిత్॥ అనియు—

అవ॥ పరావరైక్య జ్ఞానాగ్నిచే నిర్దగ్ధమయిన అవిద్య తత్కార్యగ్రంధిగల జీవన్ముక్తుఁడగు విద్వాంసుఁడు శరీర యాత్రదక్క మరే కర్మయుఁ జేయవలసినది లేదని ప్రతిపాదించి నిదిధ్యాస పరుఁడగు మౌనియైన యతి అన్నమునుగాని తద్దాతనుగాని విచారించకనే దేహయాత్రఁ జేసినను ముక్తికి ప్రతిబంధము లేదని వచించి అజగరవృత్తితో యాదృచ్ఛికముగా లభించినదానిచే జీవనముఁ జేయు జీవన్ముక్తు

డే వృత్తియందుండునో అది అతనికి ముక్తి ప్రతిబంధముఁ గాదని శ్రీ భగవానుడిపుడు చెప్పుచున్నాఁడు. యదృచ్ఛేతి॥

శ్లో॥ యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః।
సమస్సిద్ధావసిద్ధౌచ కృత్వాఽపిన నిబధ్యతే॥ 22

టీ॥ యదృచ్ఛాలాభసన్తుష్టః - అయాచితముగా సంభవించిన యాహారపదార్థముతోఁ దృప్తిఁబొందినవాఁడును, ద్వన్ద్వాతీతం - శీతోష్ణాదిద్వంద్వములకు లక్ష్యపెట్టనివాఁడును, విమత్సరః - మాత్సర్యముఁ లేనివాఁడును, సిద్ధౌ + అసిద్ధౌ + చ - (ఆహారాదుల) యదృచ్ఛాప్రాప్తియందును అప్రాప్తియందును, సమః - తుల్యబుద్ధిగలవాఁడును, కృత్వాపి - (భిక్షాటనాదికముచు) చేసినను ననిబధ్యతే - కర్మబంధమునుపొందఁడు.

భా॥ ద్వంద్వములు నీవు నేను ఇదియది ఇష్టమనిష్టం శుద్ధమశుద్ధం ద్వైతమద్వైతం- ఈమొదలయినవి. ఇట్టివిపరీతజ్ఞానము లేక సర్వత్ర బ్రహ్మదృష్టిగలవాఁడు ద్వంద్వాతీతః ద్వంద్వములకతీతుఁడు కావుననే విమత్సరః ఈపరిదృశ్యమానమగు నామరూపాత్మక మంతయు నేనను జ్ఞానముఁగలవాఁడు గాన ఉత్కర్షాపకర్షబుద్ధిలేక సర్వత్రాత్మబుద్ధిగలవాఁడు గావుననే యదృచ్ఛాలాభసంతుష్టః ప్రయత్నములేక లభించిన లాభము. యదృచ్ఛాలాభము ప్రారబ్ధవశమున దనయంతనే లభించినది సత్పురుషులచే నియ్యఁబడినదిగాని యసత్పురుషులచే నీయఁబడినది గాని శుద్ధమయినదిగాని అశుద్ధమయినదిగాని కొంచమయినదిగాని గొప్పయైనదిగాని యైన అన్నాదికముచే తనే సంతృప్తిఁజెందినవాఁడునై సిద్ధావసిద్ధౌచ- ఆహారము సిద్ధించినను సిద్ధించకున్ననుఁ బ్రహ్మానందానుభవముచే దానుహర్షవిషాదములుగాని వివర్ణాదివికారములు గాని లేనివాఁడై శరీరయాత్రనుఁ గడపుచు అజగరమునుంబలె నుండు నియతిగల బ్రహ్మవేత్త ముక్తికి

ప్రతిబంధమునొందఁడు. (లోక) అజ్ఞానదృష్టికి ఆహారాది వైషమ్య ముచే ప్రతిబంధకదోషముఁ గలవాఁడునుం బోలెఁ గనఁబడినను విద్వాంసు డిది అంతయు బ్రహ్మస్వరూపుఁడనగు నేనే నను జ్ఞానముచే భోక్త భోగ్యము దాత ధేయము మొదలగు సర్వదృశ్యములును బ్రహ్మమాత్రముగా బ్రవిలాపితంబులగుటవలన అద్వితీయంబగు పరబ్రహ్మమందు ప్రతిబంధహేతువగు నితరవస్తువు సంభవించకపోవుటవలన ఈవిద్వద్దేహాధ్యాస విడినవెంటనే విదేహముక్తిని బొందుచున్నాఁడని యర్థము.

అవ॥ ఓయీ! ఇదియంతయుఁ నేనను బ్రహ్మమే యని సమస్తప్రపంచమునుఁ దానును బ్రహ్మమేనని ప్రత్యగ్దృష్టిచే సర్వదా జూచుచుండు బ్రహ్మవిదులగు జీవన్ముక్తులకు శరీరయాత్రారూపమగు కర్మము బ్రహ్మదృష్టిచేఁ బ్రవిలాపితంబగుటఁజేసి సత్తారహితమగుటవలన వారికి ముక్తిప్రతిబంధకముఁ గాకపోనీ లోకానుగ్రహేచ్ఛచేఁ గర్మమునందుఁ బ్రవృత్తుఁడగు విద్వాంసు డధికారిగాని అధికారిగాని వాఁడుగాని నేనుఁగర్తను నేనిదిచేయవలయు నని క్రియాకారకభేద దృష్టి నవలంబించి చేయు కర్మ మతనికి ముక్తి ప్రతిబంధకమేయగును. నాఽభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి॥ ఇత్యాది స్మృతినియమమువలన ననియా శంకింపగా అట్లుగాదు, బ్రహ్మవిదులగు మహాపురుషులచేఁ జేయఁబడు కర్మ లౌలికముగాని వైదికముగాని అది క్రియాకారక భేదభిన్నమైనను సర్వము బ్రహ్మమేయని సర్వత్ర బ్రహ్మదృష్టిచేతనే జేయఁబడుచున్నది గాని నేనిది జేయవలయునని భేదదృష్టిచేఁ జేయఁబడదు. కావున మహానుభావులగువారిచేఁ జేయఁబడు కర్మము అకర్మమేయగుటవలన వారిముక్తికి ప్రతిబంధించుటకు సమర్థముకాదను అభిప్రాయముతో చెప్పుచున్నాఁడు. గతంసగస్యేతి॥

శ్లో॥ గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః ।
యజ్ఞాయాచరతఃకర్మ సమగ్రం ప్రవిలీయతే॥ 23

గతసఙ్గస్య - (సర్వవిషయములందు) అభిమానములేనివాడును ముక్తస్య - కామాది సంసారమును విడచినవాడును, జ్ఞాన + అవస్థిత + చేతసః - బ్రహ్మజ్ఞానమందు నిలచిన మనస్సుగలవాడును, యజ్ఞాయ + ఆచరతః - భగవత్ప్రీతిగా యజ్ఞాది సత్కర్మల నాచరించుచున్నవాడును, అస్య - ఈజ్ఞానియొక్క, కర్మ - కర్మము, సమగ్రమ్ - పూర్వకర్మ ఫలములతోసహా, ప్రవిలీయతే - నశించుచున్నది.

భా॥ ముక్తస్య బ్రహ్మమునందే ఆత్మభావముకలుగుటచేత అహంమమాది అభిమానము విడువబడినవాడును నిరహంకారుడును కావుననే (గతసఙ్గస్య) పురుషుడు కర్మచేయుటయందాసక్తిగలవాడై ఆయాకర్మఫలములయందలి కామమునుగలవాడగుటచే (సంగమనగా కామము) పోయినకామముగలవాడు. నిష్కాముడు కావుననే జ్ఞానావస్థితచేతసః సర్వత్ర బ్రహ్మదర్శనము జ్ఞానము అందేనిలచిన యంతఃకరణముగలవాడును దృశ్యావగాహియగు వృత్తిని సదా బ్రహ్మాకారముగా జూచుచున్నవాడు (పొందుచున్నవాడు) ను యజ్ఞాయ సదా యజ్ఞాయ విష్ణువుకొఱకు లేక దేవతలకొరకు శ్రౌతస్మార్తాదులచే యజించుచున్నాఁడను వ్యుత్పత్తిచే (యజ్ఞులనగా బ్రాహ్మణాదులు వారికొఱకు (జాతియందేకవచనము) లోకహితమునకు ఆచరతః కర్మముల నాచరించువాడునగు అధికారికునియొక్క కర్మ నిత్యానుష్ఠితకర్మ సమగ్రమ్ త్రికరణకృతకర్మ మంతయు లేక కర్మాదిరూపమంతయు ప్రవీయతే బ్రహ్మబుద్ధిచే ప్రవిలాపితమయి సమూలనాశనమైనచో జన్మాదుల నొసగజాలదని యర్థము.

అ॥ ప్రవిలాపనప్రకారమును చెప్పుచున్నాఁడు. బ్రహ్మార్పణేతి.

శ్లో॥ బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌబ్రహ్మణాహుతమ్ ।
బ్రహ్మైవతేనగన్తవ్యం బ్రహ్మకర్మసమాధినా॥ 24

టీ॥ అర్పణమ్ - సృక్స్రువాది అన్నఆద్యములు అగ్నియందు హోమముచేయు పాత్రాదులు (కూడ), బ్రహ్మ - బ్రహ్మస్వరూపమే, హవిః - అన్నము నెయ్యి మొదలగు హోమద్రవ్యములును, బ్రహ్మ - బ్రహ్మమే, బ్రహ్మాగ్నౌ - బ్రహ్మస్వరూపమైన అగ్నియందు, బ్రహ్మణా - బ్రహ్మస్వరూపుడగు యజమానునిచేత, హుతమ్ - చేయబడు హోమమును, బ్రహ్మ - బ్రహ్మమే, బ్రహ్మ + కర్మ + సమా + ధినా - సర్వము బ్రహ్మస్వరూపమనెడి చిత్తైకాగ్రతతో యజ్ఞాదికర్మలాచరించు (వాని) తేన - (ఆబ్రహ్మజ్ఞాని) చేత, గన్తవ్యమ్ - పొందదగిన ఫలమును, బ్రహ్మైవ - బ్రహ్మమేను.

భా॥ అర్పణమ్=హవిస్సు దీనిచేనర్పింపఁబడుచున్నవి కావున అర్పణమనగా చమసము స్రుక్కు-స్రువము మొదలగునది సమస్తమును బ్రహ్మ బ్రహ్మమే అని బ్రహ్మవిదుఁడు చూచుచున్నాఁడు మూఢదృష్టిచే నేది రజతమో అదియే వివేకదృష్టిచే శుక్తి యెట్లగునో అట్లు అజ్ఞానదృష్టిచే నేదిచమసాదియజ్ఞ సాధమగునో అదియే బ్రహ్మవిదునిదృష్టిచేత బ్రహ్మమేయగుచున్నది. అని అర్థము బ్రహ్మహవిః యజ్ఞాగ్రమైన హవిస్సు చరుపురోడాశాదికము హోమముచేయదగిన ద్రవ్యము సమస్తమును బ్రహ్మముగనే చూచుచున్నాడు బ్రహ్మాగ్నౌ హోమమున కధికరణమగు అగ్నిని బ్రహ్మముగనే చూచుచున్నాఁడు. అట్టిబ్రహ్మస్వరూపమగు అగ్నియందు హుతమ్ హవనక్రియ యేదిగలదో అదియును బ్రహ్మముగనే చూచుచున్నాఁడు. బ్రహ్మకర్మసమాధినా సర్వము బ్రహ్మమాత్రముగా జూచుట యేదిగలదో అది బ్రహ్మకర్మము అట్టిసర్వాత్మారూఢచిత్తముగలవాడు బ్రహ్మకర్మసమాధి సర్వత్ర బ్రహ్మమాత్రముగా జూచునట్టి బ్రహ్మకర్మసమాధినిష్ఠునిచే

నేదిపొందదగినదియై యున్నదో (అట్టిదర్శనమునకు ఫలముగా బొంద వలసినదేదో) ఆ ఇదియే నేనని అదియె బ్రహ్మమగుచున్నదని లోక హితార్థము ప్రవర్తించు అధికారపురుషుడగు బ్రహ్మవిదునకు సాధన సహితమైన సర్వకర్మమును బ్రహ్మవృత్తిచే బ్రహ్మమాత్రముగా ప్రవిలాపితంబగుటవలన సత్తాహీనంబగుటచే అకర్మమే యగుటంజేసి అట్టికర్మముతో నతనికి సంబంధము లేదని సిద్ధించుచున్నది. ఇందుచే చ లనాత్మకమగు క్రియను నిరోధించుట యశక్యంబగుటవలన విద్వాం సునకుఁ గూడ సదాక్రియ జేయవలసిరాగా వివేకియగువానికి వ్యర్థ వ్యాపారాదులకంటె వైదికకర్మములందు ప్రవృత్తి భూషణంబును మనస్సంతోషకరంబును లోకహితార్థంబగుంగాని బాధజనకముకాజా లదు. అందువనన బ్రహ్మదృష్టిచేతనే బ్రహ్మవేత్తలగు సత్పురుషులు ప్రవర్తింపవలెనని సూచించబడుచున్నది.

అ॥ పూర్వము బ్రహ్మార్పణం బ్రహ్మహవిః అనుమంత్రముచే చమసాదులందు బ్రహ్మమాత్రత్వ దర్శనరూపమైన జ్ఞానమను యజ్ఞ రూపమున బ్రతిపాదించి ఆజ్ఞానయజ్ఞమే సాక్షాన్మోక్షసాధనంబగుటచే దేవాదియజ్ఞంబులకంటె సర్వోత్తమంబని తెలుపుటకును మోక్షము నకు పరంపరసాధనములగు దైవాదియజ్ఞములను ముముక్షువులు తమ యధికారానుసారముగా చిత్తశుద్ధికొఱకు జేయవలయునని సూచిం చుటకొరకు దైవాదియజ్ఞములను నిరూపించుచున్నాఁడు. దైవ మేవాపరేతి.

శ్లో॥ దైవమేవాపరేయజ్ఞం యోగినః పర్యుపాసతే।
బ్రహ్మాగ్నావపరేయజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి॥ 25

టీ॥ అపరే + యోగినః - కొందఱుకర్మనిష్ఠులు, దైవమ్ - ఇంద్రాదిదేవతలనుద్దేశించిచేయఁబడు, యజ్ఞమేవ - యజ్ఞమునే, పర్యు పాసతే - ఫలమును కోరిజేయుచున్నారు, అపరే - మఱికొందరు,

యజ్ఞేనైవ - బ్రహ్మాత్మైక్యత్వభావనచేతనే, యజ్ఞమ్ - ఉపాధివిశిష్టాత్మను (జీవుని), బ్రహ్మాగ్నౌ - నిరుపాధికపరబ్రహ్మమనుయజ్ఞమందు, ఉపజుహ్వతి - హోమముజేయుచున్నారు.

భా॥ ఇంద్రాదిదేవతల నుద్దేశించిజేయు యజ్ఞముదైవము. అట్టి దైవయజ్ఞమునే శ్రౌత స్మార్తరూపమున మోక్షమునుఁ గోరునట్టి కొందరు కర్మయోగులగు గృహస్తులు చిత్తశుద్ధికొఱకు (పర్యుపాసతే) అనుష్ఠించుచున్నారు. ఇట్లు వైదికమగు దైవయజ్ఞమునే గృహస్తులుచేయవలెనని సూచించి బ్రహ్మవిదులగు యతులు మాత్రము ముక్తికొఱకు ఈజ్ఞానయజ్ఞమునే చేయవలయునని చెప్పిన జ్ఞానమునే ప్రకారాంతమున వర్ణించుచున్నాఁడు (అపరే) గృహస్తులుగాని యతులు శ్రవణాదులచే ఆత్మతత్వమును దెలిసినవారలై తాము బ్రహ్మాగ్నౌ సత్యంజ్ఞాన మనంతంబ్రహ్మ ఆనన్దో బ్రహ్మ తదేతద్బ్రహ్మాఽపూర్వ మనపరమ్ ఇత్యాది శ్రుతిప్రసిద్ధము నిర్విశేషము సచ్చిదానందఘనమగు పరంబ్రహ్మమేది గలదో అదియే యగ్ని అవిద్యాతత్కార్యములను వనమును దహించునది యగుటవలనను సోపాధికాత్మయను ఆహుతిని బ్రక్షేపించుట కధికరణమగుటవలనను పరబ్రహ్మము అగ్నియనిఁ జెప్పఁబడుచున్నది. ఆబ్రహ్మాగ్నియందు (యజ్ఞమ్) యజ్ఞమును పామరులచే నేనుభోక్తనని విశేషోపభోగములచే యజింపబడుచున్నాఁడు కావున (యజ్ఞుఁడు) అనగా సోపాధికుడగు ఆత్మయజ్ఞుడు అట్టిఆత్మను యజ్ఞేనైవ ఆత్మచే నిర్విశేషస్వరూపునిచేతనే ఉపజుహ్వతి నేను బ్రహ్మమును అని సోపాధిక మయినట్లు తోఁచుచున్న నేను అను అహంపదార్థమును వివేకముచే నిర్విశేషునిగా నిశ్చయించి బ్రహ్మముకంటె అభిన్నునిగా ననుభవించుచున్నారని యర్థము లేక యజ్ఞమ్ ఆత్మను యజ్ఞేనైవ యజ్ఞోవైవిష్ణుః అను శృతివలన సోపాధికుడగు నీశ్వరునితోఁగూడ నుపజుహ్వతి- సోపాధికుడగు నాత్మను సోపాధికుడగు

నీశ్వరుని ఇద్దఱిని ఆయాయుపాధినుండి విడదీసి ఇద్దరకునుఅధిష్ఠానభూతము తురీయము నిర్విశేషమగు బ్రహ్మముతో అభిన్నులనుగా జూచుచున్నారు. ఎట్లు తరంగ బుద్బుదములను వానినామరూపములనుండి విడదీసి వానియాధారమయిన సముద్రముతో అభిన్నములనుగాజూతురో అట్లని అర్థము.

అ॥ ఇట్లు బ్రహ్మాదులు చేయవలసిన జ్ఞానయజ్ఞమును బ్రతిపాదించి బ్రహ్మవిదులు కానివారు చేయవలసిన ఇతరయజ్ఞములను జెప్పుచున్నాఁడు శ్రోత్రాదితి.

శ్లో॥ శ్రోత్రాదీనీన్ద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి।
శబ్దాదీన్విషయానన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి॥ 26

టీ॥ అన్యే - కొందరు (నైష్ఠికబ్రహ్మచారులు), శ్రోత్రాదీనీ - శ్రోత్రము మొదలైన, ఇంద్రియాణి - ఇంద్రియములను, సంయమాగ్నిషు - నిగ్రహమనెడి అగ్నియందు, జుహ్వతి - హోమముజేయుచున్నారు, అన్యే - మఱికొందఱు, శబ్దాదీన్ - శబ్దము మొదలైన, విషయాన్ - విషయములను, ఇంద్రియాగ్నిషు - ఇంద్రియములను అగ్నియందు, జుహ్వతి - హోమముజేయుచున్నారు.

భా॥ అన్యే పైనజెప్పఁబడిన బ్రహ్మవిదులకంటే వేరయిన ముముక్షువులగు నైష్ఠిక బ్రహ్మచారి ప్రముఖులు ఇంద్రియాణి శ్రోత్రాది జ్ఞానేంద్రియములను వాగాదికర్మేంద్రియములనుఁగూడ సంయమాగ్నిషు (సంయమ మనగా ఆయాఇంద్రియములను విషయముల నుండి మరలించి ఆయాస్థానములందుంచుట) ఇంద్రియము లనేకములుకావున సంయమములకు బహువచనము సంయమములను అగ్నులయందు శ్రోత్రాదీంద్రియాహుతులును జుహ్వతి ఇంద్రియనిగ్రహరూపమయిన యజ్ఞమును జేయుచున్నారని యర్థము అన్యే వీరికంటే ఇతరులగు ముముక్షువులగు గృహస్థులు స్వధర్మమునందున్నవారలై

శబ్దాదివిషయములను నిషిద్ధములుకానివానిని యోగ్యకాలమునందే ఇంద్రియాగ్నిషు ఇంద్రియములను అగ్నులందే ఉంచుటయనునియమ అగ్నియందు జుహ్వతి హోమము జేయుచున్నారు. విషయానుభవనియ మమే గృహస్థులకు యజ్ఞమని అర్థము.

శ్లో॥ సర్వాణీన్ద్రియకర్మాణి ప్రాణకర్మాణిచాఽపరే।
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతిజ్ఞానదీపితే॥ 27

టీ॥ అపరే - మఱికొందఱు, సర్వాణీన్ద్రియకర్మాణి - సమస్తములగుజ్ఞానాదిఇంద్రియములను వాటివాటి వ్యాపారములను, ప్రాణకర్మాణి+చ - పంచప్రాణములు వానివ్యాపారములుగూడ, జ్ఞానదీపితే - గురూపదిష్టస్వానుష్ఠానవివేకముచే బ్రకాశింపఁజేయఁబడిన, ఆత్మసంయమయోగాగ్నౌ - ఆత్మవిషయకసమాధియనెడి బ్రహ్మజ్ఞానయోగాగ్నియందు, జుహ్వతి - హోమముఁజేయుచున్నారు.

భా॥ మఱియును, పైజెప్పినవారికంటె ఇతరులు కొందఱుయతులు, ధ్యాననిష్ఠులు, (ఇంద్రియకర్మాణి) జ్ఞానేంద్రియములయొక్కయు, కర్మేంద్రియములయొక్కయు, కర్మములను (శ్రవణదర్శనాదులు, వచనదానాదులు) ప్రాణకర్మాణిచ=అపానవ్యానాది భేదములచే, భిన్నములగు ప్రాణములయొక్క కర్మములను ఉచ్ఛ్వాసనిశ్వాసనిమేషోన్మేష జృంభణోద్గారాది కర్మములను, సర్వాణి - సమస్తకర్మములను జ్ఞానదీపితే - ఆత్మవిషయజ్ఞానముచే, చక్కగాపొందింపఁబడిన, ఆత్మసంయమయోగాగ్నౌ - ఆత్మయందు, స్వస్వరూపమునందు, సంయమయోగము, మనోనిరోధము, సమాధి, అదియే అగ్ని దానియందు ప్రాణకర్మములను, ఇంద్రియకర్మములనుఁగూడ। జుహ్వతి - ప్రాణవ్యాపారములను, ఇంద్రియవ్యాపారములను, నిరోధించి - ఎల్లప్పుడును, ఆత్మనే యనుభవించుచున్నారని యర్థము.

అ॥ వీనినిగూడ ముముక్షువులు చేయవలయునని సూచించుటకై తిరిగి యజ్ఞాంతరములను గూడఁ జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ద్రవ్యయజ్ఞాస్తపో యజ్ఞా యోగయజ్ఞాస్తథాఽపరే।
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయస్సంశితవ్రతాః॥ 28

టీ॥ అపరే - కొందఱు, ద్రవ్యయజ్ఞాః - ద్రవ్యమును సత్పాత్రమందు దానముచేయుటయే యజ్ఞమని తలంచి, యట్లుచేయుచున్నారు. (అపరే) మఱికొందఱు, తపోయజ్ఞాః - కృచ్ఛ్రచాంద్రాయణోపవాసాదితపస్యలు చేయుటయే యజ్ఞమనితలంచి యట్లుచేయుచున్నారు, (అపరే) - ఇంకకొందరు, యోగయజ్ఞాః - ప్రాణాయామాది అష్టాంగయోగములే యజ్ఞములని దలంచి అట్లుచేయుచున్నారు, తథా - ఆలాగే, అపరే - మఱికొందఱు, స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ - వేదాధ్యయనమే యజ్ఞమనియు, వేదాంగములఁ జదివి, అర్థవిచారణజేయుటే యజ్ఞమనియు దలచి వానినే జేయుచున్నారు. యతయః - ఇట్టియజ్ఞములఁ జేయుటకుఁ బ్రయత్నము జేయువారు, సంశితవ్రతాః - కఠినమగువ్రతనిష్ఠగలవారలుగా బ్రవర్తింతురు.

భా॥ చెప్పినదానికంటె అపరే - ఇతరులు కొందరు ముముక్షువులు, ద్రవ్యయజ్ఞాః - సత్పాత్రములందు, నియమంబున - శ్రద్ధతోఁ, ద్రవ్యము వినియోగించుటను, ఇదియే మాకు యజ్ఞమని ఎవ్వరనుష్ఠించుచున్నారో వారు, ద్రవ్యయజ్ఞులు. మఱికొందరు తపోయజ్ఞాః తపస్సును, చాంద్రాయణ- ప్రాజాపత్య కృచ్ఛ్రాదిరూపమును లేక ఉపవాసాదిరూపమును ఇదియేమాకు యజ్ఞమని యవరు చేయుచున్నారో వారు తపోయజ్ఞులు. మఱికొందఱు యోగయజ్ఞాః - యోగమనగా ఆసన ప్రాణాయామాద్యంగములతోఁ గూడినది లక్ష్యమునందు చిత్తస్థైర్యరూపము. అదియే యజ్ఞముగాగలవారు. యోగయజ్ఞులు అట్లుకొందరు (స్వాధ్యాయజ్ఞానయజ్ఞాః) తస్యవాఽపతస్యయజ్ఞస్య ద్వా

వనధ్యాయశా యదాత్మా౽శుచిర్యద్దేశః॥ అను శ్రుతియందుఁ జెప్పఁ బడిన రెండ నధ్యాయనములను విడచి సదా వేదపారాయణమే మాకు యజ్ఞంబని యధ్యయనమును నియమంబున నెవ్వరుచేయుచున్నారో వారు స్వాధ్యాయయజ్ఞులు. అట్లుకొందరు జ్ఞానయజ్ఞులు జ్ఞానశాస్త్ర పరిశీలనమే మాకు యజ్ఞమని సదా యవరుచేయుచున్నారో వారు జ్ఞాన యజ్ఞులు. ఇట్లు మోక్షముకొఱకు యతయః - యత్నముచేయు వారు, సంశితవ్రతాః. ఆయా తమతమ నిష్ఠయందు సంశితము మిక్కిలి తీక్ష్ణమయినవ్రతము నియమముగలవారు పెక్కండ్రుగలరు. ఇట్లు ద్రవ్యత్యాగము, తపస్సుయోగము, స్వాధ్యాయపారాయణము, శాస్త్రపరిశీలనము - ఇవి యజ్ఞములని సూచితంబగుచున్నవి.

అ॥ ప్రాణాయామముగూడఁ బాపక్షయార్థి యగు ముముక్షువునకు యజ్ఞమేయగును. దానించేయవలయునని సూచించుటకై జెప్పుచున్నాడు.

శ్లో॥ అపానే జుహ్వతిప్రాణం ప్రాణేపానంతథాపరే।
ప్రాణాపానగతీరుద్ధ్వా ప్రాణాయామపరాయణాః॥

టీ॥ ప్రాణాయామపరాయణాః - ప్రాణాయామముచేయువారలగు, అపరే - మఱికొందఱు, ప్రాణాపానగతీ+రుద్ధ్వా - ప్రాణాపానవాయువులగతులను నిగ్రహించి (కుంభించి) అపానే+ప్రాణమ్ - అపానవాయువ్యాపారమందు ప్రాణవాయువ్యాపారమును(పూరించి,) తథా - ఆప్రకారమే, ప్రాణే+అపానమ్ - ప్రాణవాయువ్యాపారమందు అపానవాయువ్యాపారమును (రేచకమును) జుహ్వతి - వేల్చుచున్నారు. (అనగా హోమము జేయుచున్నారు.

భా॥ కొందరు ముముక్షువులు అపానే - అపానవృత్తియందు (వాయువుప్రవేశించునాడియందు) ప్రాణమ్ - ప్రాణవృత్తిని, జుహ్వతి - నాసికద్వారమునందు, ఆయాకాలము నెఱిఁగి పూరకమను పేరు

గల ప్రాణాయామము చేయుచున్నారని యర్థము. అట్లు కొందరు ప్రాణేపాణవృత్తియందు వాయువు వెడలునట్టి నాడియందు, అపానం- అపానవృత్తిని, జుహ్వతి - రేచకప్రాణాయామమునే చేయుచున్నారని యర్థము. కొందఱు ప్రాణాయామగతి ముఖనాసికలనుండి వెలుపలికి వాయువెడలుట ప్రాణగతి. వానినుండి లోపలికి వాయువు ప్రవేశించుట అపానగతి. ఈప్రాణాపానగతులను రుద్ధ్వా - నిరోధించి, ప్రాణాయామనిరతులగుచున్నారు. కుంభకమను పేరుగల ప్రాణాయామమును జేయుచున్నారని యర్థము. లేక ఇతరులు కొందరు ప్రాణాయామపరాయణులగు ముముక్షువులు, ప్రాణాపానములయొక్క గతులను వాయువుయొక్క నిర్గమప్రవేశములను త్రికూటమునందు నిరోధించి యంత హృదయమునందు ప్రాణమునందపానమును అపానమునందుప్రాణమును వేల్చుచున్నారు. ప్రాణముతో అపానమును అపానముతో ప్రాణమునుం జేర్చుచున్నారు.(ఒకటిజేయుచున్నారు.) అందుచే సమస్తనాడులందునున్న పాపము (మలినము) సమస్తము భస్మమగుచున్నదని యర్థము. లేక ప్రాణే అపానం జుహ్వతి పూరకముజేయుచున్నారు. అంత ప్రాణాపానగతిరుద్ధ్వా కుంభకముచేసి అట్లు అపానే ప్రాణంజుహ్వతి రేచకముచేయుచున్నారు.

శ్లో॥ అపరేనియతాహారాః ప్రాణాన్ప్రాణేషు జుహ్వతి॥ 30

టీ॥ అపరే - మఱికొందఱు, నియతాహారాః - (సన్తః) పరిమితమైన యాహారమును భుజించువారగుచు, ప్రాణాన్ - ఇంద్రియవ్యాపారములను, ప్రాణేషు - వశీకృతేంద్రియములందు, జుహ్వతి - హోమముంజేయుచున్నారు.

భా॥ అపరే - ఇతరులు కొందఱు ముముక్షువులు నియతాహారాః- స్వల్పమైన యాహారముగలవారై క్షీరముమొదలగు అల్పాహారముగలవార్లై అంతర్వాయువులు వశమగుటకొఱకు ప్రాణాన్ అంత

ర్వాయువులను ప్రాణేషు ఆ వాయుభేదములందు జుహ్వతి వస్తి ధౌతి మొదలగు క్రియలచే అంతశ్శోధనము చేయుచున్నారని యర్థము.

అ॥ ఇట్లు దైవాదియజ్ఞములను నియమంబున జేయువారలకు యజ్ఞానుష్ఠానఫలము జెప్పుచున్నారు.

శ్లో॥ సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః
యజ్ఞశిష్టామృతభుజో యాన్తి బ్రహ్మ సనాతనమ్॥ 30

టీ॥ ఏతే + సర్వేఽపి - ఈ సమస్తమైనవారలును, యజ్ఞవిదః - యజ్ఞమును దెలిసినవారు, యజ్ఞ + క్షపిత + కల్మషాః - యజ్ఞముచేత నశింపఁజేయబడిన పాపములుగలవారు, యజ్ఞశిష్టామృతభుజః - నిత్యనైమిత్తికములైన పంచమహాయజ్ఞములను జేయగా మిగిలిన యమృతమనఁబడు నన్నమును భుజించువారు సనాతనం బ్రహ్మ - శాశ్వతమైన బ్రహ్మమును (స్వరూపమును) యాంతి - పొందుచున్నారు.

భా॥ యజ్ఞవిదః - యజ్ఞములను బొందువారలు అనుష్ఠించువారలు కావున యజ్ఞవిదులనగా దైవాదియజ్ఞములననుష్ఠించువారలు ఏతే - ఈ చెప్పఁబడినవారు సర్వేఽపి - అందరును యజ్ఞశిష్టామృతభుజః - యజ్ఞానుష్ఠానానంతరము కలుగునదిగాన వీరియన్నము యజ్ఞశిష్టము యజ్ఞశిష్టమే అమృతము. దానిభుజించువారలు కావున యజ్ఞశిష్టామృతభుజులు లేక యజ్ఞానుష్ఠానముచే మిగిలినది గావున యజ్ఞశిష్టము. అది నిత్యమగుటవలన అమృతము అనగా కాలము భోజనసంబంధియగుటవలన అమృతశబ్దముచేఁ గాలము చెప్పఁబడుచున్నది. యజ్ఞశిష్టమగున యమృతము కాలమేదిగలదో దానియందు భుజించువారలు కావున యజ్ఞశిష్టామృతభుజులు అట్టివారలై యజ్ఞక్షపితకల్మషాః నియమముచే అనుష్ఠింపఁబడిన యజ్ఞములచే నశింపఁ జేయఁబడిన కల్మషములుగలవారలై యజ్ఞానుష్ఠానముచే నిశ్శేషముగా నశించిన జ్ఞానప్రతిబంధకములుగలవారలై ఒక్కమారు ఉపదేశించినమాత్రముననే

సద్గురువులవలన నాత్మజ్ఞానమునొంది సనాతనం నిత్యమగు బ్రహ్మ సచ్చిదానందైకరసమయిన బ్రహ్మమును యాంతి పొందుచున్నారు. జ్ఞానము పుట్టనియెడల క్రమంబుగ నైనను ముక్తులగుదురుగాని రిక్తులు గారనియర్థము.

అ॥ చెప్పబడిన యజ్ఞములందు నొకానొకటిగూడ చేయనిదుష్ట స్వభావుఁడగు దౌర్భాగ్యవంతునకు అననుష్ఠానఫలము చెప్పుచున్నాడు. నాయమితి.

శ్లో॥ నాఽయంలోకోఽస్త్యయజ్ఞస్యకుతోఽన్యః కురుసత్తమ॥ 31

టీ॥ హేకురుసత్తమ - ఓకురుకులశ్రేష్ఠుడవగుఅర్జున, అయజ్ఞస్య - ఈచెప్పఁబడినయజ్ఞములలోనే యొకటినిఁ జేయనివారికి, అయం + లోకః - ఈలోకము, నాస్తి - లేదు, అన్యః - పరమగు స్వర్గమును, కుతః - ఎక్కడిది.

భా॥ అయజ్ఞస్య యవ్వనికి మీఁదఁజెప్పిన యజ్ఞములంఁదొకటిగూడ మోక్షసాధనమగుయజ్ఞము లేదో అతడు అయజ్ఞుడు. అట్టి మోక్షధర్మశూన్యుడగు దుర్బుద్ధికి అయం + లోకః - లోక్యతే చూడఁబడుచున్నది. కావున లోకము అనగా దేహము ముక్తిసంపాద్యమునకు యోగ్యమయిన ఈమనుష్యదేహమే నాస్తి - లేదు వీనికంటె అన్యః - ఇతరమగు దైవముగాని బ్రాహ్మముగాని శైవముగాని కుతః ఏకారణమువలన అధర్మనిష్ఠునకు అసాధారణకారణసాధ్యమయిన యుత్తమశరీరము శిద్ధించుటెట్లని యభిప్రాయము.

అ॥ ఈయజ్ఞములు శాస్త్రములు నీచే గల్పింపబడినవియేనను ఆశంకయందు కల్పితములు కావు. అవి కేవల వేదమూలకంబులని చెప్పుచున్నాఁడు. ఏవ మితి.

శ్లో॥ ఏవంబహువిధాయజ్ఞా వితతాబ్రహ్మణోముఖే।
కర్మజాన్ విద్ధితాన్ సర్వానేవం జ్ఞాత్వావిమోక్ష్యసే॥ 32

టీ॥ ఏవం - ఇట్లు, బహువిధాః - పలువిధములగు, యజ్ఞాః - యజ్ఞములు, బ్రహ్మణః + ముఖే - వేదమందు, వితతాః - సవిస్తర ముగా జెప్పఁబడియున్నవి, సర్వాన్ + తాన్ - ఆసమస్తమైనయజ్ఞము లును కర్మజాన్ - కర్మమువలనఁ బుట్టినవానిఁగా విద్ధి - తెలియుము, ఏవమ్ - ఈవిధముగా, జ్ఞాత్వా - తెలిసికొని, విమోక్ష్యసే - బంధ మునుండివిడువగలవు.

భా॥ ఏవం దైవమేత్యాదిగా బహువిధాః బహుప్రకారముల గు యజ్ఞాః ఈచెప్పఁబడినయజ్ఞములు బ్రహ్మణః వేదముయొక్క ము ఖే ముఖముచేతనే వితతాః విస్తరింపఁబడినవి. ప్రతిపాదింపఁబడినవని యర్థము. ఓయీ యజ్ఞవిదోయాంతి బ్రహ్మసనాతనమ్మనుటచే యజ్ఞ ములుకూడ సాక్షాన్మోక్షసాధనములని తెలియవచ్చుచున్నదిగదా. జ్ఞా నప్రియాసగూడవల అనిశంకింపఁగా అట్లుకాదు. అవియన్నియు కర్మములేయగుటవలన నకర్మణానప్రజయా ఇత్యాదిబహుశ్రుతివిరోధ మువలన నిత్యఫలము కర్మలీయజాలవు అవి యనిత్యఫలమునే యిచ్చున ని సూచించుచుటకై చెప్పుచున్నాఁడు.కర్మజాన్ క్రియాంకురువిద్ధికా రకమ్. అనిచెప్పబడుటవలన కర్మకారములవలనఁబుట్టినవి. కర్మజము లు వాగాదింద్రియములవలనఁబుట్టినవి. కర్మములు అకర్మజములగు తాన్ సర్వాన్ ఆయజ్ఞములన్నియు కర్మములుగానే తెలిసికొనుము. ఓయి వాగాదింద్రియవ్యాపారజన్యములయినను ఆయజ్ఞములు అపూ ర్వములుగదా యందువేని అపూర్వములే అయినను అవికర్మలుగాక తప్పదు. అందువలననేయవి అనిత్యఫలములనిచ్చునవి. ఏవం జ్ఞాత్వా ఇట్లుతెలిసి నిత్యఫలమునొసంగునట్టి జ్ఞానమునొంది సంసారమునుండి విముక్తుడవుకమ్ము. కాని అనిత్యఫలదంబులగు యజ్ఞములనేపొందిన చో ముక్తుడవుకాజాలవని యర్థము.

అ॥ అందువలననే బ్రహ్మార్పణమను మంత్రముచే బ్రతిపాదింపం బడిన జ్ఞానయజ్ఞము సాక్షాన్మోక్షైకసాధనంబగుటవలన వ్యవహితసాధనములగు దైవాదియజ్ఞములకన్న శ్రేష్ఠమైనదని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ శ్రేయాన్ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరన్తప।
సర్వంకర్మాఖిలంపార్థ జ్ఞానే పరిసమాప్యతే ॥ 33

టీ॥ హేపరంతప - ఓఅర్జునుఁడా, ద్రవ్యమయాత్ - ద్రవ్యసాధనసాధ్యమైన, యజ్ఞాత్ - యజ్ఞముకంటె, జ్ఞానయజ్ఞః - జ్ఞానయజ్ఞము, శ్రేయాన్ - మిక్కిలిశ్రేష్ఠమైనది, హేపార్థ - ఓయిఅర్జునుడా సర్వ + కర్మ - సమస్తకర్మములు, అఖిలమ్ సత్ - నాశనముకానివగుచు, జ్ఞానే - బ్రహ్మజ్ఞానమందు, పరిసమాప్యతే - అంతర్భూతములైయున్నవి.

భా॥ ద్రవ్యమయాత్ ద్రవ్యమంత్రతంత్ర క్రియాదిసాధ్యమై అనిత్య అనిత్యము అల్పమునగు స్వర్గాదిఫలహేతువగు యజ్ఞాత్ మీఁదచెప్పిన సమస్తయజ్ఞసమూహమునకంటె నిత్యము నిరతిశయము ఆనందము మోక్షైకఫలదమగు జ్ఞానమనుయజ్ఞము మిక్కిలి శ్రేష్ఠము. ఎందువలననగా పురుషునకు కర్తవ్యమగు శ్రౌతస్మార్తాది లౌకికకర్మమేదేది యెంతగలదో అది అంతియు నిశ్శేషముగా ఏకమగుజ్ఞానమనుయజ్ఞముననే పరిసమాప్తమగుచున్నది. ఏరుదాటినవానికెట్లు తెప్పతోయ్యతోపని లేదో అట్లు జ్ఞానముపొందినవానికిచేయవలసినకర్మయేమియు లేదనియర్థము లేక జ్ఞానముపొందబడగానే అనేక బ్రహ్మకల్పములవరకు జేసిన ఆగామిసంచితకర్మము సర్వము నిశ్శేషముగా పరిసమాప్తమగుచున్నది. ఎట్లు సూర్యప్రకాశముచే చీకటినశించుచున్నదో అట్లు సర్వకర్మములు ఫలములతో నిర్మూలించుననియర్థము. లేక యథాకృతాయవిజితాయాధరేయాస్సంయన్తి అను శృతిజెప్పబడినవిధమున లోకమునంతటను బుణ్యవంతులగువారలు యజ్ఞదానత

హోవ్రితాది పుణ్యకర్మమేమేమిచేయుదురో ఆపుణ్యకర్మమంతయును జ్ఞానముపొందఁబడిన విద్వాంసునకుప్రాప్తమగుచున్నది. జ్ఞానముపొం దుటచే విద్వాంసుఁడుసర్వకర్మలననుష్ఠించినవాఁడగుచున్నాఁడనియర్థము.

అ॥ ఇట్టిఅతిశయముగలజ్ఞానము నాకెట్లుసిద్ధించుననగాఁ జెప్పు చున్నాఁడు తద్విద్ధీతి.

శ్లో॥ తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేన శేవయా ।
ఉపదేక్ష్యంతి తేజ్ఞానం జ్ఞానినస్తత్వదర్శనః ॥ 34

టీ॥ (హేపాండవ ఓయర్జునుఁడా) తత్వదర్శినః - తత్వము నెఱిం గిన, జ్ఞానినః - జ్ఞానులు, యత్ + జ్ఞానమ్ - ఏబ్రహ్మజ్ఞానమును, తే - నీకొఱకు, ఉపదేక్ష్యంతి - ఉపదేశింపఁగలరో, తత్ - ఆజ్ఞానమును ప్రణిపాతేన- సాష్టాంగనమస్కారముచేతను, పరిప్రస్నేన - అడుగుట చేతను, శేవయా- గురుశుశ్రూష చేతను, విద్ధి - తెలిసికొనుము.

భా॥ ఏదిమఱిద్రవ్యయజ్ఞాదులకంటే బ్రశస్తతరము సాక్షాన్మో క్షఫలప్రదమునగునో తత్ ఆజ్ఞానమును గురువులవలన వారిని తమకు బ్రసన్నులుగాజేసికొని వారివలన నెఱుంగుమనియర్థము. దేనిచేఁగురువు లుబ్రసన్నులయి అత్యంతరహస్యమయినను ఈజ్ఞానమును నాకుపదే శింతురనఁగా జెప్పుచున్నాఁడు.

ప్రణిపాతేన ప్రణిపాతమనగ (లజ్జాభిమానవర్జితమగు) సాష్టాం గనమస్కారముచేతను సేవయా ఆయాకాలములందు మనోవాక్కా యాదులందలి అహంమమాదిభ్రాంతిరహితమగు నిష్కల్మషమగు శు శ్రూషచేతను పరిప్రశ్నేన సమయమునుగని పెట్టి వినయవిధేయతతో సమీపించి మృతుభావమున జేయుప్రశ్నచేతను బంధమననేది మో క్షమననేది విద్యావిద్యలెట్టివి ఆత్మలననెవ్వడు పరమాత్మననెవడు ఆ త్మానాత్మలనైక్యమెట్లు చెప్పుడని ఈమొదలగు వివేకవాక్యముఁల చేత ప్రశ్నించుటచేతను ఈవిధమున ప్రణిపాతశుశ్రూషవివేకధర్మ

దీక్షనిర్మలస్వభావాదులుగల నీయందు శ్రద్ధాభక్తులను బాండిత్యమును ఉపదేశయోగ్యతయు గనిపెట్టి జూచి యుత్తముడని దెలిసినగురువులు ప్రసన్నులయి (జ్ఞానినః) శాస్త్రజన్యజ్ఞానముగలవారు, తత్వదర్శనః సాక్షాత్కారజన్యమగు వస్తుతత్వజ్ఞానముగలవారు ఈశాస్త్రజ్ఞాన స్వరూపజ్ఞానములు రెండునుగలవారలు ఉపదేశించినజ్ఞానమే సంసార నివర్తకంబగును గావున గురువునందు రెండు విశేషణంబులుండితీర వలెను. ఇట్టిలక్షణములతో గూడినగురువులు తే శమదమాదిసాధన సంపన్నుండవగు నీకొఱకు జ్ఞానమ్- బ్రహ్మాత్మైక్యత్వబోధకము నిశ్శేషముగా సంసారభ్రమము నశింపఁజేయునది యగు జ్ఞానము ఉపదేక్ష్యంతి దయచే ననుగ్రహింతురని యర్థము. శ్రోత్రియం బ్రహ్మనిష్ట మను శృతిఁ జెప్పుటవలన జ్ఞానినః అనుటచే తత్వముబోధించుటయందు గురువులకు సర్వశాస్త్రార్థపరిజ్ఞానంబును తత్వదర్శనః అనుటచే వస్తువిషయుంబున అప్రతిబద్ధమగు ననుభవంబును ఉండవలయునను అభిప్రాయముచే రెండువిశేషణములు జెప్పఁబడినవి. ఇక బహువచనమో బహుభ్యశ్రోతవ్యం బహుధా అను న్యాయము ననుసరించి అనేకమంది గురువులున్నచో వారిలో నొకడుమాత్రమే బ్రహ్మవిత్తముడు లభించును. వానివలననే సంసారభ్రమనాశకంబగు సమ్యజ్ఞానము సలక్షణముగా లభించవలసినదేగాని అనేకమంది గురువులచే లభింపదగినదికాదు. శ్రోత్రియంబ్రహ్మనిష్టం అని ఏకవచనమునే శృతివచించుటవలన ఉపసీదేదేకమేపసద్గురుం బ్రహ్మవిత్తమం అను వచనమువలనగూడ శాస్త్రము తత్వము పూర్ణముగా తెలిసిన అనుభవజ్ఞాని యేగురువు అగుటకు తగునుగాని అట్టివాని నాశ్రయించదగినదని సిద్ధాంతము.

అ॥ సద్గురూపదేశముచే జ్ఞానము నొందినవానికి ఫలము చెప్పుచున్నాఁడు.

శ్లో॥ యజ్జ్ఞాత్వా నపునర్మోహ మేవం యాస్యసిపాణ్డవ।
యేనభూతాన్యశేషేణ - ద్రక్ష్యస్యాత్మన్యథోమయి॥ 35

టీక॥ హేపాణ్డవా - ఓయి అర్జునా, యత్ + జ్ఞాత్వా - ఏజ్ఞానముపొంది, పునః - తిరిగియు, ఏవంమోహమ్ - ఈవిధమగు బంధువధారూపమైన మోహమును, న + యాస్యసి - పొందవో, యేన - ఏ జ్ఞానముచే, భూతాని + అశేషేణ - సమస్త ప్రాణులను ఆత్మని - నీయందును, అథో - అలాగుననే, మయి + చ - నాయందునను, ద్రక్ష్యసి - చూడగలవో.

భా॥ బ్రిసన్నులగు బ్రహ్మవిదులచే నుపదేశింపఁబడిన ఏ జ్ఞానమును తదేకనిష్ఠచే పొందిన నీవిప్పుడే నేను - నాది - నావారు - అను మోహమును పొందవో - అద్వితీయమగు ఆత్మయందు నానాత్వభ్రాంతి మిథ్యయని యథార్థముగా దెలిసికొనినవాడవైతివో అప్పుడే నీవు నేను ఇది అదియను మిథ్యాత్మభావము విడుతువని అర్థము. ఓయీ ద్వైతజ్ఞానహేతువగు భూతజాతమందు నపుడు ఆత్మయట్లద్వితీయుడగు ననగా చెప్పుచున్నాఁడు. ఆత్మైవేదం సర్వం॥ అని సమస్త భూతజాతమును ఆత్మమాత్రమే యను నిశ్చయము గలిగించునట్టి సూక్ష్మబుద్ధిచేఁ బొందబడిన ఏ జ్ఞానముచేత బ్రహ్మాది స్తంబపర్యంతములగు సమస్తమును ప్రత్యక్షముగా నీకంటె వేరుగాక నేనే నీ దృగ్దృశ్యజాలమంతయు ననెడి అభిన్నజ్ఞానము, ఘటశరావాదికము సమస్తమును సూక్ష్మబుద్ధిచే విచారించగా మృత్తికామాత్రముగను చిత్రప్రతిమాదులచే నలంకరింపబడినను చిత్రలేఖనాధారము గోడగాని వేరేమియు గాదనియు ఎట్లు దెలియునో అట్లు భూతజాతమంతయును ఆత్మమాత్రముగనే చూతువని యర్థము. ఓయీ అట్లయినను బ్రహ్మము - ఆత్మ - అను భేదముండనే యున్నదిగదా. అద్వైతమెట్లు సిద్ధించును. అనగా జెప్పుచున్నాడు. అథో అని భూతములను నిర్వి

శేష పరబ్రహ్మమగు నాయందు వెంటనే జూతువుగూడ. నీవును నే నును సర్వాత్మకుండగుటను దెలిసిన యిద్దర కేకత్వస్థితి నెఱుగుదు వని యర్థము. తత్వమసి యను శ్రుతివలన ఆత్మను సర్వ భూతాత్మకుని గా నెఱేంగి ఆయాత్మను నిర్విశేషము, సర్వాధిష్టానము, పరబ్రహ్మ మునగు నాయందు బ్రహ్మముకంటే అభిన్నముగా ఆత్మను జూతువని యర్థము.

ఇట్టి జ్ఞానమును పొందియు భీష్మ ద్రోణాది గురువులను బంధు వులను వధించుటచే గలుగు పాపమునుండి విముక్తుడ గాజాలనని యా శంకించువానిగా నర్జునునిజూచి భగవంతుడగు శ్రీకృష్ణుడు చెప్పుచు న్నాడు అపిచేదితి॥

శ్లో॥ అపిచేదసి పాపేభ్య - స్సర్వేభ్యః - పాపకృత్తమః।
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం - స న్తరిష్యసి॥ 36

టీ॥ సర్వేభ్యః + పాపేభ్య, - సమ సములయిన పాపులకంటే త్వమ్ - నీవు, పాపకృత్తమ + అపి + చేత్ + అసి - మిక్కిలి పా పములను జేసినవాడవగుదువేని (అయినను) సర్వం + వృజినమ్ - సమస్త పాపమను సముద్రము, జ్ఞానప్లవేనైవ - జ్ఞానమను తెప్పచే తనే, సన్తరిష్యసి - బాగుగా దాటగలవు.

భా॥ మహాపాతకము, ఉపపాతకము, తత్యమాన పాతకము, సంకరీకరణము, మలినీకరణము, మొదలగు పాపములను జెప్పినవానిని జెప్పనివానిని అన్నిటిని మొత్తముగాగాని, లేక ఒక్కొకటిగాగాని యెవ్వరు చేయుచున్నారో వారు పాపులు, పాపకారులు, భూతభవి ష్యద్వర్తమానకాలములందు స్వర్గమర్త్య పాతాళాది ముల్లోకములం దుండువా రెవ్వరు గలరో అట్టి పాపులందరికన్నను గూడ వారందరు చేసిన పాపములన్నియు నీవకడవే చేసినవాడవగుదువేని నీవు పాపకృ త్త్యముడవయ్యెదవు. అట్టి పాపకృత్త్యముడవైనను సర్వపాప సముద్ర

మైన నేను కూటస్థానంగ చిద్రూపుడనగుటచే వికారము లేనివాడ
ను. వికార రహితుడనగుటవలన నేనే కర్మలనుఁ జేయువాడగాను.
ఎల్లపుడు నిష్క్రియుడనయ్యే యున్నాను. అని ఆత్మ యవిక్రియుడను
జ్ఞానమెవడిగలదో అదియే జ్ఞానమను ఓడ. ఆ ఓడచే పాపమను సము
ద్రము, నంతరిష్యసి చక్కగా దాటగలవు. ఈ భీష్మాది బంధువధచే
గలుగు పాపము దరించుట కిక జెప్పవలసినదేమున్నది.

అ॥ గోష్పదము మేరుపుపర్వతముఁ దాటువానికి సికతాకణ
మును దాటుటయుంబోలె నపారమైన పాపసముద్రము దరించునట్టి
నీకు భీష్మాదివధజన్యమగు పాపంబనుపడియ (నెర్రె) దరింపగలనా
యనునది విచారణీయమే కాదు కావున ధర్మాఽధర్మతత్కార్యమహా
సముద్రమును దరింపఁగోరువాఁడు జ్ఞానమునే సంపాదింపఁవలయును.
జ్ఞానముచేతనే తెలిసిన విద్వాంసుడు శతకోటికల్పములందు సంపాదిం
చిన పాపమను సముద్రమును దరించుచున్నాడు. అట్లు శృతి నైనం
పాప్మాతరతిసర్వం పాప్మానంతరతి అని, సముద్రము దాటవలెనన్న
వానికి ఓడవలె తక్షణమే పాపము నసింపజేయుటయందు జ్ఞానమే
కాని వేరుపాయమే లేదు. దీనినే దృష్టాంతరముతో నుపపాదించు
చున్నాఁడు.

శ్లో॥ యథైధాంసి సమిద్ధోఽగ్ని ర్భస్మసాత్కురుతేఽర్జున ।
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతేతథా॥ 37

టీ. హే అర్జునా - ఓ అర్జునుఁడా, సమిధః + అగ్నిః - బా
గుగా మండుచున్న అగ్ని, ఏధాంసి - కట్టెలను, యథా - ఏలాగున,
భస్మసాత్కురుతే - సంపూర్ణముగా భస్మముచేయునో, తథా - ఆప్రి
కారమే, జ్ఞానాగ్నిం - జ్ఞానమనెడి అగ్ని, సర్వకర్మాణి - సర్వకర్మ
ములను, భస్మసాత్కురుతే - సంపూర్ణముగా భస్మముచేయుచున్నది.

భా॥ చిదుగులతో చక్కగామండించుటచే వృద్ధినొందిన అగ్ని కట్టెలను ఏపరికారము క్షణములోనే భస్మముచేయుచున్నదో అట్లే నిరంతరధ్యానధారణ సమాధులచే వృద్ధినొందింపఁబడిన జ్ఞానాగ్ని సమస్తములయిన పుణ్యపాప మిశ్రరూపములగు కర్మలను లేక ప్రారబ్ధ కర్మము భోగముచేతనే నశింపదగినదగుటవలన ఆప్రారబ్ధము దప్ప తక్కిన ఆగామిసంచితములగు కర్మముల నన్నిటినిన్ని జ్ఞానోత్పత్తికి ముందుగలవియు జ్ఞానముగలిగిన వెనుక బుట్టినవియు బహుజన్మసంచితములును అగునట్టి సమస్తకర్మములను క్షణమాత్రములో భస్మము చేయుచున్నది. ఎట్లు స్థాణుజ్ఞానము స్థాణుస్వరూపము నావరించిన యజ్ఞానమును నివర్తించి యప్పుడే చోరభూతాది భ్రమను నశింపఁజేసి భ్రమకార్యమునుగూడ నశింపజేయునో అట్లు నిష్క్రియబ్రహ్మజ్ఞానము గూడ స్వరూపము నావరించిన యజ్ఞానము నివర్తించి తత్సమ కాలముందే విద్వాంసున కాయజ్ఞానముచే గలిఁగిన కర్తృత్వభ్రమను నశింపఁజేసి యాభ్రమచేగలిగింపఁబడిన సర్వకర్మలను దక్షణముననే నిర్మూలించుచున్నది. సర్వదానిష్క్రియుడనైయున్నానను జ్ఞానము గలవానిగా విద్వాంసుని జేయుచున్నది. నిష్క్రియబ్రహ్మాత్మజ్ఞానమని యర్థము. ఓయి! జ్ఞానమున కజ్ఞాననివృత్తియే కార్యమందువేని అట్లు కాదు. భ్రమాదినివృత్తిగూడ జ్ఞానకార్యముగా నేర్పడుటవలనను ఒకకార్య మనేకకార్యములు జేయుట గనుబడుటచేతను బ్రహ్మాస్త్రము పైనబడుటచే రావణుని ఱొమ్మును భేదించుటయు వాని ప్రాణములు వెడలుటయు దేహముపడుటయు మున్నగు కార్యము లెట్లగునో అట్లు ఓయి కర్మయంతయు నజ్ఞానకార్యమని సిద్ధింపగా కారణ నాశమువలన బ్రారబ్ధకర్మమునకుగూడ సంచితాదులకువోలె నివృత్తికానేకావలయునందువేని అట్లుకాదు. అదిప్రవృత్తఫలంబగుటవలనవానికి నివృత్తిసాధనాసక్తి లేకపోవుటవలనను భోజనమునకు ముం

దున్నదియు భోజనానంతరమందున్నదియు నగు నన్నమునకెట్లు త్యాగ ముపపన్నమగునో అట్లు భుజింపఁబడిన యన్నమునకు త్యాగ ముపపన్నముగాదు. ప్రవృత్తఫలంబగుటవలన ఆరబ్ధకర్మమునకు అట్లే త్యాగ ముపపన్నముకాదు. ఓయీ కార్యమున్నయెడ కారణము గూడ నున్నదని యంగీకరింపవలయునఁను వేని అట్లుకాదు. కారణములేనప్పుడుగూడ గార్యాభ్యాసము కనఁబడుటచే కారణముంటేనేకాని కార్యముండదను నియమము లేదు. మరుమరీచికలు జలములను బుద్ధి నశించినను మరుభూమియందు మరల జలాభాసము తోచుటవలన సత్యత్వబుద్ధి లేకున్నను బ్రతిబింబాదికమునందు వ్యవహారమగు బడుటవలన దేహాత్మసత్యత్వమమత్వబుద్ధిలేకున్నను విద్వాంసునకుఁ గర్మాభ్యాసము తత్ఫలాభ్యాసము ఉపపన్నమగుటవలన సమాధిచే ప్రతిబంధరహితముగా జేయఁబడిన నిష్క్రియబ్రహ్మాత్మజ్ఞానము నిశ్శేషముగా నవిద్యను నిర్మూలముఁజేయునట నిశ్చయము కాదేని అది ఘటమన్నమాత్రముననే బ్రహ్మేతరకమైన యజ్ఞానమున్నదనుట ప్రసక్తించును. అందువలన ఇదిఅంతయు నేనును బ్రహ్మమే యనుజ్ఞానము కార్యసహితమైన నజ్ఞానమునంతను నిశ్శేషముగా నిర్మూలింపఁ జేయునని యర్థము.

అ॥ ఓయీ రాజసూయాశ్వమేధాదిక్రతువుల చేతను కన్యాదిదానముల చేతను గృచ్ఛ్రచాంద్రాయణాది తపస్సుల చేతను సర్వపాపనివృత్తిసంభవించుచుండగా సర్వపరిగ్రహంబులన్పరిత్యజించి శమదమాది సాధనపూర్వకముగా సన్యాసాశ్రమముఁ సంపాదించి యాత్మజ్ఞానమునకై వేలశ్రమపడవలయు ననియాశంకింపగాఁ అట్లుగాదు ఔషధములవలెనే ఈరాజసూయయాగములును ఏదేనియొక దానినుద్దేసించి చేయబడుచున్నవో ఆయుద్దేశించిన పాపమును మాత్రమె నివర్తింపజేయగలవుగాని అనేకరూపములగు ననేకపాపములగు సంచితాగామివర్త

మానములగు సర్వపాపములను నివర్తింపఁజాలవు మఱియు నాకర్మలు పాపముల నంశింపఁ జేయునుగాని బహుజన్మములగలుఁగ జేయుపు ణ్యములనశింపజేయఁజాలవు. ఈజ్ఞానమున్ననో పుణ్యములు పాపములు మిశ్రమములగు సంచితాదిసమస్తకర్మముల నశింపఁజేయుటకుఁ బర మకారణముఁ గావున జ్ఞానమే పవిత్రతమము జ్ఞానముతో సమానమై నదిమఱియొకటియుండ నేయుండదు. అందువలన ముముక్షువు సర్వ ప్రయత్నములజ్ఞానము సంపాదించవలయునని సూచించుటకై చెప్పు చున్నాఁడు నహీతి.

శ్లో. నహిజ్ఞానేనసదృశం పవిత్రమిహవిద్యతే।
తత్స్వయంయోగసంసిద్ధః కాలేనాత్మని విందతి॥ 38

టీ॥ ఇహ - ఈలోకమందు, జ్ఞానేన - జ్ఞానముతో, సదృశ మ్ - తుల్యమైనదియు, పవిత్రమ్ - పాపములనుబోగొట్టి శుద్ధిజేయు నదియు, నవిద్యతే+హి - లేనేలేదుగదా, యోగసంసిద్ధః - కర్మ యోగశిద్ధిని బొందినవాఁడు, కాలేన - కాలక్రమమున, ఆత్మని - త నయందు, తత్ - ఆయాత్మస్వరూపజ్ఞానమును, స్వయమ్ - తానుగా నే, విందతి - అనుభవించుచున్నాడు.

భా॥ ఏకారణమువలన నానాయోనులందు నానావిధజన్మలు మరణములు మొదలగు మహాదుఃఖపరంపరలను బొందుచున్నట్టి య నేకకల్పశతసంపాదితంబులగు పుణ్యపాపమిశ్రమరూపములైన యనే కకర్మములను అవిక్రియాత్మజ్ఞానమే సమూలముగా నిర్మూలించుచు న్నదో ఆకారణమువలన జ్ఞానేన జ్ఞానముతో సదృశం చెప్పిన ధర్మ ములతో సమానమైన పవిత్రం అత్యంతశుద్ధికరమగు పరమపురుషార్థ సాధనతమము ఇహ ఈలోకమందును శాస్త్రమునందును నవిద్యతే. లేదు ఇట్టిశుద్ధికారణంబును మోక్షకారణంబును ఇహలోకమునందు నుఁ బరలోకములందును సంభవింపదని యర్థము. తత్ అట్టి అనాజ్ఞ

విద్యాతత్కార్య వినాశకమైన జ్ఞానమును శ్రవణాదులు జేసినట్టియధి కారియగు నియమశీలుడు కాలేన దీర్ఘకాలముచేత యోగసంసిద్ధః యోగముచేత జ్ఞానయోగదత్పరుఁడై జేసిన నిరంతరసమాధినిష్ఠచే సంసిద్ధుఁడై (సంసిద్ధియనగా నిశ్శేషముగా నశించిన బాహ్యవాసనలు గలవాడనుట) నిశ్శేషముగా నిర్మూలములగు ప్రతిబంధములు గలవాఁడై (స్వయం) తనయొక్క ఆత్మను తనయంతఃకరణమందే విందతి పొందుచున్నాఁడు. ఇదియంతయు నేనును బ్రహ్మమేనని ప్రతిబంధము లేని బ్రహ్మాకారవృత్తి యతనికి బుద్ధియందే యుదయించునని యర్థము.

అ॥ ఇట్లు జ్ఞానమహాత్మ్యమును జ్ఞానముశిద్ధించువిధమును బ్రతిపాదించి జ్ఞానయోగశిద్ధికి నంతరంగసాధనముఁ జెప్పుచున్నాడు. శ్రద్ధావానితి.

శ్లో॥ శ్రద్ధావాన్ లభతేజ్ఞానం తత్పరస్సంయతేన్ద్రియః
జ్ఞానం లబ్ధ్వాపరాంశాన్తి మచిరేణాధిగచ్ఛతి॥ 39

టీ॥ శ్రద్ధావాన్ - గురూపదిష్టమునందు నమ్మకముండువాడును, తత్పరః - ఆప్రకార మనుష్ఠించుచు జ్ఞానము సార్జించువాడును సంయతేంద్రియః - నియమింపఁబడిన ఇంద్రియములు గలవాఁడును జ్ఞానమ్ - జ్ఞానమును, లభతే - పొందుచున్నాఁడు, జ్ఞానమ్ - బ్రహ్మజ్ఞానమును, లబ్ధ్వా - పొందినతర్వాత, పరాం + శాన్తిమ్ - ఉత్తమమైన మోక్షమును అచిరేణ - శీఘ్రముగా, అధిగచ్ఛతి - పొందుచున్నాడు.

భా॥ శ్రద్ధావాన్ - తత్వమసియను శ్రుతిచే - బ్రహ్మాత్మైక్యము చెప్పఁబడుచున్నది. అదియే గురువుచేనుపదేశింపబడుచున్నది. ఆ శ్రుతివాక్యమునందును, గురూపదేశమునందును, సత్యత్వబుద్ధిశ్రద్ధ ఆస్తిత్యేవోపలబ్ధవ్యః అనుశ్రుతివలన వ్యభిచారము లేని శ్రద్ధగలవాడు

(ముముక్షువట్టి శ్రద్ధావంతుఁడు గావలెను) శ్రద్ధలేనిచో నేమియు గలు-
గదు గావున శ్రద్ధను సర్వప్రయత్నములచే సంపాదించవలెనని
యర్థము. శ్రద్ధగలవాఁడైనను బహిర్ముఖునకు జ్ఞానము సిద్ధింపదు. కా
వున బహిర్ముఖుఁడు గాకుండవలెనని జెప్పుచున్నాఁడు. సంయతేంద్రి
యః సంయతములు తత్తద్విషయములందు జ్ఞాన కర్మేంద్రియముల
ప్రవర్తింపనియట్లు జేయబడినవాఁడు ముముక్షువునకు సంయతేంద్రి
యత్వము సదా ముఖ్యధర్మము. ఇంద్రియములు బహిఃప్రవృత్తి లేని
వానికే జ్ఞానము శిద్ధించును. అథవా సిద్ధించినను బహిఃప్రవృత్తి శూ
న్యతచేతనే జ్ఞానము రక్షించబడవలయును. బహిఃప్రవృత్తి గలవానికి
జ్ఞానము కలిగినను సమాహితస్థితి నిలువదని యర్థము. శ్రద్ధా
వంతుడు సంయతేంద్రియుఁడునైనను లోపల విషయములు ధ్యా
నించుచుండువానికి జ్ఞానము సిద్ధింపదు. కావున విషయధ్యానము
ను లేకుండవలెనని జెప్పుచున్నాఁడు. తత్పరః - ఎల్లప్పుడు బ్రహ్మా
కారముగా అంతర్బాహ్యవృత్తుల జూచుటయందే పరుఁడు ఆస
క్తుఁడైనవాఁడు. తదాకార వృత్తిగలిగి యుండుటే అసాధారణ
కారణము. దానిచేతనే విపరీత ప్రత్యయములన్నియు నశించును.
అనాత్మ వాసనలన్నియు నశించును. జ్ఞానము అప్రతిబద్ధమగుటయుఁ
సిద్ధించును. కావున మోక్షార్థి దానినే సంపాదించవలయును. ఇట్లు
నియమితములయిన విశేషములు మూఁడింటితో గూడినవాఁడెవ్వఁడు
గలఁడో అతఁడె జ్ఞానం బ్రహ్మాహమను ప్రతిబంధములేని జ్ఞానమును
లభతే - పొందగలఁడు. ఇతరుడు నూరుమారులు వేదాంత శ్రవణము
శ్రావణములు, జేసిన విద్వాంసుడు సన్యాసియైనను బొందజాలడని
యర్థము. ఇట్లు దీర్ఘకాలము శ్రద్ధావత్వము, సంయతేంద్రియత్వము
తత్పరత్వము, అనుసాధన సంపత్తిచే నిత్య నిరంతర బ్రహ్మానిష్టచే
నిష్పన్నంబై జగత్తుం దానును బ్రహ్మాకారముగా గనఁబడునట్లు చేయు

ర్హతి జ్ఞానం జ్ఞానమును లబ్ధ్వా-పొంది బ్రహ్మవిదుడగు యతి అచిరేణా-ఉత్తర క్షణముననే, పరామ్ - మోక్షమును, సంశయ విపరీత భావనలు లేని జ్ఞానము భాసితమగుటవలనను, వస్తుస్వభావమువలనను, అవిద్యాతత్కార్యాభాసశూన్యము నిరతిశయ సుఖాత్మకము, బ్రహ్మాత్మావస్థాన రూపంబగు శాన్తిని విదేహముక్తిని అధిగచ్ఛతి పొందుచున్నాఁడు.

అ॥ బ్రహ్మవిదాప్నోతిపరమ్ - జ్ఞాత్వాదేవం ముచ్యతే సర్వపాశైః జ్ఞాత్వా శివమ్ శాన్తిమత్యన్తమేతి - య ఏతద్విదు అమృతాస్తే భవతిం - యే విదుర్యానితే పరమ్ - తతోమాం తత్వతో జ్ఞాత్వా విశతే తదంతరమ్. ఇత్యాది శ్రుతిస్మృతి శతములచేతను, బ్రహ్మవిదుడు వామదేవాదులవలె జ్ఞానముగలవాడగుటవలన ముక్తుడగుననెడి యుక్తులచేతను, సమ్యగ్దర్శనమువలన మోక్షముగల్గుట ప్రసిద్ధమగుననెడి యర్థమందు మోక్షకాముడగు బ్రాహ్మణుఁడు అశ్రద్ధనుగాని, సంశయమునుగాని, ఆత్మజ్ఞాన సంపాదనమునందు బ్రయత్నములేమిని గాని చేయగూడదు. చేసినచో మోక్షము లభింపదని చెప్పుచున్నాఁడు.

అజ్ఞశ్చేతి॥

శ్లో॥ అజ్ఞశ్చాశ్రద్ధదానశ్చ - సంశయాత్మావినశ్యతి
నాయం లోకోఽస్తినపరో - నసుఖం సంశయాత్మనః॥ 40

టీ॥ అజ్ఞః - గురూపదేశము దెలిసికొననివాఁడును, అశ్రద్ధధానశ్చ - గురువాక్యమును పరాకుతో వినినవాడును, సంశయాత్మా-గురూపదేశమున ఫలము కలదో లేదో ననెడి సందేహము కలవాఁడును, వినశ్యతి - చెడిపోవుచున్నాడు (నరకము నొందుచున్నాడు) సంశయాత్మనః - సందేహముతో గూడిన మనస్సుగలవానికి, అయం లోకః - ఈ లోకసుఖము, నాస్తి - లేదు, పరశ్చ - పరలోకసుఖ

మును, న - లేదు, (తస్మాత్) - (కాబట్టి) సుఖం (చ) - సు
నశ్శాంతియును, న - లేదు (ఉండదు)

భా॥ ఎవ్వడు మోక్షముకొఱకు సర్వ కర్మలను సన్యసించి మోక్షకారణమగు శ్రవణాదికమందును, శ్రవణాది కారణమగు గురు శుశ్రూషా శమదమ తితీక్షా తత్పరత్వాదికమునందును, ఆత్మజ్ఞాన సంపాదనా ప్రయత్నహీనుఁడయి యుండునో వాడు ఈ మోక్ష శాస్త్రమును తెలియజాలని అజ్ఞుఁడని చెప్పఁబడుచున్నాఁడు. మఱియు ఎవనికి విషయముల విడుచుటయందును, వేదాంత శ్రవణాదులయం దును, గురువునందును, మోక్షమందును, జ్ఞానమువలన మోక్షము గల్గుననెడి యర్థమునందును, నమ్మకము లేదో అతడు అశ్రద్ధధానుఁ డు, శ్రద్ధలేనివాఁడు, అట్టివాఁడును, సంశయాత్మా - అపామసోమ మమృతా అభూమ దక్షిణావంతో అమృతం భజన్తే ఇత్యాది వాక్యములచే గర్మము ముక్తిహేతువని చెప్పబడుచున్నది. తరతిశోక మాత్మవిత్ - జ్ఞానాదేవతు కైవల్యమ్ - కర్మణాబధ్యతేజాతు - ర్విధ్యయాచ విముచ్యతే॥ ఇత్యాది శ్రుతిస్మృతి వాక్యములచే జ్ఞాన మువలన ముక్తి గలుగుచున్నదని చెప్పఁబడుచున్నది. అందువలన గర్మముచేతనా జ్ఞానముచేతనా ముక్తిగలుగుటయను సంశయము మనస్సునందుఁ గలవాఁడు చక్కఁగా శాస్త్రాధ్యయనముఁ జేసినవా డైనను ఎవడు సంశయమును గ్రహమునకు లోనగునో వాడు వినశ్యతి జ్ఞానఫలమునుండి భ్రష్టుడగుచున్నాడు. యప్పటికిని ముక్తిబొందఁజా లఁడని యర్థము. ఇట్లు జ్ఞానశూన్యులయిన ముగ్గురికి ముక్తి గలుగ దని చెప్పి వారిలోనధిక దోషము గలవాడగుటవలన సంశయాత్తు నకు విశేషముఁ బ్రతిపాదించుచున్నాఁడు. సంశయాత్మనః సంశయా చిత్తుడగు మహా పాపిష్టునకు ముక్తిమాత్రమే లేదనుట కాదు. మఱే మనగా భవిష్యజ్జన్మమునందు అయంలోకః మనుష్యలోకముఁగూడ

నాస్తి - న - పరః స్వర్గము లేదు. మనుజునకు సంశయమే మహాపాపములకు బుట్టినిల్లు. సర్వానర్థములకుఁ బీజము. అందువలన ఇది అవశ్యమాచరింపవలయును. దీనిచే దరింపగలను అని వైదికమగు ఏ కర్మమందును వానికి శ్రద్ధజనింపదు. శ్రద్ధలేక చేసిన కర్మములు యథోక్తఫలముల నీజాలవు. కావున కర్మఫలానుకూలములగు వా యా లోకములనుగూడ నతడు పొందజాలడనుట నిశ్చయము. ఇక విషయ సుఖములందైనను అతనికి ప్రాప్తి లేదు. ఆహారవ్యవహారాదులందు గూడ నతనికి సంశయము సంభవించుటచే సంశయాత్ముడు నరలోక స్వర్గలోకములందును సంశయము లే ఆ లోకసుఖములందును సంశయమే గనుక సంశయాత్ముడు భ్రష్టుడేగాని కృతార్థుడు కాడని అర్థము. ఇందువలన మోక్షేచ్ఛగల నియమశీలుడు ప్రయత్నంబున నాత్మజ్ఞతను సన్న్యాస గురు వేదాంత శ్రవణాదులందు శ్రద్ధను దదుక్త విషయములందు సంశయము లేకుండుటను సంపాదింపవలయునని సూచితమగుచున్నది.

అ॥ అప్పుడు ఈప్రకారముగా ననర్థహేతువగు సంశయమెట్లు నిశ్శేషముగా నివర్తిల్లునని యాశంకింపగా శ్రుతియుక్తులవలన బుట్టినట్టి బ్రహ్మాత్మైక్యత్వవిజ్ఞానముచేతనే యది నివర్తిల్లునని సూచించుటకై పరావరైకత్వవిజ్ఞానముచే విచ్ఛిన్నములైన సర్వసంశయములు గలవాడగుటవలననే కర్మములచే బ్రహ్మవిదుడు బంధింపంబడడని ప్రతిపాదించుచున్నాఁడు. యోగసన్న్యస్తయితి.

శ్లో॥ యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసఞ్ఛిన్నసంశయమ్ ।
ఆత్మవన్తంనకర్మాణి నిబధ్నంతిధనఞ్జయ ॥ 41

టీ॥ హేధనఞ్జయ - ఓయర్జునుడా, యోగసన్న్యస్త కర్మాణమ్ పరమార్థజ్ఞానముచే సకలకర్మములను విడచినవాడుగాను, జ్ఞానసఞ్ఛిన్నసంశయమ్ - గురూపదిష్ట శ్రవణమనన నిదిధ్యాసనములచే

సకల సంశయముల బోఁగొట్టుకున్నవాఁడును, ఆత్మవంతమ్ - బ్రహ్మ నిష్ఠుఁడుగానుండువానిని, కర్మాణి - కర్మములు, న + నిబధ్నంతి - బంధింపవు.

భా॥ జ్ఞానసంఛిన్నసంశయమ్ జ్ఞానమనఁగా జీవపరమాత్మలను, అఖండైకరసులని తెలియుట నిరన్తరసమాధిచే అప్రతిబద్ధమైనట్టి జ్ఞానముచే సఞ్ఛిన్నములైన నిశ్శేషముగా నిర్మూలితములైనసంశయములు మోక్షము కర్మముచేతనా జ్ఞానముచేతనా జ్ఞానముపరోక్షమూఅపరోక్షమూ మోక్షము జ్ఞానముచే సిద్ధించునాసిద్ధింపదా ఇత్యాది సర్వసంశయములు గలవాఁడై నందువలననేయోగసన్యస్తకర్మాణమ్ఇది యంతయు నేననుబ్రహ్మమేయని సమస్త ప్రపంచమును తననుఁగూడ బ్రహ్మమాత్రముగా జూచుటయోగము. ఆయోగముచే సన్యస్తమైన సంబంధము లేనివిగా జేయఁబడిన లేక చక్కఁగా మిక్కిలి యస్తమించిన అనగా బ్రహ్మమునందు బ్రహ్మరూపమున లయమునొందిన వగుకర్మలు సంచితాగాములు సమస్తములును గలవానిని ఆత్మవంతం అప్రమత్తుని లేక ఆత్మయే లోపలను వెలుపలను అంతటను బుద్ధివృత్తికి విషయము గాగలవానిని బ్రహ్మేతరవృత్తిలేని బ్రహ్మవిదుని కర్మాణి కర్మములు స్వప్నమువలెనాభాసరూపములయిన శరీరయాత్రామాత్రప్రయోజనములగు దేహాదిచేష్టలు యోగాగ్నిచే నిర్దగ్ధములగుటవలన నిర్వీర్యములయి ననిబధ్నంతి బంధముకలిగింపఁజాలవు శుక్తిదర్శనముచే రజితబుద్ధి నశించినట్లు బ్రహ్మదర్శనముచే అహమాదివృత్తులు నశించుచున్నవని యర్థము ఇందుచే కర్మములు బంధకములు కాకుండుటకై బ్రహ్మవిదులగువారు యోగముచేతనే సర్వకర్మసన్యాసము చేయవలయునని సూచితమగుచున్నది.

అ॥ ఎట్లు బ్రహ్మవిత్తముడు జ్ఞానసంఛిన్న సంశయుడగుటవలన యోగసన్న్యస్తకర్ముడై కర్మబంధనిర్ముక్తుడగునో అట్లు నీవును, జ్ఞాన

ముచే పోగొట్టబడిన సర్వసంశయనివృత్తిగలవాడవై యోగసన్న్యస్త కర్ముఁడవగుచు కర్మనిష్ఠుఁడవగు మని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ తస్మాదజ్ఞానసమ్భూతమ్ హృత్స్థంజ్ఞానాసినాత్మనః
ఛిత్త్వైనంసంశయంయోగ మాతిష్ఠోత్తిష్ఠ భారత॥ 42

టీ॥ హే భారత - ఓయర్జునుఁడా, తస్మాత్ - ఆహేతువువలన, ఆత్మనః - నీయొక్క, హృత్స్థమ్ - హృదయమునయున్నదియు, అజ్ఞానసమ్భూతమ్ - అవివేకజన్యమైనదియునగు, ఏనమ్ + సంశయమ్ - నీసంశయమును, జ్ఞానాసినా - జ్ఞానమనుకత్తిచే, ఛిత్త్వా - ఛేదించి, యోగమ్ - జ్ఞానయోగసాధనమైనకర్మయోగమును, అతిష్ఠ - ఆచరింపుము, ఉత్తిష్ఠ - లెమ్ము.

భా॥ ఎందువలన సంశయముగలవాఁడు సంశయదోషముచేత నే కర్మజ్ఞానయోగములలో దేనియందును బ్రవృత్తిలభింపక యుభయభ్రష్టుఁడగునో తస్మాత్ అందువలన ఓయర్జునుఁడా నీవు అజ్ఞానసమ్భూతమ్ తాను అవిక్రియబ్రహ్మస్వరూపుఁడని తెలియకుండుట యను నజ్ఞానమేదిగలదో దాని వలననే బుట్టినదానిని ఆత్మనః నీయొక్క హృత్స్థమ్ చిత్తమునందున్నదానిని ఏనం సంశయమ్ ఈసంశయమును అనగా మోక్షసాధనము జ్ఞానమా మరియొకటియా జ్ఞానమును పరోక్షమా అపరోక్షమా జ్ఞానముచే అవిద్యాతత్కార్యములకు నిశ్శేషనివృత్తియగునా కాదా ఈవిధమగు సందేహమును ఆత్మనాశకమైనదానిని జ్ఞానాసినా జ్ఞానమనుకత్తిచే జ్ఞానమనగ దేహాదివిలక్షణమైన బ్రహ్మమే నేనని తానునిర్వికారము అద్వితీయము అగు బ్రహ్మమేనని అప్రతిబద్ధమైన జ్ఞానమనే ఖడ్గముచే ఛిత్త్వా ఛేదించి ఉత్తిష్ఠ లెమ్ము లేచి కర్మయోగమును ఆతిష్ఠ ఆచరింపుముయుద్ధముచేయుమనియర్థము.

ఇ తి శ్రీ మ త్ప ర మ గు రు.

శ్రీరామార్పణమస్తు.